ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
# జనంసాక్షి
www.janamsakshi.org
బుధవారం 02.10.2024 | సంపుటి : 11 సంచిక : 82 | పేజీలు : 12 వెల: రూ. 4/-
RNI NO.TELTEL / 2013 /50370




తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్



## క్లిష్టపరిస్థితులను ఎదుర్కోబోతున్నాం

**చైనా పౌరులకు అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ హెచ్చరిక**

**బీజింగ్(జనంసాక్షి):** తమ దేశం ముమ్ముందు గడ్డు పరిస్థితులు ఎదుర్కోనుందని చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ పేర్కొన్నారు. రానున్న రోజుల్లో తీవ్ర సవాళ్లు ఎదురు కానున్నాయని హెచ్చరించారు. భారత్ సహా పొరుగు దేశాలతో పెరుగుతున్న ఉద్రిక్తతలు, అమెరికాతో తీవ్ర పోటీ, ఆర్థికంగా

మిగతా 2లో..



## కాంగ్రెస్‌వి తప్పుడు వాగ్దానాలు

**కుటుంబాన్ని బలోపేతం చేసుకోవడమే వారి లక్ష్యం:మోడీ**

**చండీగఢ్(జనంసాక్షి):**హస్తం పార్టీ అన్ని తప్పుడు వాగ్దానాలే చేస్తుంటుందని కాంగ్రెస్ పార్టీ పై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.

మిగతా 2లో..

## హైడ్రా కూల్చివేతల్లో

# అనుమతులిచ్చిన అధికారుల సంగతేంది?



**అవినీతిపరుల చేతివాటం.. సామాన్యుల జీవితాలు దుర్భరం**

- కూడగట్టుకున్న ఆ సొమ్మును కూల్చివేతల బాధితులకు పంచాలి
- నగరంలో 'భూ' బాగోతాలకు బలైన మధ్య తరగతి కుటుంబాలు

**ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లలో పర్మిషన్లు ఎలా వచ్చాయో నిగ్గుతేల్చాలి**

'నేరం ఎవరిదీ.. శిక్ష ఎవరికీ..? అసలు అవినీతిపర్వానికి తెరతీసిందెవరూ..! అడ్డదారుల్లో సామాన్యుల కడుపులుకొట్టి కోట్లు కూడగట్టిన ఆ 'మహా'ఘటికులెవరూ..?' ఇదీ ఇప్పుడు సర్కారును వేధిస్తున్న ప్రశ్న. అంగబలం, అర్థబలంతో ఖాళీ స్థలాలపై కన్నేసి దశాబ్దాల కాలంగా సాగించిన దందాలో 'బలిసిన' బడాబాబు లెందరో..!! వీరి అవినీతిపర్వంలో 'శివారు' ప్రాంతాలు చిన్నబోయాయి. నీటివనరులు నిర్వీర్యమయ్యాయి. మురికి కాలువలన్నీ మూగబోయాయి. చివరకు రెక్కలుముక్కలు చేసుకుని ఇంటిల్లిపాది చెమటోడ్చిన సొమ్ముతో కట్టుకున్న సామాన్య మధ్య తరగతి కుటుంబాలే బలయ్యాయి. కండ్ల ముందే వారి కలల సౌధాలన్నీ కూలిపోతుంటే.. వాటికి సకల అనుమతులిచ్చి సొమ్ము చేసుకున్న 'రియల్' నాయకులు, వత్తాసు పలికిన అధికారుల సంగతేందీ అంటూ సగటు జీవినుంచి ప్రశ్నల వర్షం కురుస్తోంది.

**హైదరాబాద్, అక్టోబర్ 01 (జనంసాక్షి)** బడాబాబుల బిల్డింగులు, కట్టడాలతో మొదలుపెట్టిన హైడ్రా చర్యలను మొదట ప్రతిపక్షాలు కూడా సమర్థించగా.. ఈ మొత్తం ప్రక్రియలో పేద, మధ్య తరగతి నిర్మాణాలను నేలమట్టం చేయడంతోనే అసలు సమస్య ఉత్పన్నమైంది. హైదరాబాద్ నగరంలో పలుచోట్ల బాధితుల గోడు, పేదల ఆర్తనాదాలు మిన్నంటాయి. అయితే, క్షేత్రస్థాయి పరిశీలన చేయకుండా అడ్డగోలుగా అనుమతులు ఇవ్వడమే ఈ పరిస్థితికి దారితీసింది. రాజకీయ నేతలు, ప్రజాప్రతినిధుల అండతో కొందరు 'రియల్' వ్యాపారులు నిర్మాణాలు చేపట్టారు. చెరువులు, నాలాలు, కుంటలను చెరిపేస్తూ పెద్దఎత్తున దందా సాగించారు. దీనికి పురపాలక శాఖలో పీకల్లోతు పాతుకుపోయిన అవినీతి కూడా తోడైంది. పదుల సంఖ్యల్లో ఉన్న చెరువుల కాస్తా పత్తాలేకుండా పోగా, చిన్నచిన్న కుంటలు, నాలాలు పూర్తిగా పూడుకుపోయాయి. చాలా ప్రాంతాల్లో ఎఫ్‌టీఎల్‌ను గుర్తించే హద్దురాళ్లను కూడా పట్టించుకోకుండా లేఅవుట్లు వేశారంటే ఎంతగుడ్డిగా ప్రభుత్వ అధికారుల పని సాగిందో అర్థమవుతోంది. రాత్రికిరాత్రే చెరువు కట్టలను తీసేసి లేఅవుట్లు చేసిన ఘనులున్నారు. అయితే హైదరాబాద్ మహానగరం

మిగతా 2లో..

## హైదరాబాద్‌లో డీజేలపై నిషేధం

**నగర కొత్వాల్ సివి ఆనంద్ సంచలన నిర్ణయం**

**నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలుంటాయని హెచ్చరిక**



**హైదరాబాద్(జనంసాక్షి):** హైదరాబాద్‌లో డిజె సౌండ్‌లపై పోలీసులు నిషేధం విధించారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో ఊరేగింపులు, వేడుకల సందర్భంగా విపరీత శబ్ద కాలుష్యానికి దారి తీస్తున్న డీజేలపై హైదరాబా ద్ పోలీసులు కీలక నిర్ణయం తీసుకున్నారు. డీజే సౌండ్ కారణంగా ఇబ్బందులు పడుతున్నామని 100కు భారీ సంఖ్యలో ఫిర్యాదులు రావడంతో సమీక్షించిన పోలీసులు.. డీజేలపై నిషేధం విధించాలని నిర్ణయించారు. ఈ మేరకు హైదరాబాద్ పోలీసు కమిషనర్ సీవీ ఆనంద్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. నగర పరిధిలో ఇకపై మతపరమైన ర్యాలీల్లో ఎలాంటి డీజేలనూ ఉపయోగించకూడదని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. భారీ శబ్దాలతో డీజేలు పెట్టి సాధారణ ప్రజలకు

మిగతా 2లో..

## శాసనమండలి చీఫ్‌విప్‌గా పట్నం మహేందర్ రెడ్డి



**4న విప్‌గా బాధ్యతలు స్వీకరణ**

**హైదరాబాద్(జనంసాక్షి):**పార్లమెంటు ఎన్నికలకు ముందుగానే ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డికి శాసనమండలి చీఫ్ విప్‌గా బాధ్యతలు కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు

మిగతా 2లో..

**మూసీ రివర్ ఫ్రంట్ కార్పొరేషన్ ఏర్పాటు చేసిందే మీరు..**

# ఎందుకీ కొత్త పల్లవి?

**నదిలో అక్రమ కట్టడాలను గుర్తించాలని ఆనాడు కేసీఆర్ ఆదేశించలేదా?**

**ప్రక్షాళనపై విపక్షాలు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నాయి : మంత్రి శ్రీధర్‌బాబు**



**హైదరాబాద్(జనంసాక్షి):** మూసీ ప్రక్షాళన విషయమై బీఆర్ఎస్ నేతలు చేస్తున్న విమర్శలకు మంత్రి శ్రీధర్ బాబు గట్టి కౌంటర్ ఇచ్చారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో 2017లో మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఏర్పాటు చేసింది వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో భారాస చేసిన పనులను ఆ పార్టీ నేతలు మర్చిపోయినట్లున్నారని ఎద్దేవా చేశారు. ఆర్భాటంగా ప్రకటించి.. కార్పొరేషన్‌కు ఛైర్మన్‌ను కూడా నియమించారని గుర్తు చేశారు."2018లో మూసీ నదికి సంబంధించిన ప్రాజెక్టును ఏవిధంగా చేపట్టాలనే దానిపై సమావేశం నిర్వహించారు. రివర్ బెడ్‌లో ఆక్రమణల లెక్కలు తీయాలని చెప్పారు. మూసీనదికి బౌండరీతో పాటు బఫర్ జోన్ ఫిక్స్ చేయాలన్నారు. మూసీకి ఇరువైపులా 50 మీటర్లను బఫర్ జోన్‌గా గుర్తించాలని జీవో జారీ చేశారు. కాలుష్యం తీవ్రంగా ఉంది, కాలుష్య రహితంగా చేస్తామని చెప్పారు. రివర్‌ఫ్రంట్ అభివృద్ధికి ప్రణాళిక కూడా రూపొందించారు. మూసీ నది ప్రక్షాళనపై అప్పటి మంత్రి కేటీఆర్ ఎన్నో

మిగతా 10లో..



## మూసీ ఫ్రంట్‌ను మేం వద్దనుకున్నాం

**నదీ ప్రక్షాళన పేరుతో లూటీ: కేటీఆర్**

**హైదరాబాద్(జనంసాక్షి):** ఇక్కడ పేదల గృహాలను కూల్చేస్తున్నారు. వారి కలలను చిదిమేస్తున్నారు. ఆ కూలిన ఇంటి శిథిలాలతో వారి జీవితాలను వెతుక్కుంటున్నారు అంటూ తాజాగా మాజీ మంత్రి కేటీఆర్ ట్వీట్ చేశారు. ఈ ట్వీట్ ను ఏఐసీసీ అగ్ర నేత రాహూల్ గాంధీకి సైతం ట్యాగ్ చేశారు. హైదరాబాద్ లో మూసీ నది ప్రక్షాళన కోసం అక్రమ కట్టడాలను తొలగిస్తుండగా.. అక్కడ కొందరు చిన్నారులు ఇంటి శిథిలాల

మిగతా 2లో..

**పర్యావరణహితం**

# గ్రీన్‌హైడ్రోజన్

**తెలంగాణలో ఈ తరహా ప్లాంట్‌లు ఏర్పాటు చేస్తాం**

**ఈ రంగంలో దేశానికే ఆదర్శంగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతాం**

**జపాన్ కంపెనీ యమానాషీ సహకారం తీసుకుంటాం**

**ఆ దేశ పర్యటనలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడి**

**యమానాషి (ప్రత్యేక ప్రతినిధి/ జనంసాక్షి):** రానున్న కాలంలో థర్మల్ విద్యుత్తుకు ప్రత్యామ్నాయంగా పునరుత్పాదక విద్యుత్తును ఉత్పత్తి చేయాల్సి ఉన్నందున, తెలంగాణలో ఇప్పటినుండే పెద్ద ఎత్తున సోలార్ ప్లాంట్లను, గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్లను ఏర్పాటు చేయనున్నామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. జపాన్ లో టోక్యో నగరానికి వంద కిలోమీటర్ల దూరంలో ఉన్న యమానాషీ గ్రీన్ హైడ్రోజన్ కంపెనీ పరిశోధన అభివృద్ధి కేంద్రాన్ని ఆయన మంగళవారం సందర్శించారు. అక్కడ జరుగుతున్న గ్రీన్ హైడ్రోజన్ ఉత్పాదనను



మిగతా 2లో..



## ఆ రెండు ప్రభుత్వాల విధానాలు ఒక్కటే

**'రైతుదీక్ష'లో ఎంపీ ధర్మపురి అర్వింద్**

**హైదరాబాద్(జనంసాక్షి):** గతంలో కేసీఆర్, ఇప్పుడు రేవంత్‌రెడ్డి ప్రభుత్వాలు ఒకే తరహా విధానాలు అమలు చేస్తున్నాయని భాజపా ఎంపీ ధర్మపురి అర్వింద్ విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రైతులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు ధర్నా చౌక్ వద్ద భాజపా చేపట్టిన 'రైతుదీక్ష' ముగింపు సందర్భంగా ఆ పార్టీకి చెందిన పలువురు ఎంపీలు, నేతలు

మిగతా 2లో..



**మూసీలో ఖాళీ చేసిన**

# ఇళ్ల కూల్చివేత

**నిర్వాసితులను డబుల్ ఇళ్లకు తరలిస్తున్న అధికారులు**

**హైదరాబాద్(జనంసాక్షి):**మూసీ పరివాహక ప్రాంతాల్లో కూల్చివేతలు మొదలయ్యాయి. చాదర్‌ఘాట్ శంకర్ నగర్ బస్తీలో కూల్చివేతలను మంగళవారం ఉదయం అధికారులు ప్రారంభించారు. ఇళ్ళు ఖాళీ చేసిన వాటిని అధికారులు కూల్చివేస్తున్నారు. ఎలాంటి అవాంతరాలు జరుగకుండా భారీగా పోలీసులను మోహరించారు. దాదాపు 140 ఇళ్లు ఖాళీ అయ్యాయి. ఇళ్లు ఖాళీ చేసిన వారికి ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం డబుల్ బెడ్ రూం ఇళ్లను కేటాయించినట్లు సమాచారం. ఈ క్రమంలో మలక్‌పేట పరిధిలోని శంకర్‌నగర్‌లో మూసీ రివర్‌బెడ్‌లోని ఇళ్ల కూల్చివేతలను అధికారులు చేపట్టారు. ఇక్కడ స్వచ్ఛందంగా ఖాళీ చేసిన నిర్వాసితుల ఇళ్లను కూల్చివేస్తున్నారు. వీధులు ఇరుకుగా ఉండటంతో

మిగతా 2లో..

# ఇరాన్ సీక్రెట్ సర్వీస్ అధిపతే ఇజ్రాయెల్ గూఢచారి

**ఇరాన్ మాజీ అధ్యక్షుడు మహముద్ అహ్మదిన్‌జాద్ సంచలన వ్యాఖ్యలు**

**టెహ్రాన్(జనంసాక్షి):**ఇజ్రాయెల్‌పై నిఘా కోసం ఏర్పాటుచేసిన ఓ ఇంటెలిజెన్స్ అధిపతే చివరికి తమను మోసం చేశాడని ఇరాన్ మాజీ అధ్యక్షుడు మహముద్ అహ్మదిన్‌జాద్ వాపోయారు. అతడు తమ సమాచారం ఇజ్రాయెల్‌కు చేరవేసేవాడని ఆరోపించారు. టెహ్రాన్‌లో మొస్సాద్ సంస్థ ఏ స్థాయిలో వేళ్లూనుకుందో

మిగతా 2లో..




## లెబనాన్‌ను ఖాళీచేయండి

**ఆ దేశ ప్రజలకు ఇజ్రాయెల్ హెచ్చరిక**

**టెహ్రాన్(జనంసాక్షి):** హెజ్‌బొల్లా ను నిర్వీర్యం చేసే లక్ష్యంతో లెబనాన్‌లో ఆ గ్రూప్‌పై ఇజ్రాయెల్ వరుస దాడులతో విరుచుకుపడుతోంది. భూతల దాడులు చేపట్టేందుకు ఇప్పటికే ఇజ్రాయెల్ సేనలు ఆ దేశంలోకి ప్రవేశించాయి. ఈ తరుణంలో సరిహద్దు ప్రాంతాల్లోని లెబనాన్ పౌరులు తమ ఇళ్లను ఖాళీ చేసి,

మిగతా 2లో..



# ప్రార్థనా మందిరాలు ప్రజాజీవితానికి అడ్డుకాకూడదు

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** రోడ్లు, జలాశయాలు, రైలు ట్రాక్‌లను ఆక్రమించిన ఏ మత సంబంధ కట్టడాలనైనా తొలగించాల్సిందేనని.. ప్రజల సురక్షితమే అత్యున్నత అంశమని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది.నేరగాళ్ల ఇళ్లపై బుల్డోజర్ చర్యలను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌ను మంగళవారం జస్టిస్ బీఆర్ గవయ్, జస్టిస్ కేవీ విశ్వనాథన్ నేతృత్వంలోని బెంచి విచారించింది. భారత్ సెక్యూలర్ దేశమని.. ఆక్రమణల తొలగింపు, బుల్డోజర్‌తో చర్యలు మతాలతో సంబంధం లేకుండా అందరికీ ఒక్కటేనని

మిగతా 2లో..

**రోడ్లు, జలాశయాలు, రైలు ట్రాక్‌లను ఆక్రమించిన ఏ మతసంబంధ కట్టడాలనైనా తొలగించాల్సిందే..**

**స్పష్టం చేసిన సుప్రీం కోర్టు**

**రాజస్థాన్‌లో సత్తా చాటిన**

# తెలంగాణ పోలీస్

**20 మంది సైబర్ నేరగాళ్ల అరెస్టు**

**హైదరాబాద్(జనంసాక్షి):** రాజస్థాన్‌లో తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో పోలీసులు భారీ ఆపరేషన్ నిర్వహించారు. వివిధ రూపాల్లో నేరాలకు పాల్పడిన 27 మంది సైబర్ నేరగాళ్లను అరెస్ట్ చేశారు. నిందితుల నుంచి భారీగా బ్యాంకు చెక్ బుక్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఆపరేషన్‌కు సంబంధించిన పూర్తి వివరాలను మంగళవారం గంటలకు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖా గోయల్ వెల్లడించారు



# అహింసనే ఆయుధంగా మలచిన సమర యోధుడు

### గాంధీ జయంతి సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ఘననివాళులు



**హైదరాబాద్(జనంసాక్షి):**అహింసనే ఆయుధంగా మలచిన సమర యోధుడు మానవాళికి మానవత్వం నేర్పిన మహనీయుడు మహాత్మా గాంధీ అని ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి స్మరించుకున్నారు.స్వాతంత్ర్య పోరాట దిక్సూచి, భరతజాతి మౌలిక స్ఫూర్తి అంతర్జాతీయ సత్యాగ్రహ దినోత్సవంగానూ పాటించే జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఆ ఆదర్శమూర్తికి రేవంత్ రెడ్డి ఘన నివాళులు అర్పించారు

## తెలంగాణ ఆడబిడ్డలందరికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు

**హైదరాబాద్(జనంసాక్షి):**తెలంగాణ ఆడబిడ్డలందరికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.పూలను పూజిస్తూ ప్రకృతిని ఆరాధిస్తూ మహిళలు అత్యంత వైభవంగా నిర్వహించుకునే గొప్ప పండుగ బతుకమ్మ అన్నారు. ఈ పండుగను అందరూ సంతోషంగా జరుపుకోవాలని సీఎం ఆకాంక్షిం చారు.తెలంగాణ సాముహిక జీవన విధానానికి, కష్టసుఖాలను కలిసి పంచుకునే ప్రజల ఐక్యతకు ఈ పండుగ నిదర్శనం అన్నారు.ఎంగిలిపూల నుంచి సద్దుల వరకూ అందరూ కలిసి పండుగను జరుపుకోవాలన్నారు. రాష్ట్ర ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని, వారి కష్టాలను తొలగించాలని గౌరమ్మను సీఎం ప్రార్థించారు.

## ఇరాన్ సీక్రెట్ సర్వీస్ అధిపతే ఇజ్రాయెల్ గూఢచారి

వెల్లడిస్తూ ఈవిషయాన్ని సీఎన్ఎన్ తుర్క్ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. ఈసందర్భంగా పలు ఆసక్తికర వాస్తవాలను అయన వెల్లడించారు.మొస్సాద్ విజయవంతంగా మా ఇంటెలిజెన్స్ యూనిట్స్‌ను తన వైపునకు తిప్పుకొందన్నారు. వీరిలో సీనియర్ అధికారులు కూడా ఉన్నట్లు చెప్పారు. దాదాపు 20 మంది ఇంటెలిజెన్స్ సిబ్బంది డబుల్ ఏజెంట్లుగా మారిపోయి ఇజ్రాయెల్‌కు అత్యంత కీలకమైన అణు రహస్యాలను చేరవేశారన్నారు. ఈ వ్యాఖ్యలతో ఇరాన్ భద్రత, నిఘా వ్యవస్థలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. మా నిఘా సంస్థకు చెందిన ఓ అధిపతే ఇజ్రాయెల్ గూఢచారని 2021లో బయటపడిందన్నారు. ఇరాన్‌లో టెల్‌అవీవ్ అత్యంత కఠిన ఆపరేషన్లు నిర్వహించి తేలిగ్గా కీలక సమాచారం చేజిక్కించుకొంటుందని చెప్పారు. ఇటీవల కాలంలో మొస్సాద్ కార్యకలాపాలు మరింత పెరిగిపోయాయని చెప్పారు.మొస్సాద్ ఓ ఆపరేషన్ చేసి దాదాపు 1,00,000 అణుపత్రాలను అపహరించింది. వాటిని ఇజ్రాయెల్ ప్రధాని 2018లో బహిర్గతం చేశారు. ఇరాన్ ఏవిధంగా సీక్రెట్‌గా అణు కార్యక్రమాలు నిర్వహిస్తోందో.. వాటిలో స్పష్టంగా ఉన్నాయి. టెహ్రాన్‌లోని రహస్య స్థావరంలోకి మొస్సాద్ ఏజెంట్లు చొరబడి వీటిని దక్కించుకొన్నారు. దాదాపు పాతిక మంది ఇందులో పాల్గొన్నట్లు సమాచారం. ఇరాన్ అణు లక్ష్యాలను ఇది తీవ్రంగా దెబ్బతీసింది.

# హైడ్రా కూల్చివేతల్లో.. అనుమతులిచ్చిన అధికారుల సంగతేందీ..?

చుట్టూ జరిగిన విధ్వంసంలో రాజకీయ నేతల ప్రోద్బలం ఎంతుందో.. చేతివాటాలకు అలవాటు పడ్డ అధికారుల పాత్రా అంతే ఉందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎన్ని నిరసనలు ఎదురవుతున్నా ఎంతమాత్రం వెనక్కితగ్గని హైడ్రా.. ఈ ఆక్రమణలకు, అక్రమాలకు అనుమతులిచ్చిన అధికారుల విషయంలోనే ఇప్పటికీ స్పష్టత ఇవ్వలేకపోయింది. పర్మిషన్లు ఇచ్చిన అధికారులపైనా దృష్టిపెట్టామని ప్రభుత్వం మొదట్లో ప్రకటించినా.. నెలలు గడిచిపోతున్నా ఎవరిపైనా చట్టపరమైన చర్యలకు ఉపక్రమించలేదు.




**వేలల్లో నిర్మాణాలు ఎలా వచ్చాయి?**

జీహెచ్ఎంసీ పరిధిలో 185 చెరువులు ఉంటే 44 ఏళ్లలో 134 చెరువులు కబ్జా అయినట్లు తెలంగాణ ప్రభుత్వం ఎన్జీటీకి తెలిపింది. ఈ 134 చెరువుల్లో 15 వేల ఆక్రమణలున్నాయని గుర్తించింది. సగానికిపైగా నిర్మాణాలు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉండగా.. మిగతావి బఫర్ జోన్, నాలాలపై ఉన్నట్టు తెలిసింది. నగరంలోని నాలాలపైన 20 వేల అక్రమ నిర్మాణాలున్నట్లు గత బీఆర్ఎస్ సర్కారు కూడా ప్రకటించింది. అయితే గత నాలుగైదేళ్లుగా కురుస్తున్న వర్షాలతో అనేక కాలనీలు నీటమునగగా.. అత్యంత ఇబ్బందులు పడ్డది మాత్రం సామాన్య మధ్య తరగతి ప్రజలే. రాజకీయ నేతలు, అధికారులు, రియల్టర్లు కలిసి చేసిన ఈ నేరంలో సమిధలుగా మారి నేడు గుండెలు బాదుకుంటున్నవారు అమాయకులుగా మిగిలిపోతున్నారు. కాయకష్టం చేసి స్థలాలు కొని గూడు నిర్మించుకున్నా ఇప్పుడుమాత్రం బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీయాల్సిన దుస్థితి. 'హైడ్రా' కూల్చివేతల పర్వంలో అవినీతికి దాసోహమైన అధికారులు, నేతలు ఆనందంగానే ఉన్నప్పటికీ ఎన్నో వేల కుటుంబాలు ఆందోళనలో పడ్డాయి. ఇప్పటికే కూలిన వందల నిర్మాణాల్లో పేద, మధ్య తరగతి కుటుంబాలకే నష్టం అధికంగా వాటిల్లింది. వ్యవస్థీకృతంగా జరిగిన నేరాల పర్యవసానం అత్యంత సామాన్యుల ఆర్తనాదాలు, కన్నీళ్లుగా మారింది. వాటిని తుడవాలంటే అవినీతికి వంతపాడిన వారి అక్రమ సంపాదనను బాధితులకు పంచినప్పుడే అసలైన న్యాయం జరిగినట్టని పలువురు ప్రజాస్వామికవాదులు, మేధావులు అభిప్రాయపడుతున్నారు.

## మూసీలో ఖాళీ చేసిన ఇళ్ల కూల్చివేత

కూలీల సహాయంతో కూల్చివేతలు కొనసాగిస్తున్నారు. నిర్వాసితులను రెండు పడక గదుల ఇళ్లకు తరలిస్తున్నారు. నిర్వాసితుల సామగ్రి తరలింపునకు వాహనాలను ఏర్పాటు చేశారు. మరోవైపు అంబర్‌పేట్ నియోజకవర్గం గోల్నాక డివిజన్ తులసి రామ్ నగర్‌లో మూసీ పరీవాహక ప్రాంత వాసులను భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరామర్శించనున్నారు. ఈ కూల్చివేతలపై స్థానిక ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ స్పందించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై మండిపడ్డారు. మా ఇళ్లు కూల్చడానికి మీరు ఎవరు..? ఇళ్లు కూల్చి ఇక్కడ పార్కులు కడతారా..? అని ప్రశ్నించారు. కాగా.. మూసీ సుందరీకరణ ప్రాజెక్ట్‌ను తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన విషయం తెలిసిందే. హైదరాబాద్‌ను వరదల నుంచి రక్షించేందుకు, ఆక్రమణకు గురైన మూసీ నది పరివాహక ప్రాంతాలను పునరుద్ధరించి, కాలుష్య కోరల నుంచి మూసీని కాపాడేందుకు ప్రభుత్వం మూసీ సుందరీకరణ ప్రాజెక్ట్‌కు శ్రీకారం చుట్టింది.అధికారులు ముందుగా మూసీ నది ఎఫ్‌టీఎల్ పరిధిని సర్వే చేశారు. అందులో దాదాపు 16 వేల నివాసాలు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్నట్లు తేలింది. అందులో పేద, మధ్యతరగతి వారు నివసిస్తున్నారు. దీంతో ప్రభుత్వం.. మూసీ సుందరీకరణ ప్రాజెక్ట్‌లో భాగంగా ఎఫ్‌టీఎల్ పరిధిలో నివాసాలు ఏర్పాటు చేసుకొని జీవిస్తున్న పేదలకు ఉచితంగా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇవ్వాలని నిర్ణయించింది. అందుకోసం ఇప్పటికే జీఓ కూడా జారీ చేసింది. అయితే డబుల్ బెడ్రూమ్‌లు ఎవరికి ఇవ్వాలనే దానిపై తాజాగా రెవెన్యూ అధికారులు సర్వే చేసి.. గుర్తించి ఇళ్లపై గుర్తులు వేశారు. కాగా... ఇటీవల మూసీ నది పరివాహక ప్రాంతాల్లో అధికారులు పర్యటించి ఎఫ్‌టీఎల్ పరిధిలోకి వచ్చే ఇళ్లను గుర్తించి వాటిపై పెద్ద అక్షరాలతో పెయింట్ వేసిన విషయం తెలిసిందే. అయితే తమ ఇళ్లను కూల్చి వేస్తారంటూ ఆందోళన చెందిన స్థానిక ప్రజలను అధికారులపై తిరగబడ్డారు. దీంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అయితే డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇస్తామని ప్రభుత్వం చెప్పినప్పటికీ పలువురు స్థానికులు ఆందోళనకు దిగారు. మూసీ రివర్ బెడ్‌లో ఉన్న ఇళ్లు, వాటి యాజమానుల వివరాలు నమోదు చేసేందుకు వచ్చిన అధికారులను పలు ప్రాంతాల్లో నివాసితులు అడ్డుకున్నారు.

## కాంగ్రెస్‌వి తప్పుడు వాగ్దానాలు

హరియాణా అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పాల్వాల్‌లో నిర్వహించిన ప్రచారంలో పాల్గొన్న ప్రధాని ప్రతిపక్షంపై నిప్పులు చెరిగారు. దేశం కోసం ఎన్డీఏ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలన్నింటినీ కాంగ్రెస్ వ్యతిరేకించింది. అయోధ్య నిర్మాణంలోనూ అడ్డు చెప్పింది. జమ్మూకశ్మీర్‌లో పూర్తి స్థాయిలో రాజ్యాంగాన్ని అమలు చేయడాన్ని వ్యతిరేకించింది. పార్లమెంట్, విధాన సభల్లో మహిళలకు రిజర్వేషన్లను నిరాకరించింది. కాంగ్రెస్.. దేశంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంలో విఫలమైంది. కానీ, తమ కుటుంబాన్ని మరింత బలోపేతం చేయడానికి శ్రమించిందని కాంగ్రెస్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు. ప్రజల్లోని దేశభక్తిని నాశనం చేసేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోంది. ప్రజల్లో యూనిటీ ఎంత బలంగా ఉంటే.. కాంగ్రెస్ గెలుపు కూడా అంతే అసాధ్యం అని భావిస్తోంది. అందుకే దేశభక్తుల ఐక్యతను నాశనం చేసేందుకు ఆ పార్టీ తీవ్రంగా యత్నిస్తోంది. రాష్ట్రంలో భాజపా పదేళ్లుగా అధికారంలో ఉందని, ఇక ప్రజలు తమకు అధికారం అప్పగిస్తారని కాంగ్రెస్ భావిస్తోంది. గతంలో మధ్యప్రదేశ్ విషయంలోనూ ఇదే విధంగా అపోహ పడింది. కాంగ్రెస్ పార్టీ తప్పుడు వాగ్దానాలు చేస్తోంది. సార్వత్రిక ఎన్నికల సమయంలోనూ ఇదే చేసింది. హరియాణాలోనూ తన వ్యూహాన్ని అమలు చేయాలని చూస్తోంది. వారి కుట్రను మనమంతా భగ్నం చేయాలని మోదీ పేర్కొన్నారు. కేంద్రం రద్దు చేసిన ఆర్టికల్ 370ని తిరిగి తీసుకువస్తామని కాంగ్రెస్ చెబుతోంది. కానీ, పాక్ ఆక్రమిత ప్రాంతాన్ని (పీవోకే) వెనక్కి తీసుకొస్తామని ఎన్నడైనా చెప్పిందా..?పాకిస్థాన్‌కు మద్దతుగా ఉండే ఆ పార్టీ.. హరియాణా ప్రజల అభివృద్ధి కోసం ఆలోచించగలదా..? అని ప్రశ్నించారు. కాగా.. హరియాణాలో అక్టోబరు 5న అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. 8న ఫలితాలు వెలువడనున్నాయి. ఎన్నికల్లో విజయం సాధించేందుకు ఆయా పార్టీలు తీవ్రంగా శ్రమిస్తున్నాయి. ఎన్నికలకు కొద్ది సమయమే ఉండడంతో ప్రచారాన్ని ముమ్మరం చేశాయి.

## శాసనమండలి చీఫ్‌విప్‌గా మహేందర్ రెడ్డి

జారీ చేసింది. అప్పటి నుంచి మహేందర్‌రెడ్డి విప్‌గా బాధ్యతలు చేపట్టలేదు. అయితే బుధవారం పితృపక్షం అమావాస్య ముగియనుండడంతో ఈనెల 4న విప్‌గా బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వానికి, శాసన మండలి స్పీకర్‌కు సమాచారం ఇవ్వడంతో మహేందర్ రెడ్డికి పైలెట్, ఎస్కార్ట్ వాహనాలను కేటాయించారు. వీటితో పాటు 8మంది ఎస్కార్ట్ సిబ్బందిని కూడా కేటాయించారు. కేటాయించిన వాహనాలు పాతవిగా ఉండడంతో వాటి స్థానంలో కొత్త వాటిని కేటాయించాలని ఎమ్మెల్సీ కార్యాలయం నుంచి ప్రభుత్వానికి లేఖను కూడా పంపారు. బాధ్యతలు చేపట్టిన తర్వాత మహేందర్‌రెడ్డిని ప్రోటోకాల్ పరిధిలోకి తీసుకు వచ్చి రంగారెడ్డి లేదా వికారాబాద్ జిల్లా బాధ్యతలు అప్పగించే అవకాశం ఉంది. ఇటీవల తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం రోజు మహేందర్‌రెడ్డికి మేడ్చల్ ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించి అక్కడ జాతీయ జెండాను ఎగురవేసే అవకాశం కల్పించింది.

## క్లిష్టపరిస్థితులను ఎదుర్కోబోతున్నాం

ప్రతికూల గాలుల వీయడం వంటివి ఇందుకు దారితీస్తున్నాయన్నారు. 75 జాతీయ దినోత్సవం సందర్భంగా బీజింగ్‌లోని తియానన్ స్క్వేర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిన్‌పింగ్ ప్రసంగించారు."ముమ్ముందు పరిస్థితులు అంత సాఫీగా ఉండవు. ఎన్నో సమస్యలు, అడ్డంకులు ఎదురుకావచ్చు. తీవ్ర ఒడుదొడుకులు, కఠిన సమయాలు ఉండొచ్చు. ఇటువంటి సమయాల్లో అప్రమత్తంగా ఉంటూ ముందుకెళ్లాలి. కమ్యూనిస్టు పార్టీతోపాటు మొత్తం సైన్యం, అన్ని వర్గాల ప్రజలు కలిసికట్టుగా ముందుకెళ్లాలి. అప్పుడు ఏ కష్టాలు కూడా చైనీయులను అడ్డుకోలేవు" అని అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ పేర్కొన్నారు. తైవాన్ స్వాతంత్ర్యాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్న ఆయన.. అది తమలో భాగమన్నారు. జలసంధికి ఇరువైపుల ఉన్న ప్రజల మధ్య రక్తసంబంధం ఉందన్నారు.అంతర్గత సమస్యలు, మందగించిన స్థిరాస్తి మార్కెట్, చైనా ఎలక్ట్రిక్ వాహనాలు, బ్యాటరీలపై అమెరికా, ఈయూ అధిక సుంకాలు విధించడం వంటి సవాళ్లను చైనా ఎదుర్కొంటోంది. ఈ క్రమంలో దేశ ఆర్థిక వ్యవస్థ పునరుజ్జీవనానికి సంస్కరణల అవసరముందన్నారు.

### ఆ రెండు ప్రభుత్వాల విధానాలు ఒక్కటే

మాట్లాడారు. ఈ దీక్ష రైతుల గోసను కాంగ్రెస్ ప్రభుత్వానికి గుర్తు చేసేందుకేనని ధర్మపురి అర్వింద్ అన్నారు. ప్రతి జిల్లాకూ ఈ దీక్షలు తీసుకెళ్తామని తెలిపారు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేసింది ప్రధాని మోదీయేనని చెప్పారు. హైడ్రా తీరుపై ప్రభుత్వానికి హైకోర్టు మొట్టికాయలు వేసిందన్నారు. పేదల ఇళ్లనే కూల్చివేస్తున్నారని ఆరోపించారు. హైడ్రా పేరుతో బ్లాక్ మెయిల్ చేసి జేబులు నింపుకొంటున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి ఎవరి మాటలూ వినడం లేదని వ్యాఖ్యానించారు. ప్రజలను హింసించి ఆనందపడుతున్నారని విమర్శించారు. హైడ్రా విషయంలో హైకోర్టు వేసిన మొట్టికాయలు నేరుగా సీఎంకు తగిలాయన్నారు. చట్టంపై గౌరవం ఉంటే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

# హైదరాబాద్‌లో డీజేలపై నిషేధం

ఇబ్బందులు కలిగిస్తున్నారని వస్తున్న ఫిర్యాదుల నేపథ్యంలో ఈ మార్గదర్శకాలు జారీ చేశారు. అయితే సౌండ్ సిస్టమ్‌లను మాత్రం పరిమిత స్థాయిలో అనుమతిస్తున్నట్లు వెల్లడించారు. సౌండ్ సిస్టమ్ పెట్టడానికి కూడా పోలీస్ క్లియరెన్స్ తప్పనిసరని స్పష్టం చేశారు. నాలుగు జోన్లలో సౌండ్ సిస్టమ్‌లు పెట్టడానికి డెసిబిల్స్‌ను నిర్దేశిస్తూ కొత్త మార్గదర్శకాలు జారీ చేశారు. జనావాసాల ప్రాంతంలో ఉదయం 55 డెసిబెల్స్‌కు మించి పెట్టరాదని తెలిపారు. అలాగే రాత్రి వేళల్లో 45డెసిబెల్స్‌కు మించరాదని హుకుం జారీ చేశారు. మతపరమైన ర్యాలీల్లో బాణసంచా కాల్చడం పూర్తిగా నిషేధిస్తున్నట్లు పేర్కొన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఎవరైనా డీజేలు పెట్టినా, సౌండ్ సిస్టమ్స్ పరిమితికి మించి పెద్దపెద్ద శబ్దాలతో హంగామా చేసినా ఐదు సంవత్సరాల జైలు శిక్షతోపాటు రూ.లక్షల జరిమానా విధిస్తామని తెలిపారు. పదే పదే నిబంధనలు ఉల్లంఘిస్తే రోజుకు రూ.5వేల చొప్పున జరిమానా విధిస్తామని నగర పోలీసులు హెచ్చరించారు. వినాయక చవితి, దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు సహా బత్తుకమ్మ వంటి పండగలకు డీజేలు పెట్టడం అనేది ఈ రోజుల్లో సర్వసాధారణం అయిపోయింది. అయితే దీని వల్ల కొంత మంది ఇబ్బందులకు గురవుతున్నారని పోలీసులు అభిప్రాయపడుతున్నారు. వృద్ధులు, చిన్నపిల్లలు భారీ శబ్దాల వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్తున్నారు. ముఖ్యంగా అనారోగ్య సమస్యలు ఉన్నవారు పరిమితికి మించిన శబ్దాలతో తీవ్ర అవస్థలు పడుతున్నారని తెలిపారు. ముఖ్యంగా గుండె సంబంధిత సమస్యలు, వినికిడి సమస్యలు, అలాగే ఆస్పత్రుల్లో ఉన్న రోగులు సైతం భారీ శబ్దాలతో చాలా ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. విద్యాసంస్థలు సైతం ఈ సమస్యను ఎదుర్కొంటున్నాయని వెల్లడించారు. అందుకే డీజేలను నిషేధిస్తున్నట్లు తెలిపారు. సౌండ్ సిస్టమ్‌లు మాత్రం పరిమితి మించకుండా వాడుకోవచ్చని చెప్తున్నారు. నిబంధనలు అతిక్రమించకుండా ఆహ్లాదకరమైన వాతారవణంలో పండగులు నిర్వహించుకోవాలని హైదరాబాద్ పోలీసులు చెప్తున్నారు. డీజేల అంశంపై ఇటీవల బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సీపీ ఆనంద్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి, ఎమ్మెల్యేలు దానం నాగేందర్, రాజా సింగ్, పాషాఖాద్రీ, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, రాచకొండ సీపీ సుధీర్ బాబుతో పాటు సంస్థల ప్రతినిధులు హాజరయ్యారు. డీజేలపై నియంత్రణ అవసరాన్ని వివరిస్తూ సీపీ ఆనంద్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. రెండేళ్లుగా డీజేలతో పెద్ద ఎత్తున నిబంధనల ఉల్లంఘన జరుగుతుందని, ఈ సారి శృతిమించి జరిగిందని, దీనిపై సీఎం రేవంత్ రెడ్డి కూడా ఆరా తీశారని సీపీ తెలిపారు. డీజేలపై నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సీపీ హెచ్చరించారు.

# మూసీ ఫ్రంట్‌ను మేం వద్దనుకున్నాం

వద్ద దీనంగా ఉన్న దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. ఆ వీడియోను పోస్ట్ చేస్తూ.. కేటీఆర్ ఈ కామెంట్స్ చేశారు. మూసీ సుందరీకరణ ప్రాజెక్టులో భాగంగా శంకర్ నగర్, చాదర్‌ఘాట్ లో కాంగ్రెస్ ప్రభుత్వం తమ ఇంటిని కూలగొడితే.. తమ చిట్టి చేతులతో అమాయకంగా ఒక్కొక్క రాయిని పేర్చుతూ పిల్లలు ఆడుకుంటున్నారు.మూసీ సుందరీకరణ కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అక్కడి ఆక్రమణలను తొలగిస్తోంది. మూసీ ప్రక్షాళన ప్రభుత్వ ధ్యేయమంటూ.. అక్కడి ప్రజలకు డబుల్ బెడ్ రూమ్ గృహాలను మంజూరు చేస్తుందని తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది. అయితే అక్కడి నిర్వాసితులు కూడా ప్రభుత్వానికి సహకరించే స్థితి ప్రస్తుతం ఉందని చెప్పవచ్చు. మంగళవారం నుండి అక్కడి ఆక్రమణలను ప్రభుత్వం తొలగించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఈ నేపథ్యంలో ఇరువురు చిన్నారులు తమ ఇంటి శిథిలాల వద్ద ఆడుకుంటూ ఉండగా.. ఎవరో ఆ వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఆ వీడియో ఇప్పుడు వైరల్ గా మారింది. ఈ వీడియోపై మాజీ మంత్రి కేటీఆర్ ట్విట్టర్ వేదికగా స్పందించారు. వారి గూడుని కూల్చేసారు.. వారి కలలను చిదిమేసారు.. ఆ కూలిన ఇంటి శిథిలాలలో వారి జీవితాలను వెత్తుకుంటున్నారు.. మంత్రులను వచ్చి చెప్పమనండి.. వీళ్ళు కూడా డబ్బులు తీసుకున్నారని, మీరొచ్చి ఆ చిట్టి తల్లులకు చెప్పండి.. మీ ఇళ్ళు కూల్చి, మాల్స్ కడుతున్నాము.. మీ బ్రతుకులు బాగుపడతాయని.. ఇదేనా మీరు చెప్పిన ప్రజాపాలన అంటూ ట్వీట్ చేసి రాహూల్ గాంధీకి ట్యాగ్ చేశారు. కాగా ఇటీవల మాజీ మంత్రి హరీష్ రావు సైతం రాహూల్ గాంధీకి లేఖ రాశారు. వెంటనే కాంగ్రెస్ పెద్దలు స్పందించాలని, మీరు సాధించే తెలంగాణ అభివృద్ధి ఇదేనా అంటూ హరీష్ రావు లేఖలో పేర్కొన్నారు. అయితే మూసీ ప్రక్షాళన కోసం కూల్చివేతలు సాగుతుండగా.. కాంగ్రెస్ సర్కార్ పై బీఆర్ఎస్ విమర్శలను గుప్పిస్తోందని అన్నారు.

**మూసీ ప్రక్షాళన పేరుతో లూటీ**

మూసీ ప్రక్షాళన పేరుతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న సర్వే, కూల్చివేతలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. హైదరాబాద్‌లో లక్షలాది మందికి నిద్రలేకుండా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎప్పుడు ఇండ్లు కూల్చుతరోనని ప్రజలు ఆవేదనలో ఉన్నారని చెప్పారు. అంబర్‌పేట నియోజకవర్గంలోని గోల్నాక పరిధి తులసీరామ్ నగర్‌లో మూసీ ప్రాంత వాసులను మాజీ మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్ గౌడ్, మహమూద్ అలీ, ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, ముఠా గోపాల్, సుధీర్ రెడ్డితో కలిసి కేటీఆర్ పరామర్శించారు. అనంతరం మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో బీఆర్ఎస్‌కు ఓట్లు వేసిన వారిపై సీఎం పగపట్టారన్నారు.

గరీబోళ్లంతా కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఉన్నరని, వాళ్ల బతుకులను ఆగం చేయాలని చూస్తున్నాడని విమర్శించారు. మూసీమే లూటో.. దిల్లీ మే బాంటో అనేది కాంగ్రెస్ నినాదమని విమర్శించారు. మీ ఇండ్ల మీదకు బుల్డోజర్ వస్తే కంటె అడ్డుపెట్టాలన్నారు. రేవంత్ రెడ్డి కాదు.. ఆయన తాత వచ్చినా ఏమీ చేయలేరన్నారు. మూసీమే లూటో.. దిల్లీ మే బాంటో అనేది కాంగ్రెస్ నినాదమని విమర్శించారు. మీ ఇండ్ల మీదకు బుల్డోజర్ వస్తే కంటె అడ్డుపెట్టాలన్నారు. రేవంత్ రెడ్డి కాదు.. ఆయన తాత వచ్చినా ఏమీ చేయలేరన్నారు.రాష్ట్ర బడ్జెట్‌లో సగం డబ్బులతో మూసీ ప్రక్షాళన చేపట్టారని ఆరోపించారు. మూసీ పరివాహక ప్రాంత వాసులను అడవిలోకి పంపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇండ్లు కడతామంటూ కూల్చుతున్నారని చెప్పారు. పేదల ఇళ్లు కూల్చుతుంటే ఈ ప్రాంత ఎంపీ ఎక్కడికి వెళ్లారని ప్రశ్నించారు. కిషన్‌రెడ్డి, రేవంత్‌రెడ్డి ఇద్దరూ కూడపలుక్కున్నారా? అని అడిగారు. పేదలకు కష్టం వస్తే అండగా ఉండేవాడే దేవుడని అన్నారు. రేవంత్ రెడ్డి నీవు మొగోడివైతే నీవు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ బ్రోకర్లు విడగొట్టే ప్రయత్నం చేస్తారని, మన హక్కులను లాక్కునే హక్కు ఎవరికీ లేదన్నారు. మీకోసం బీఆర్ఎస్ తరఫున కోర్టులో కొట్లాడుతామని భరోసానిచ్చారు.

# పర్యావరణహితం గ్రీన్‌హైడ్రోజన్

స్వయంగా పరిశీలించారు. జపాన్ దేశంలో మొట్టమొదటి పవర్ టు గ్యాస్ కంపెనీగా పేరొందిన యమానాషీ రిసెర్చ్ సెంటర్లో ఆయన సైంటిస్టులు, నిర్వహకులతో గ్రీన్ హైడ్రోజన్, బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్స్ ఉత్పత్తి ప్రక్రియను, ఇతర పునరుత్పాదక విద్యుత్ సాంకేతికతలను పరిశీలించి చర్చించారు. ఆయనతో పాటు ఆర్థిక శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి రామకృషా రావు, ఇంధన శాఖ కార్యదర్శి రోనాల్డ్ రోస్, సింగరేణి సిఎండీ ఎన్.బలరామ్ పాల్గొన్నారు.సోలార్ విద్యుత్ ను వినియోగిస్తూ నీటిని ఎలక్ట్రోలైజింగ్ ప్రక్రియ ద్వారా హైడ్రోజన్ మరియు ఆక్సిజన్ గా విడగొట్టే యంత్ర విభాగాలను ఈ సంస్థ రూపొందిస్తోంది. ఈ విధంగా ఉత్పత్తి అయిన హైడ్రోజన్ ను రేసింగ్ కార్లకు ఇంధనంగా, సూపర్ మార్కెట్లలో ఫ్యూయల్ సెల్స్ గా, ఫ్యాక్టరీలలో బాయిలర్లకు ఉష్ణాన్ని అందించేదిగా వినియోగిస్తున్నారని నిర్వాహక ఇంజినీర్ కునిగి వివరించారు. ఈ మొత్తం ప్రక్రియలో థర్మల్ విద్యుత్తును కాకుండా సోలార్ విద్యుత్ ను వినియోగిస్తున్నామని, కనుక దీనిని గ్రీన్ హైడ్రోజన్ గా పేర్కొంటునట్లు తెలిపారు.ప్లాంట్ ను పరిశీలించిన తర్వాత శ్రీ భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ ఈ తరహా గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్లను తెలంగాణ రాష్ట్రంలో ఏర్పాటు చేయటానికి ఇంధన శాఖ సన్నాహాలు ప్రారంభించాలని కోరారు.



తెలంగాణ రాష్ట్రంలో నీటి వసతి, సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు అనువైన ప్రదేశాలు విస్తారంగా ఉన్నందున రాష్ట్రమంతట గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్లను ఏర్పాటు చేయవచ్చని, తద్వారా దేశంలో గ్రీన్ హైడ్రోజన్ కు చిరునామాగా తెలంగాణ నిలవాలని భట్టి విక్రమార్క ఆకాంక్షించారు. దీనిపై బృందంలో ఉన్న అధికారులతో మాట్లాడుతూ వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. రాష్ట్రంలో ఉత్పత్తి కానున్న గ్రీన్ హైడ్రోజన్ ను ఇక్కడ గల ఎరువుల కర్మాగారాలకు, ఆర్టీసీకి, ఇతర పరిశ్రమలకు సరఫరా చేయవచ్చు అని తద్వారా పర్యావరణహిత చర్యలకు ఎంతో దోహదం చేసిన వారమవుతామని పేర్కొన్నారు.సోలార్ ప్లాంట్లలో బ్యాటరీ ఎనర్జీ స్టోరేజీ సిస్టం(బిఇఎస్ఎస్)యమానాషీ పరిశోధన మరియు అభివృద్ధి సంస్థ రూపొందిస్తున్న బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టం (బిఇఎస్ఎస్) బ్యాటరీల తయారీ విభాగాన్ని కూడా భట్టి విక్రమార్క మల్లు పరిశీలించారు.సోలార్ విద్యుత్ ప్లాంట్ల నుండి పగటిపూట ఉత్పత్తి అవుతున్న విద్యుత్ లో మిగులు విద్యుత్ ను దాచడానికి ఈ బ్యాటరీలు ఉపయోగపడతాయి. ప్రస్తుతం అటువంటి అవకాశం పూర్తిస్థాయిలో అందుబాటులో లేనందున, సోలార్ విద్యుత్ ను పూర్తిస్థాయిలో వినియోగించనప్పుడు మిగులు విద్యుత్ వృధా అవుతోంది. సింగరేణి ఏర్పాటు చేసిన 245 మెగావాట్ల సోలార్ ప్లాంట్లకు, త్వరలో ఏర్పాటు చేయనున్న మరో వెయ్యి మెగావాట్ల సామర్థ్యం గల సోలార్ ప్లాంట్లకు ఈ సాంకేతికత ఎంతగానో ఉపయోగపడుతుందని భట్టి విక్రమార్క మల్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా యమానాషీ అధికారులతో శ్రీ భట్టి విక్రమార్క మాట్లాడుతూ తెలంగాణలో గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్ల ఏర్పాటుకు, బ్యాటరీ ఎనర్జీ స్టోరేజీ సిస్టం సాంకేతికత వినియోగంపై ఉమ్మడి భాగస్వామ్యంతో ప్లాంట్ల ఏర్పాటు కై కలిసి రావాలని కోరారు. దీనిపై యమానాషీ అధికారులు సానుకూలంగా స్పందించారు. ఉన్నత స్థాయిలో చర్చించి నిర్ణయిస్తామన్నారు.

## ప్రార్థనా మందిరాలు ప్రజాజీవితానికి అడ్డుకాకూడదు

బెంచ్ పేర్కొంది.యూపీ, గుజరాత్, మధ్యప్రదేశ్ తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోర్టుకు హాజరయ్యారు. ఏదైనా నేరంలో ఉండటమే వ్యక్తి ఇంటిపై బుల్డోజర్ చర్యలు తీసుకోవడానికి ఆధారమా..? అని ఆయన్ను బెంచ్ ప్రశ్నించింది. దీనికి మెహతా స్పందిస్తూ.. "కచ్చితంగా కాదు. అత్యాచారం, ఉగ్రవాదం వంటి నేరాల్లో నిందితులైనా సంబంధం లేదు. ఒక్కరోజు ముందు నోటీసు జారీ చేసి ఇంటి గోడపై అంటించినా పరిగణలోకి తీసుకోం. ఇది ముందే జరిగిఉంటేనే చర్యలు తీసుకొంటాం" అని పేర్కొన్నారు. ఒక వర్గానికి సంబంధించిన కొన్ని ఘటనల ఆధారంగా న్యాయస్థానం మార్గదర్శకాలు జారీచేసిందని తాను ఆందోళన చెందుతున్నట్లు ఆయన వెల్లడించారు.దీనిపై న్యాయస్థానం స్పందిస్తూ.. "మనది సెక్యూలర్ దేశం. మా మార్గదర్శకాలు జాతిమతాలతో సంబంధం లేకుండా అందరికీ వర్తిస్తాయి. ఇక ఆక్రమణల విషయానికి వస్తే మేము ఇప్పటికే చెప్పాం. ఏదైనా మత సంబంధమైన నిర్మాణం రోడ్డు, ఫుట్‌పాత్, జలాశయం, రైలు పట్టాపై ఉంటే అది ప్రజలకు అడ్డంకి కాదా. అక్రమ నిర్మాణాల విషయంలో అందరికీ ఒక్కటే చట్టం" అని వ్యాఖ్యానించింది.ఇక యూస్ రిపోర్టర్ సీనియర్ అడ్వొకేట్ బృందా గ్రోవర్ ఇళ్ల లభ్యతపై వాదనలు వినిపించారు. దీనికి సొలిసిటర్ జనరల్ మెహతా అభ్యంతరం చెబుతూ "ఈ విషయాన్ని అంతర్జాతీయకరించాల్సిన అవసరం లేదని.. దేశ న్యాయస్థానాలకు తగినంత శక్తి ఉందన్నారు. ఈవిషయంలో అంతర్జాతీయ ఏజెన్సీ జోక్యం అవసరం లేదు" అని పేర్కొన్నారు.పిటిషనర్ల తరఫున న్యాయవాది సీయూ సింగ్ వాదిస్తూ.. బుల్డోజర్ చర్యలను నేరాలపై పోరాడేందుకు ఉపయోగించకూడదని అభ్యర్థించారు. పంచాయతీలకు, పురపాలక కార్పొరేషన్లకు విభిన్నమైన చట్టాలున్నాయని న్యాయస్థానం పేర్కొంది. వీటికి ఆన్‌లైన్ పోర్టల్స్ ఉండాలని అభిప్రాయపడింది. వాటిల్లో డిజిటలైజ్ చేసిన రికార్డులు అందుబాటులో ఉంచాలని పేర్కొంది.



## లెబనాన్‌ను ఖాళీచేయండి

సురక్షిత ప్రాంతాలకు వెళ్లిపోవాలని ఇజ్రాయెల్ ఆదేశించింది. దీనికి సంబంధించిన ప్రకటనను ఆ దేశ సైన్యం ఎక్స్ వేదికగా పోస్టు చేసింది.సరిహద్దు నుంచి 60 కి.మీ దూరంలో ఉంటున్న పౌరులంతా ఖాళీ చేయాలని అందులో పేర్కొంది. 2006లో ఇజ్రాయెల్–హెజ్‌బొల్లా యుద్ధం తర్వాత రెండింటి మధ్య యూఎన్ బఫర్ జోన్‌గా కొంత ప్రాంతాన్ని ప్రకటించింది. దాని ఉత్తర అంచుభాగంలో లిటానీ నది ఉంటుంది. సరిహద్దు నుంచి అక్కడివరకు దూరం 30 కి.మీ. ఇప్పుడు ఇజ్రాయెల్ ఖాళీ చేయమన్న ప్రాంతం దానిని మించి ఉంది. ఇజ్రాయెల్‌లో భూతల దాడుల గురించి ప్రకటన చేసిన తర్వాత తొలిసారి హెజ్‌బొల్లా స్పందించింది. ఆ గ్రూప్ ప్రతినిధి మహమ్మద్ ఆఫిఫి మాట్లాడుతూ.. ఇజ్రాయెల్ బలగాలు లెబనాన్‌లోకి ప్రవేశించాయనేది అవాస్తవమని చెప్పారు. శత్రువులతో నేరుగా పోరాడేందుకు తమ ఫైటర్స్ సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఇజ్రాయెల్ వైపు మధ్యశ్రేణి క్షిపణులు ప్రయోగించామని, అది ప్రారంభం మాత్రమే అని హెచ్చరించారు. గత కొన్ని రోజులుగా లెబనాన్‌పై ఇజ్రాయెల్ వైమానిక దాడులు చేస్తోన్న విషయం తెలిసిందే. ఇటీవల బీరుట్‌పై ఇజ్రాయెల్ జరిపిన వైమానిక దాడుల్లో హెజ్‌బొల్లా అధినేత హసన్ నస్రల్లా మరో కీలక నేత నబిల్ కౌక్ హతమయ్యారు. ఇజ్రాయెల్ సైన్యం మొదట సరిహద్దుల్లో వైమానిక దాడులు నిర్వహించి భూతల దాడులకు మార్గం సుగమం చేసుకుంది. అయితే, 2006లో ఇలాంటి ప్రయత్నం ఇజ్రాయెల్‌కు ఇబ్బందికర వాతావరణం సృష్టించింది. మళ్లీ అలాంటి సమస్యలు రాకుండా సరిహద్దుల వద్ద ఉన్న స్థావరాలపై మాత్రమే దాడులు చేస్తోంది. వైమానిక దాడులు కొనసాగే అవకాశముంది.

# ఖురాన్‌ను చదవడంతోపాటు హక్కును నెరవేర్చాలి

- మౌలానా ఖారి అబ్దుల్ రహమాన్ పిలుపు



**కరీంనగర్, అక్టోబర్ 1 (జనంసాక్షి) :** ఇస్లాం ధర్మం యొక్క పవిత్ర దైవ గ్రంథం ఖురాన్ ను ప్రతిరోజు చదవడంతోపాటు, కనీసం సంవత్సరానికి రెండు సార్లు పూర్తిస్థాయిలో చదివి ఖురాన్ హక్కును నెరవేర్చాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని గుజరాత్ రాష్ట్ర జామియా ఇస్లామీయ తాలీముద్దీన్ డాబెల్ మదర్సా సుప్రసిద్ధ ఖురాన్ చదివే ఇస్లామీయ పండితుడు మౌలానా ఖారి అబ్దుల్ రహమాన్ ముస్లిం సమాజానికి పిలుపునిచ్చారు. సోమవారం నగరంలోని కాశ్మీర్ గడ్డ షాలిమార్ ఫంక్షన్ హాల్ లో జమియతుల్ ఖుర్ర రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముఫ్తి మహమ్మద్ ఘియాస్ మొహియుద్దీన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఖిరాతే ఖురాన్ ప్రదర్శన కార్యక్రమం విజయవంతమైంది. ఈ ప్రదర్శనను చూడడానికి కరీంనగర్ జిల్లా నలుమూలల నుంచి ఇస్లామీయ ధార్మిక పండితులు ముస్లింలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. నిత్య జీవితంలో ఖురాన్ చదవడం ఎంత ప్రాముఖ్యమో, ఏమేరకు సమాజాన్ని ఖురాన్ ప్రభావితం చేసింది, ఇస్లాం ఏవిధమైనటువంటి నడవడికను ఖురాన్ ద్వారా సమాజానికి నేర్పింది, సమాజాన్ని పట్టిపీడిస్తున్న సామాజిక రుగ్మతలను ఖురాన్ ఏ విధంగా రూపుమాపింది, ఖురాన్ చదవడం ప్రతి ఒక్క ముస్లిం ఆవశ్యకతపై, ఖురాన్ ను ఎన్ని విధాల చదవచ్చు ఖురాన్ దైవవాని రూపంలో భూమిపై అవతరించిన తీరు, మహమ్మద్ ప్రవక్త నుంచి ఖురాన్ ను ఎంతమంది ప్రవక్త అనుచరులైన సహాబాలు చదివారు అనే అంశాలపై కూలంకషంగా వివరించారు. గుజరాత్ నుండి వచ్చిన ఖారీ అబూ బకర్, ఖారీ అబ్దుల్ రహీం, ఖారీ సయీద్ మహమ్మద్ లు ఖురాన్ ను వివిధ రకాలుగా చదివి ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన అతిథులందరినీ ఘనంగా సన్మానించి మెమొంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జమియతుల్ ఖుర్ర తెలంగాణ ఆంధ్ర రాష్ట్రాల అధ్యక్షుడు ఖారి అబ్దుల్ బారి, ఉపాధ్యక్షుడు ఖారీ అష్రఫ్ అలీ, ఖారీ సలీముద్దీన్, కరీంనగర్ కు చెందిన మౌలానా ఖాజా కలీముద్దీన్ అసాధి, ప్రముఖ కాంట్రాక్టర్ మహమ్మద్ కమాలుద్దీన్, హాఫిజ్ అబ్దుల్ రజాఖ్, హాఫీజ్ వసీముద్దీన్, హాఫిజ్ రిజ్వాన్, హాఫిజ్ అహ్మద్ హిప్జి, హాఫిజ్ ఫరీదుద్దీన్, ఖారీ సాజిద్, లక్ష ఇంటర్నేషనల్ స్కూల్ చైర్మన్ డాక్టర్ ముస్తాక్ అలీ, 54వ డివిజన్ కార్పొరేటర్ ఆతిన, మహమ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలుగా సూర స్రవంతి



**వరంగల్, అక్టోబర్ 1 (జనంసాక్షి) :** సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర మహిళ అధ్యక్షురాలుగా సూర స్రవంతిని నియమిస్తూ సంస్థ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా స్రవంతి గారు మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఈ పదవి ఇచ్చినందుకు సంతోషంగా ఉందని సమాజం మహిళ శక్తిని మేల్కొలుపుతూ జరుగుతున్న అవినీతిని అంతమొందించడానికి తనవంతు కృషి చేస్తానని అన్నారు. సముచిత స్థానం రావడానికి సహకరించిన జాతీయ ఉపాధ్యక్షులు ఏటి ఆంజనేయులు,జాతీయ ప్రధాన కార్యదర్శి చంటి ముదిరాజ్, రాష్ట్ర అధ్యక్షులు ఎలిగేండ్ల వెంకటేష్ లకు కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేష్, రాష్ట్ర కార్యదర్శి గుండెల రాయుడు, వరంగల్ జిల్లా కన్వీనర్ విజయలత, మహేష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, నమిండ్ల హరీష్, అక్కెల్లి పవన్ కళ్యాణ్, అక్కెల్లి రాజేష్ పాల్గొన్నారు.

## బహిరంగ ప్రదేశాల్లో మద్యంపై నిషేధాజ్ఞలు కొనసాగింపు

- అనుమతి లేని డ్రోన్, డీజే సౌండ్స్‌పై చర్యలు

(ప్రత్యేక ప్రతినిధి / జనంసాక్షి)



సాధారణ పౌరులు ప్రధానంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రామగుండం కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను పొడిగిస్తున్నామని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి మద్యంప్రియులు పాల్పడుతున్న ఆగడాలపై పలు ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ఈ చర్యలు తీసుకున్నామని తెలిపారు. మద్యం సేవించి వీధుల్లో రోడ్లపైన అసభ్య పదజాలంతో మాట్లాడటం, అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బందిగా పరిణమించిందని, మద్యం ప్రియులు ఆగడాలకు కళ్లెం వేయడంలో పాటు ప్రజల భద్రత రక్షణ కోసం నిషేధాజ్ఞలు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ నిషేధాజ్ఞలు 01-10-2024 నుండి 01-11-2024 వరకు కొనసాగుతాయని తెలిపారు. పరిస్థితుల ప్రభావం దృష్ట్యా ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు. (భారతియ న్యాయ సంహిత) బిఎన్ఎస్ 223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, 1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు.

### డీజే, డ్రోన్‌లపై నిషేధాజ్ఞలు పొడగింపు

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో డీజే సౌండ్ ల వినియోగంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలు పొడగించమని అని సిపి తెలిపారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశామని అన్నారు. చిన్నపిల్లలు వృద్ధులు రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా, శబ్ద కాలుష్యం నుంచి కాపాడేందుకు భారీ సౌండ్ లతో కూడిన డిజె సౌండ్ వినియోగం పై నిషేధాజ్ఞలు విధించారు. వివిధ కార్యక్రమాల సందర్భంగా ప్రజల సమీకరణ, ప్రదర్శనల కోసం డీజే సౌండ్ల వినియోగిస్తున్నారని అయితే వివిధ కార్యక్రమాల నిర్వహణకు మైక్ సెట్ వినియోగం తప్పనిసరి అని అనిపిస్తే సంబంధిత డివిజన్ ఏసిపి ల అనుమతి పొందాలని సూచించారు. ఏయే ప్రాంతాల్లో ఏ మేరకు ఏ స్థాయిలో మైక్ సెట్ లో వినియోగించాలో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ నిషేధాజ్ఞలు 01-10-2024 నుండి 01-11-2024 వరకు కొనసాగుతాయని తెలిపారు పరిస్థితుల ప్రభావం ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు. (భారతియ న్యాయ సంహిత) బీఎన్ఎస్ 223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, 1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు.

## విశ్రాంత ఐఏఎస్ అధికారిణి చందనాఖాన్ మృతి తీరని లోటు

- తెలంగాణ ఎడ్యుకేషన్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు నేదునూరి కనకయ్య



నేదునూరి కనుకయ్య

**హైదరాబాద్, అక్టోబర్ 1 (జనంసాక్షి) :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసి విభిన్న సంస్కృతుల సమ్మేళలనాలను నిర్వహించి సంస్కృతుల మధ్య ఐక్యతకు కృషి చేసిన సమైక్యతావాది చందన ఖాన్ అని వారి సేవలు నేటి యువతకు స్ఫూర్తిగా నిలిచాయని తెలంగాణ ఎడ్యుకేషన్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు నేదునూరి కనకయ్య తెలిపారు. టూరిజం సెక్రటరీగా ఆమె చెరగని ముద్ర వేశారని, ప్రసాద్ ఐమాక్స్ 'జలవిహార్ 'స్నో వరల్డ్ వరల్డ్ ' తారామతి' బరాదరి కళల పట్ల ఆమెకు ఉన్న ఆసక్తితో హైదరాబాద్ లోని జూబ్లీ హిల్స్ లో పెగాసన్ ఆర్ట్ గ్యాలరీ స్థాపించడానికి దారితీసిందని తెలిపారు. కళల రక్షణ కళాకారులకు వివిధ రకాల ప్రోత్సహక పథకాలను అమలు చేసి కళాకారుల శ్రేయస్సుకు అంకితభావంతో పనిచేసిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ ప్రత్యేక కార్యదర్శి విశ్రాంత ఐఏఎస్ అధికారి చందనా ఖాన్ మృతి పర్యాటక రంగానికి సాహితీ కళలు 'కళాకారులకు సాంస్కృతిక రంగాలకు తీరని లోటు అని అన్నారు. తెలంగాణ ఎకనామిక్స్ ఫోరమ్ రాష్ట్ర కార్యాలయం హైదరాబాద్ లో విశ్రాంత ఐఏఎస్ అధికారిణి చందన ఖాన్ మృతికి సంతాప సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నేదునూరి కనకయ్య మాట్లాడుతూ చందన ఖాన్ ఉత్తమ అధ్యాపకురాలిగా విద్యారంగానికి విశేష సేవలు చేశారని ప్రమాణాలు పెంచటానికి వారు చేసిన కృషి యువ అధ్యాపకులకు ఆదర్శంగా నిలిచారన్నారు.. తెలంగాణ ఎకనామిక్ ఫోరం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ సిహెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ చందన ఖాన్ ఉత్తమ పరిపాలన అధికారిగా ఉమ్మడి రాష్ట్రంలో ప్రాథమిక విద్య 'సెకండరీ విధ్య వ్యాప్తికి' అభివృద్ధికి విశేష కృషి చేశారని వారి సేవలు చిరస్మరణీయం అని సంతాపాన్ని వ్యక్తం చేశారు. విశ్రాంత ఐఏఎస్ అధికారిణి చందనాఖాన్ మృతి పట్ల సమావేశంలో రెండు నిమిషాలు మౌనం పాటించి వారి మృతికి సంతాపాన్ని శ్రద్ధాంజలి వ్యక్తం చేశారు. బెస్ట్ ఆర్టిస్ట్ అవార్డ్ గ్రహీత నేదునూరి సరిత కుమారి మాట్లాడుతూ చందన ఖాన్ ఆర్ట్ ఫెస్టివల్స్ ఏర్పాటు చేసి మహిళా యువ ఆర్టిస్టులను ప్రోత్సహించే వారని వారి మృతి ఆర్ట్స్ ఫీల్డ్ కు తీరని లోటు వారిని స్ఫూర్తిగా తీసుకుని ఆర్ట్స్ రంగములో ఉత్తమ ప్రమాణాలకు కృషి చేయడమే నిజమైన నివాళి అన్నారు. తెలంగాణ ఎకనామిక్ ఫోరం తెలంగాణ ఎడ్యుకేషన్ ఫోరం సభ్యులు డాక్టర్ దశరథ్, రామచందర్, మహేష్, టివి స్వామి, బి.సుధాకర్, జయ రమేష్, శ్రీధర్, బెస్ట్ ఆర్టిస్ట్ అవార్డ్ గ్రహీత ఎన్.సరిత కుమారి, సరోజ తదితరులు పాల్గొన్నారు.



## కరీంనగర్ కోర్టులో విస్తృత ప్రచారం

- ఎమ్మెల్సీ అభ్యర్థి పోల్సాని సుగుణాకర్ రావు

**కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 01 (జనంసాక్షి) :** రానున్న గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కరీంనగర్ బార్ అసోసియేషన్ లో అడ్వకేట్, స్టాఫ్ సభ్యులను ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటరుగా నమోదు చేసుకోవాల్సిందిగా మంగళవారం రోజు ఉదయం11గం. నుండి 1గం. వరకు విస్తృత ప్రచారం చేశారు. సమాజంలో న్యాయవాదులకు ప్రత్యేక గుర్తింపు ఉందని సమాజంలోని చట్ట ఉల్లంఘనకు రక్షకులుగా ఉంటారని అందుకే న్యాయవాదులు అందరూ కూడా గ్రాడ్యుయేట్స్ ఎన్నికల్లో పాల్గొనుటకై ఓటర్లుగా నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు న్యాయవాదులు శ్రవణ్, రాజ్ కుమార్, బేతి మహేందర్ రెడ్డి, దుర్గం మారుతి, శ్రీకాంత్, శ్రీధర్ రావు, కిరణ్, చంద్రమౌళి, అనేకమంది న్యాయవాదులు పాల్గొన్నారు.

## వేములవాడ ఏరియా ఆసుపత్రికి రాష్ట్రంలోనే మొదటి స్థానం

- వరుసగా మూడుసార్లు అవార్డుకు ఎంపిక..
- సూపర్డెంట్ డాక్టర్ పెంచలయ్య.
- ఆర్ఎంవో డాక్టర్ సంతోష్ చారి..



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 1 (జనంసాక్షి) :** వేములవాడ ఏరియా ఆసుపత్రి రాష్ట్రంలోనే మొదటి స్థానం రావడంతో ఆసుపత్రికి సిబ్బందిపై మరింత బాధ్యత పెరిగిందని సూపరిండెంట్ డాక్టర్ పెంచలయ్య, ఆర్ఎంవో డా.సంతోష్ చారి అన్నారు. మంగళవారం వారు మాట్లాడుతూ వేములవాడ ఏరియా ఆసుపత్రికి కాయకల్ప అవార్డుకు రాష్ట్రంలోనే మొదటి ఆసుపత్రిగా నిలిచిందన్నారు. ఈ ప్రాంత ప్రజలకు గత 3 సంవత్సరాలుగా సేవలందిచడంతో రాష్ట్రంలోనే ప్రతిష్టాత్మకమైన కాయకల్ప అవార్డును ప్రతి సంవత్సరం ఏరియా ఆసుపత్రికి వస్తుందన్నారు. రాష్ట్రంలో 100 ఏరియా ఆసుపత్రులు ఉండగా మూడు అంచల విధానంలో ఈ అవార్డులను ఎంపిక చేస్తారని,ప్రధానంగా ఆస్పత్రిలో రోగులకు సిబ్బంది చేస్తున్న సేవలు,పరిశుభ్రత, పరిసరాల నిర్వహణ, సిబ్బంది పనితీరు,వ్యర్థాల సేకరణ, విద్యుత్ వినియోగం, పచ్చదనానికి ప్రాధాన్యత ఇలా దాదాపుగా 10 విభాగాల్లో పరిశీలించి మార్కులు ఇస్తారన్నారు. ఏరియా ఆసుపత్రి రాష్ట్ర బృందం గత జులై 26 తనిఖీలు చేశారన్నారు. రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచిన ఏరియా ఆసుపత్రికి ప్రభుత్వం రూ 15 లక్షల నగదు బహుమతి అందజేస్తారని, ఈ నగదును ఆస్పత్రి అభివృద్ధి కోసం వాడుకుంటామన్నారు. ఏరియా ఆసుపత్రికి కాయకల్ప అవార్డు రావడం సంతోషంగా ఉందని, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్,కలెక్టర్ సందీప్ కుమారు ఝా ప్రోత్సాహంతో, సిబ్బంది అందించిన సహకారంతో అవార్డు రావడంపై మరింత బాధ్యత పెరిగిందన్నారు.

## గాంధీజీ ఆశయ సాధన కోసం బీజేపీ కృషి

- కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 1 (జనంసాక్షి) :** గాంధీజీ ఆశయాల సాధన కోసం బిజెపి ముందుకు వెళుతుందని కేంద్ర మంత్రి ప్రహ్లాద జోషి అన్నారు. ఆ మహనీయుని జయంతి సందర్భంగా సేవా పక్షోత్సవం నిర్వహించడం జరిగిందని,స్వచ్ఛ భారత్ ఉద్దేశం నాయకులు రోడ్లు ఊడ్చడం కాదు ప్రజలకు అవగాహన కల్పించడం,కేంద్ర మంత్రి వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, ప్రజాపంపిణీ పట్టాలని మంత్రి ప్రహ్లాద్ జోషి పిలుపునిచ్చారు. బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా తెలంగాణ పర్యటనకు విచ్చేసిన కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి మంగళవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో వివిధ కార్యక్రమాలలో పాల్గొన్నారు. అందులో భాగంగా కామారెడ్డి కొత్త బస్ స్టాండు ఆవరణలో స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మీడియా తో మాట్లాడుతూ గాంధీజి ఆశయాల సాధన కోసం బీజేపీ ముందుకు వెళ్తుంధని అందులో భాగంగా ఆయన కలలు కన్న భారత్ కోసం నరేంద్ర మోడీ ప్రభుత్వం ముందుకు వెళ్తుందని, ఆ మహనీయుని జయంతి సందర్భంగా సేవా పక్షోత్సవం పేరిట సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు సేవా కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. స్వచ్ఛ భారత్ ఉద్దేశం నాయకులు రోడ్లు ఊడ్చడం మాత్రమే కాదు ప్రజలకు అవగాహన కల్పించడం అని, ప్రజలు కూడా ఎక్కడ పడితే అక్కడ చెత్త వేయకుండా ప్రభుత్వ అధికారులు ఏర్పాటు చేసిన చెత్త బట్టల్లో చెత్త వేస్తే ఎవరికి ఇబ్బంది కలగదని అన్నారు. ఈ కార్యక్రమం లో కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి, మాజీ ఎంపీ బిబి పాటిల్, మాజీ మంత్రి నేరెళ్ల ఆంజనేయులు, నాయకులు మురళీధర్ గౌడ్, ఆలే భాస్కర్, చిన్న రాజులు, రంజిత్ మోహన్, కృష్ణా రెడ్డి, రాంరెడ్డి, రవీందర్ రావు, లక్కారెడ్డి, లింగారావు, మోటూరి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రభుత్వం
షెడ్యూల్డు కులాల అభివృద్ధి శాఖ

ఎస్సీ వర్గీకరణపై అభిప్రాయాల సేకరణ

ఎస్సీ కేటగిరిలలో ఉప వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు అమలుపై అధ్యయనం చేసేందుకు ప్రభుత్వం, మంత్రివర్యులు శ్రీ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి నేతృత్వంలో ఉపసంఘాన్ని ఏర్పాటు చేసింది.

ఉపసంఘం క్షేత్రస్థాయి అభిప్రాయాలను సేకరించాలని నిర్ణయించింది. ఈ అభిప్రాయాలను 30.09.2024 నుండి స్వీకరించబడుచున్నవి.

ఎస్సీ వకీర్గకరణపై ఆయా కులాల ప్రతినిధులు, సంఘాలు, వ్యక్తులు తమ అభ్యర్ధనలను, అభిప్రాయాలను అందచేయాలని కోరుచున్నాము.

వ్యక్తిగతంగా అభ్యర్ధనలను ఎస్సీ అభివృద్ధి శాఖ కమీషనర్ కార్యాలయం, 3వ అంతస్తు, డి.ఎస్.ఎస్. భవన్, మాసబ్ ట్యాంక్, హైదరాబాద్ నందు అన్ని పనిదినాలలో ఉదయం 11.00 నుండి సాయంత్రం 5.00 గంటల వరకు క్రింద తెలిపిన కార్యాలయ అధికారులకు ఇవ్వవచ్చును.

1. **శ్రీ కె.కిషన్, ఉప సంచాలకులు - (టెలిఫోన్ నెం. 040-23391362)**
2. **శ్రీమతి ఎస్.సుబ్బలక్ష్మి, సహాయ సంచాలకులు - (టెలిఫోన్ నెం. 040-23391362)**

ఆన్‌లైన్‌లో **commr.scsubclassification@gmail.com** కు ఈ మెయిల్ చేయవచ్చును.

**ఎన్. శ్రీధర్, ఐ.ఎ.ఎస్.,**
**ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి,**
**ఎస్సీ అభివృద్ధి శాఖ**

# గాంధీ ఇచ్చిన సందేశం మర్చిపోయారు



మన జాతి పిత మహాత్మాగాంధీ ఇచ్చిన మనుషులు అంతా ఒక్కటే అనే కుల మతాలకు అతీతమైన ఆ సందేశం ఏమైంది?ఆ శాంతి సందేశం ను మర్చిందెప్పుడో మన దేశం!గాంధీని చంపిన గోడ్సే ను హీరో అనే పాలకులు వచ్చారు. స్వాతంత్ర ఉద్యమంలో పాత్రే లేని, ఎలాంటి త్యాగాల చరిత్ర లేని వారు ఇప్పుడు శాంతి యుతంగా స్వాతంత్ర్యము కోసం పోరాడిన గాంధీ కన్నా గొప్పోడు గాడ్సే అంటున్నారు.



ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్,
విశ్లేషకులు
9951865223

మనుషుల మధ్యన కులం, మతం అంటూ తమ రాజకీయ ఆధిపత్యం కోసం చీటికి, మాటికీ హిందూ, ముస్లిం, సిక్కు, ఈసాయి అంటూ రాజకీయాలు చేసే లాంటి వారు అధికారం లో ఉండడం గాంధీ ఆత్మ ఘోషించే పరిస్థితి ఉందంటే అతిషయోక్తి కాదు.రాజకీయాల కోసం, అధికారం కోసం ఎన్ని అబద్దాలో, ఎన్ని నిర్భంధాలో, ఎన్ని అమానవీయ చర్యలో.. ఒక సామాజికవర్గం టార్గెట్ గా రాజకీయాలు ఒక సామాజిక వర్గంను అయితే ఓర్వలేకుండానే చేస్తున్నారు. ఒక వైపు బాలీవుడ్ లో హీరో సల్మాన్ ఖాన్ లాంటి వారి ఇంటిలో, ఇంకా చాలా చోట్ల గణపతి విగ్రహాలను పెట్టి పూజలు, ఊరేగింపులు చేస్తారు. దేశంలో ఏ గల్లీలో గణపతి విగ్రహం పెట్టిన అందరితో పాటు చందాలు ఇచ్చే, కలిసి, మొహర్రం పండుగలు చేసుకునే హిందూ, ముస్లింలు ఉన్న దేశంలో ఊహించని దారుణాలు జరుగుతున్నాయి. ఢిల్లీలో గత ఏడాది గణేసుడి విగ్రహం వద్ద అరటి పండు తీసుకుని (ప్రసాదం) తిన్నాడని, ఒక స్తంబానికి కట్టేసి ఇసార్ అనే మతి స్థిమితం లేని ముస్లిం యువకుడిని కొట్టి జనాలు చంపేశారు. అతనికి నలుగురు సోదరిలు ఉన్నారు. ఆ కుటుంబం వేదన ఇంతా, అంతా కాదు.అమానవీయ మైన ఈ సంఘటన కు పాల్పడిన వారు మనుషులేనా? అనే అనుమానం కలుగు తుంది. అసలు సభ్య సమాజం ఉందా? నిజానికి ఇసార్ ఆ ప్రాంత ప్రజలకు సుపరిచితుడు, అతను దొంగ కాదని అందరికి, తెలుసు, ఎందుకంటే అక్కడ ఎవరూ ఏ పని చెప్పినా చిన్న చిన్న పనులు చేసి పెట్టే, అందరికి తలలో నాలుకలో మెదిలే మనిషి ఇసార్. అతనిపై అరటి పండు దొంగిలించాడని, ఆరోపణ చేస్తూ అక్కడ ఒక స్తంబానికి కట్టి, కొట్టి చంపేయడాన్ని ఏమనాలి? కేవలం ఒక సామాజిక వర్గం కు చెందిన వాడు అని అతన్ని చంపేశారని ఇసార్ కుటుంబం వాపోయిన పరిస్థితి చూసాము.

**ముస్లిం అనుకుని బ్రాహ్మణ యువకుడిని చంపారట..**

ఇటీవల ఒక బ్రాహ్మణ యువకుడిని గోవు దొంగిలించాడని హర్యానాలో కాల్చి చంపి, ముస్లిం అనుకున్నమంటారు. ఎందుకు? ఆ సామాజిక వర్గం మీద కక్ష? ఇలాంటి అనుమానం, గో మాంసం తిన్నాడని ఒక పశ్చిమ బెంగాల్ కు చెందిన వలస కూలిని, కొట్టి చంపుతారు. మరోవైపు దళితులు, ఆదివాసీల మీద దాడులు, అత్యాచారాలు గడచిన పదిన్నర ఏండ్లలో ఎలా పెరిగి పోయాయో చూస్తున్నాము. ఛత్తిస్ గడ్ లో గోమాంసం తిన్నారని, అనుమానంతో ఇద్దరు ఆదివాసీలను కొట్టి చంపారు. పాఠశాలల్లో హిందూ, ముస్లిమ్స్ అంటూ పసిహృదయాలను విడదీసే విధంగా కొందరు ఉపాధ్యాయుల చర్యలు,ఒక రాజకీయ పార్టీ నేతల విద్వేషాలు రెచ్చగొట్టే ఉపన్యాసాలు, అడుగడుగునా ఒక వర్గం ప్రజలను అవమానాలకు గురి చేయడం,కేంద్ర మంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి గోలి మారో సాలోంకు అంటాడు. మైనారిటీలను ఆర్థికంగా ఇండ్లమీద, వ్యాపార సముదాయల మీద బుల్డోజర్లు నడిపి దెబ్బ తీయడం, నిలువ నీడ లేకుండా చేయడం, గత పార్లమెంట్ లోనూ తోటి ఎంపీ అని కూడా చూడకుండా విద్వేషంతో అధికార ఎంపీ మాట్లాడడం, మధ్యప్రదేశ్ లాంటి బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రంలో ఒక ఆదివాసీ యువకుడి మీద బీజేపీ కార్యకర్త మూత్రం పోసిన సంఘటన, 12 ఏండ్ల దళిత విద్యార్థిని మీద అత్యాచారం జరుగుతుంది. 8 కిలోమీటర్లు ఆమె నడుస్తూ జనాన్ని తనని ఆదుకోవాలని రోదిస్తూ వేడుకుంటుంది, అయినా ఆమెకు సహాయం చేసే వారు ఉండరు, ఇలాంటి అమానవీయ సంఘటన లు, మనుషులను చూసి మహాత్ముడి ఆత్మ ఎంత ఘోషించి ఉంటుంది ఊహించారా?

మణిపూర్ లో ఇద్దరు యువతుల ను నగ్నంగా ఊరేంగిచి, అత్యాచారం చేస్తారు. అందులో ఒక సైనికుడి భార్య కూడ ఉంటుంది. 17 నెలలు గా రెండు వర్గాల ప్రజల మధ్యన రగులుతున్న హింస హత్యలు, విధ్వంసాలు, దాడులు,ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించిన పరమ క్రూర సంఘటన పై స్పందన పాలకుల్లో ఉండదు.ఇద్దరు విద్యార్థుల ను కిడ్నాప్ చేసి చంపేస్తారు. అయినా దేశం పీఎం ఎన్నికల ప్రచారానికి వెలుతారు. విదేశాలకు, వెళ్లి వస్తారు, కాని ఇప్పటి దాకా ఒక్కసారి కూడా మణిపూర్ కు వెల్లరు, ఒక కేంద్ర మంత్రి కొడుకు వాహనంతో దేశానికీ ఇంత బువ్వ పెడుతున్న నలుగురు రైతులను, ఒక జర్నలిస్టును ఢీకొట్టి, తొక్కి చంపేస్తాడు, అయినా పీఎం ఏమి మాట్లాడరు. ఇలా ఎన్నో అమానవీయ సంఘటనలు, ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని, ధరలు తగ్గిస్తామని, అసమానతలు దూరం చేస్తామని అధికారంలోకి వస్తారు. ఒక్క హామీనెరవేరదు, నిరుద్యోగం,ధరలు పెరిగి జనం ఆగం అవుతున్నారు. అసమానతలు పెరిగిపోయాయి. దేశం మీద 200 లక్షల కోట్లకు పైగా అప్పులు ఉన్నాయి.ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ పెరిగింది. కొట్లాది మంది ప్రభుత్వ, ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు కోల్పోయి రోడ్ల మీదికి వచ్చిన పరిస్థితి ఉంది.ప్రజాస్వామ్యం కు తల్లి లాంటి ది భారతదేశం అంటూనే, అధికారం అనే తండ్రి పాత్రలో ఉన్నవారు తమ ఆధిపత్యం కోసం మొత్తంగా





రాజ్యాంగం, ప్రజాస్వామ్యం ఇచ్చిన హక్కులను అణిచి వేసే పరిస్థితి దేశం, ప్రపంచం చూస్తున్నది.ప్రస్తుతం మొత్తంగా చూస్తే నిజం చెప్పే వారికి,గాంధేయ వాదం కు,సత్యం కు విలువ లేని పరిస్థితి ఉన్నది. అబద్దం రాజ్యం ఏలుతున్నది, అని చెప్పక తప్పదు. మహాత్మా మీ బాట, మాట అంటేనే గౌరవం లేని పాలకులకు బుద్ది చెప్పాల్సిన సమయం ఆసన్నం అయింది! బుద్ది జీవుల్లారా! కదలండి!శాంతి, సౌభ్రతుత్వం కోసం కృషి చేద్దాం! కుల, మతాలకు అతీతంగా స్వచ్ఛమైన హృదయం,లక్ష్యం తో కదులుతూ, కదిలిస్తూ వెళ్లాల్సిన సమయం వచ్చేసింది.ఆజ్ నహీతో ఫిర్ కభీ నహీ!మరో సారి గాంధీ మహాత్ముడు,అయినా భగత్ సింగ్,అయినా,మనం పిలిచినా రారు!అది అసాధ్యం! అందుకే మనమే వారి స్పూర్తితో కదలాలి. అబద్దంను ఓడించాలి. అందుకు నడుము బిగించాలి.





**తిరుపతి లడ్డుతోనూ రాజకీయం**

తిరుపతి, తిరుమల దేవస్థానం లడ్డు మీద కూడ రాజకీయం చేయడానికి పూనుకున్న వారిని ఏమంటాం! సుప్రీం కోర్ట్ సైతం అక్కడి ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడును లడ్డులో కల్తీ మీద విచారణ పూర్తి కాక ముందే ఎలా స్టేట్మెంట్ ఇస్తారని, ఒక భాధ్యత గల పదవిలో ఉండి ఇలాంటి వి తగదు అని పేర్కొనడం జరిగింది. దేవుని మధ్యలో రాజకీయాలు వద్దు అని హితవు పలికింది. 2017- 18 లో బీఫ్ తింటే తప్పు ఏందీ అని మాట్లాడిన ప్రస్తుత ఏపీ సీఎం పవన్ కళ్యాణ్ అలాగే తయారు అయ్యాడు.గాంధీ మీ సందేశము మర్చిందెప్పుడో ఈ దేశము అనే బల్ల కిష్టస్వామి రాసిన పాట గుర్తుకు వస్తుంది. ఇక బీజేపీ గురించి చెప్పనక్కర లేదు. వారికి ఎప్పుడు హిందూ, ముస్లిం టాపిక్ లైవ్ లో ఉండాలని ఒక టూల్ కిట్ పట్టుకుని తిరుగుతూనే ఉంటారు. బహిరంగంగా మాజీ కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ ఒక సామాజిక వర్గం ను పట్టుకుని గోలి మారో సాలోంకు అని స్టేట్మెంట్ ఇస్తాడు!లడ్డు లో కల్తీ నిర్ధారనే కాలేదు. కోట్ల మంది భక్తుల మనోభావాలకు సంబందించిన విషయం అని తెలిసి కూడ ఒకరిని దెబ్బ తీసి, తామేదో గొప్పవాళ్ళం అని చెప్పుకోడానికి ఏపీ సీఎం చంద్రబాబు పూనుకొన్నట్లు ఉంది పరిస్థితి. గాంధీ పుట్టిన దేశం ఇదేనా.. అబద్దాల తో ఏమి సాధించలేరు. భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా వ్యవహారం సరికాదు.

జనంసాక్షి

**ఈశ్వర్ అల్లా తోరే నామ్**

ఈశ్వర్ అల్లా తోరె నామ్ సబ్కో సమ్మతి దో భగవాన్ అన్న గాంధీజీ మాటలు గుర్తు చేసుకోండి. పాలకులరా.. ఒక ఆడబిడ్డ సురక్షితంగా అర్ధరాత్రి కూడ ఒంటరిగా ఇంటికి చేరినపుడే దేశానికీ అసలు, సిసలు అయిన స్వాతంత్ర్యం వచ్చి నట్లు అని గాంధీజీ చెప్పిన మాటలు గుర్తు పెట్టుకోండి. గాడ్సే వారసులకు బుద్ది చెప్పే సమయం ఆసన్నం అయ్యింది. ఆవాజ్ దో హిందూ, ముస్లిం, సిక్, ఈసాయి ఏక్ హై.. తూ హిందూ బనేగాన,ముసల్మాన్ బనేగా, ఇన్సాన్కి ఔలాద్ హై, ఇన్సాన్ బనేగా.. పెహ్లే ఇన్సాన్ బనో. విద్వేషం వీడి, ప్రేమించడం నేర్చుకో. పర మతం, కులం లను ద్వేషించడం మాని గౌరవించడం నేర్చుకోండి. మనుషులు అంతా ఒక్కటే.

# నాడు నాశనం - నేడు వినాశనం

రాజకీయాలు క్రూరంగా ఉంటాయని తెలుసు. కానీ, నీచంగా, ఉచ్చనీచాలు మరిచి మరీ రాజకీయాలు చేయవచ్చని బీఆర్ఎస్ నాయకులు హరీష్ రావు, కేటీఆర్ రుజువు చేస్తున్నారు. చేసిన పాపాలన్నీ చేసి ఇప్పుడు తగుదునమ్మా అని తగువులాట పెడుతున్నారు. ప్రజల బలహీనతలను ఆసరాగా చేసుకుని భవిష్యత్ ను బలి పెట్టడానికి ఈ ఇద్దరు నేతలు కంకణం కట్టుకున్నారు. హైదరాబాద్ ఈ రోజు చిన్నపాటి వర్షానికే నీట మునిగి అల్లాడి పోతుందంటే దానికి కారణం మాజీ మున్సిపల్ మంత్రి కేటీఆర్ నిర్వాకం కాదా! నాలాలు లేవు, చెరువులు లేవు, కుంటలు లేవు అన్నీ కబ్జా చేయించిన ఘనుడు కేటీఆర్. శివ బాలకృష్ణ లాంటి తిమింగలాలు హెచ్ఎండీఏలో తయారు చేసి... అడ్డగోలు అనుమతులు ఇచ్చి వందల కోట్లు దోచి ప్రజల జీవితాలను సర్వ నాశనం చేసిన చరిత్ర కేటీఆర్ది. 111 జీవోలో విచ్చల విడిగా ఫాంహౌస్ లు వెలిసింది కేటీఆర్ హయాంలో. హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్ లో అడ్డగోలుగా విలాసవంతమైన భవనాలు వెలిసింది కేటీఆర్ హయాంలో. స్వయంగా కేటీఆర్ కూడా నాలాపై ఫాంహౌస్ నిర్మించుకున్న జీవిస్తున్న విషయం తెలిసిందే. 2020లో ఇదే కేటీఆర్ అసెంబ్లీ సాక్షి గా ఏం మాట్లాడాడు. మూసీ ఆక్రమణలకు గురైందని... 10 వేల అక్రమ నిర్మాణాలు ఉన్నాయని... ఏ ప్రభుత్వం కూడా ఇప్పటి వరకు మార్కింగ్ చేసిన పాపాన పోలేదని... తాము ఇప్పుడు మెజర్ చేస్తున్నామని చెప్పాడు. నాడు ముఖ్యమంత్రిగా కేసీఆర్ అక్రమ నిర్మాణాలపై ఏం మాట్లాడాడు. వాటన్నింటినీ కూల్చి వేయాల్సిందే అన్నాడు. మీడియా కూడా సహకరించాలని... అక్రమ నిర్మాణాల కూల్చివేతల ద్వారా ప్రభుత్వం మంచి పని చేస్తోందని మీడియా చూపించాలన్నాడు. మరి ఈ రోజు ఏ విజ్ఞత ఏమైంది. ప్రతిపక్షంలోకి రాగానే నాలుక ఎందుకు మడత పడింది. నాడు కరెక్ట్ అనుకున్నది నేడు కేటీఆర్ అండ్ కోకు తప్పుగా ఎందుకు కనిపిస్తోంది. అదే కేటీఆర్ బడా రియాల్టర్ల వద్ద కమీషన్లు దండుకుని, అదనపు ఫ్లోర్లకు అనుమతులు ఇచ్చి... ఆ ఫ్లోర్లు తన బినామీల పేర్లతో రాయించుకున్నది నిజం. హెచ్ఎండీలో 60 ఫీట్ల రోడ్డు ఉంటే ఇన్ని అంతస్తులు, 80 ఫీట్ల రోడ్డు ఉంటే ఇన్ని అంతస్తులు, 100 ఫీట్ల రోడ్డు ఉంటే ఇన్ని అంతస్తులకు అనుమతి ఇవ్వాలని కొన్ని నిబంధనలు ఉన్నాయి. కేటీఆర్ హయాంలో అవన్నీ తుంగలో తొక్కేశారు. 60 ఫీట్ల రోడ్డు ఉన్న దగ్గర తన వాళ్లు ఎవరైనా వెంచర్





వేస్తుంటే... తాత్కాలికంగా ఆ రోడ్డును 100 ఫీట్లకు మార్చుతున్నట్టు ఒక జీవో ఇవ్వడం... అది చూపించి అదనపు ఫ్లోర్లకు పర్మిషన్ తెచ్చుకోవడం... పర్మిషన్ రాగానే ఈ జీవోను విత్ డ్రా చేసుకోవడం లాంటి దుర్మార్గమైన పనలు చేశారు. కొన్ని ఫ్లై ఓవర్లు కట్టి ప్రజల కళ్లకు గంతలు కట్టి మిగతా కబ్జాలకు పాల్పడ్డారు. హైదరాబాద్ అద్భుతంగా అభివృద్ధి జరుగుతోందని సోషల్ మీడియాలో డబ్బా కొట్టారు. మల్లన్న సాగర్ లో ఏటిగడ్డ కిష్టాపూర్ ప్రజలపై లాఠీ ఛార్జీలు చేసి... రక్తాలు కారేలా తలలు పగలగొట్టిన నాడు కన్నీళ్లు రాని హరీష్ ఇప్పుడు దొంగ ఏడుపులు ఏడుస్తున్నాడు. మల్లన్న సాగర్ లో నిర్వాసితుల్లో ఒక వ్యక్తి నిస్సహాయంగా తన చితిని తానే పేర్చుకుని... తానే కొరివి పెట్టుకుని ఆత్మహత్య చేసుకుంటే ఆ సంఘటనను కూడా బయటకు రాకుండా రాక్షసంగా వ్యవహరించాడు హరీష్ రావు. ఆ నాడు రాతి గుండెతో వ్యవహరించిన హరీష్ రావు ఇప్పుడు సున్నిత మనస్కుడిలా నటిస్తున్నాడు. ఐనా, మూసీలో ఇంత వరకు ఎవరినీ బలవంతంగా తరలించింది లేదు. 80 కుటుంబాల వరకు స్వచ్ఛందంగా వెళతామంటే... వారికి ప్రభుత్వం డబుల్ ఇళ్లు ఇచ్చి అన్నీ ఏర్పాట్లు చేసి పంపించింది. ఇప్పుడు జరుగుతున్నది కేవలం మార్కింగ్ మాత్రమే. ఆ తర్వాత నిర్వాసితులను ఒప్పించి, మెప్పించి పంపాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇంతలోనే పెయిడ్ ఉద్యమాలకు బీఆర్ఎస్ తెర లేపింది. తెర వెనుక జరుగుతోన్న తతంగాలు దారుణంగా ఉన్నాయి. రియల్ ఎస్టేట్ మాఫియా వెన్నుదన్నులతో దొంగ ఉద్యమాలు మొదలయ్యాయి. ఈ పరిస్థితుల్లో హైదరాబాద్ వాసులు ఆలోచన చేసుకోవాలి. నగరం భవిష్యత్ ఇప్పుడు ప్రజల చేతుల్లోనే ఉంది. బీఆర్ఎస్ రాక్షస క్రీడకు బలి కావడమా... ప్రజా ప్రభుత్వం చేపట్టే మంచి కార్యానికి సహకరించి భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, పరిశుభ్రమైన, అత్యున్నత జీవన ప్రమాణాలతో కూడిన నగరాన్ని అందివ్వడమా... ప్రజలు ఆలోచన చేసుకోవాలి.

ఇట్లు
హైదరాబాద్ వాసి

## మహాత్మ మళ్ళీ పుట్టు

నీవు ప్రతిపాదించిన
అహింస లో ఆ తొలిగి
హింసనే రాజ్యంఏలుతుంది
ఒంటరిగా అర్ధరాత్రి స్వేచ్ఛగా
తిరుగుట నీ కళ్ళద్దాలను
చూడు పట్టపగలే తిరుగని
స్థితి సత్యం సత్యాగ్రహమే
నీ ఆయుధాలు
నీవు కలలు కన్న గ్రామ
స్వరాజ్యం తూట్లు పడింది
గాంధీ రాజ్యం లో స్వచ్ఛమైన
పాడలి బ్రాంతి
బార్లు,బీర్లు బ్రాండ్లు అయి
అందుబాటులోకి లేదు
కొరత బ్రాందీకి
సర్వోదయం బడా పారిశ్రామిక
వేత్తలు తేజోదయంగా మరి
కుటీర పరిశ్రమలు కుంటుపడే
నెట్టు ఇంటర్నెట్ లో కాలక్షేపాలు
అంతకరణ శుద్ధి లేదు
ఆత్మీయద్రోహాలు ఎక్కువ
అయ్యాయి
అవినీతి రాకెట్ ల దుసకపోతే
నీతి నెలబారింది
సూర్యుడు అస్తమించిన
సామ్రాజ్యాన్ని శాంతియుతంగా
జయించి వలస వాదం
అంటరాని తనం
జాతి వివక్ష పై రణం
చేసి ప్రపంచ నాయకూడవు
అయ్యావు
నిజంగా నీవు మహాత్ముడివే
మళ్ళీ మళ్ళీ పుట్టు
నా దేశాన్ని రక్షించు
11 వ అవాతారం గా
ఈ భువి పై ఇటువంటి
వ్యక్తి నడియడదా అనే
ఐన్స్టీన్ సందేహం
నివృత్తి చేయ

వైద్య.శేషారావు
లెక్చరర్ ఇన్ సీవీక్స్
జి.జె.సి దోమకొండ
9440408080

జనంసాక్షి

# ముస్లిం మైనారిటీల సర్వతోముఖాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది

- అన్యాక్రాంతమైన వక్ఫ్ బోర్డు భూములను గుర్తించి వాటి పరిరక్షణకు కృషి
- హైదరాబాద్లో ఇస్లామిక్ సెంటర్తో పాటు, జిల్లాల నుంచి వచ్చే ముస్లిం విద్యార్థులకు హాస్టల్ నిర్మిస్తాం
- మైనారిటీ గురుకులాల్లో విద్యార్థులను పెంచేలా ముస్లిం పెద్దలు, నాయకులు చొరవ తీసుకోవాలి
- కరీంనగర్ జిల్లాలో ముస్లిం మైనారిటీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా
- మైనారిటీ సంక్షేమ శాఖ ఉన్నతాధికారులతో మంత్రి పొన్నం ఉన్నతస్థాయి సమీక్ష



**హైదరాబాద్, అక్టోబర్ 01 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ముస్లిం మైనారిటీల సర్వతో ముఖాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందని రాష్ట్ర బీసీ సంక్షేమం రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మంగళవారం హైదరాబాద్లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో మైనార్టీ సంక్షేమ శాఖ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్, మైనారిటీ సంక్షేమ శాఖల ఉన్నతాధికారులతో.. కరీంనగర్ ముస్లిం జేఏసీ నేతలతో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాలో నెలకొన్న పెండింగ్లో ఉన్న మైనారిటీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. చింతకుంట లో నిర్మిస్తున్న మైనారిటీ కమ్యూనిటీ హాల్ పూర్తిస్థాయి నిర్మాణానికి చొరవ తీసుకోవాలని, మైనారిటీ స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయాలని, అంజుమనే తరఖి ఉర్దూ, అంజుమనే ఇస్లామియా కాంప్లెక్స్, మదీనా కాంప్లెక్స్, అబ్దుల్ వహాబ్ ట్రస్ట్ బిల్డింగ్ లలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని, కరీంనగర్ జిల్లాలో అన్యాక్రాంతమైన వక్ఫ్ బోర్డు భూములను, ఈద్గా, ఖబ్రస్థాన్ భూములను గుర్తించి, రెవెన్యూ, వక్ఫ్ బోర్డు అధికారుల సమిష్టిగా వాటిని ప్రభుత్వ పరంగా పరిరక్షించే ప్రక్రియను ముందుకు తీసుకెళ్లాలని, పెండింగ్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని ముస్లిం జేఏసీ నేతలు కోరగా సానుకూలంగా స్పందించిన మంత్రి పొన్నం ప్రభాకర్, జేఏసీ నేతల విజ్ఞప్తి మేరకు సచివాలయంలో మైనారిటీ సంక్షేమ శాఖ ఉన్నత అధికారులతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించి వీటన్నింటినీ పరితగతిన పరిష్కారం చేయాలని సంబంధిత శాఖ ఉన్నతాధికారులను మంత్రి పొన్నం ఆదేశించారు. మంత్రి పొన్నం మాట్లాడుతూ హైదరాబాద్లో ఇస్లామిక్ సెంటర్కు భూమికే టైంపులు జరగగా అందులో ఎలాంటి నిర్మాణాలు జరగకుండా ఉన్నచో నిర్మాణాలు పూర్తయ్యే విధంగా కృషి చేస్తామని వివిధ జిల్లాల నుంచి రాజధాని నగరానికి వచ్చి పోటీ పరీక్షల కోసం సన్నద్ధమయ్యే ముస్లిం విద్యార్థులకు వెసులుబాటు కల్పించే విధంగా ప్రత్యేక ఆడ, మగ హాస్టలను వేరువేరుగా ఆధునిక వసతులతో ఏర్పాటు చేస్తామని చెప్పారు. విదేశీ విద్య కోసం మైనారిటీ ఓవర్సీస్ స్కాలర్షిప్ అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. షాదీ ముబారక్ చెక్కులను పెండింగ్లో ఉంచకుండా ఎప్పటికప్పుడు నిరంతర ప్రక్రియగా అందజేస్తున్నామని తెలిపారు. మైనారిటీ గురుకులాల్లో ముస్లిం విద్యార్థుల సంఖ్య తగ్గిపోకుండా మైనారిటీ గురుకులాల్లో ముస్లిం విద్యార్థులను చేర్పించే విధంగా ముస్లిం మత పెద్దలు నాయకులు సమిష్టిగా కలిసి మైనార్టీ గురుకులాలను బలోపేతం చేసే విధంగా చొరవ తీసుకోవాలని మంత్రి కోరారు. ఉన్నత స్థాయి ప్రమాణాలతో కూడిన విద్యను కార్పొరేట్ స్థాయిలో ముస్లిం విద్యార్థులకు అందిస్తున్నామని ఎందుకోసం ప్రత్యేక బడ్జెట్ను కేటాయించినట్లు చెప్పారు దేశంలో ఎక్కడా లేనివిధంగా మైనారిటీ గురుకులాలు తెలంగాణలో ఉన్నాయని 84% ఎస్ఎస్సి లో ఉత్తీర్ణత శాతం రావడం సంతోషకరమని 20 మంది విద్యార్థులు మైనారిటీ గురుకులాలకు సంబంధించి నీటిలో ఉత్తీర్ణత సాధించడం గమనార్హం అన్నారు. ఉర్దూ మీడియంలో ఎస్సీ ఎస్టీ పోస్టులను డి రిసర్వ్ చేసేందుకు విద్యాశాఖ మైనారిటీ సంక్షేమ శాఖ అధికారులతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించి నిర్ణయం తీసుకుంటామన్నారు. మస్జిదులలో పనిచేస్తున్న ఇమామ్, మౌజన్లకు సకాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పెండింగ్లో లేకుండా జీతాలను ఎప్పటికప్పుడు అందజేస్తున్నట్లు ఇది కాంగ్రెస్ ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ మాట్లాడుతూ మొన్న నిర్వహించిన డీఎస్సీ లో ఉర్దూ మీడియం పోస్టులు చాలా తక్కువగా భర్తీ చేసినట్లు తమ దృష్టికి వచ్చిందని ఉర్దూ మీడియం స్కూల్ లను బలోపేతం చేయాలనే సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని ఉర్దూ మీడియం పోస్టులను వచ్చే డీఎస్సీలోనైనా ఎక్కువ శాతం భర్తీ చేసే విధంగా ప్రణాళిక రూపుదిద్దాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. ఉర్దూ మీడియం పోస్టులు తక్కువగా భర్తీ చేయడంతో విద్యార్థులు నష్టపోయే ప్రమాదం ఉందని, తద్వారా ఉర్దూ మీడియం స్కూల్ లపై భరోసా లేకుండా పోయే ప్రమాదం ఉంటుందన్నారు. దీనిపై తాను ముఖ్యమంత్రితో మాట్లాడతారని చెప్పారు. సమావేశంలో పాల్గొన్న ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ , వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్ల, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ , ఒబేతుల్ల కొత్వాల్ ,ఉర్దూ అకాడమి అధ్యక్షులు ఖుశ్రు పాషా, మైనారిటీ తౌఫిక్ ఇక్బాల్,వక్ఫ్ బోర్డు సీఈవో అసధుల్ల,మైనారిటీ కమిషనర్ యస్విన్ భాష,మైనారిటీ కార్పొరేషన్ ఎండీ క్రాంతి వెస్లీ , సిద్దిపేట , కరీంనగర్ జిల్లా మైనారిటీ అధికారులు, కరీంనగర్ ముస్లిం జేఏసీ నేతలు అబూబకర్ ఖాలీద్, ఫసియుద్దీన్ నవాబ్, మజర్ మొహియుద్దీన్ సాజిద్ పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం






- బీఆర్ఎస్‌వి విలువలు లేని రాజకీయాలు
- అర్హులందరికీ ఇందిరమ్మ గృహాలు, డిజిటల్ రేషన్ కార్డులు అందజేస్తాం
- విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**కేశంపేట్, అక్టోబర్ 1 (జనంసాక్షి):**
రాష్ట్రంలో ఉన్న అణగారిన వర్గాల ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. మండల పరిధిలోని లింగం ధన గ్రామంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధితో పాటు ప్రజల సంక్షేమం కోసం అనేక ప్రణాళికలు సిద్ధం చేయడం జరుగుతుందన్నారు. మహిళల కోసం ఫ్రీ బస్సు సౌకర్యాన్ని అందజేయడంతో పాటు గృహజ్యోతి పథకంలో 200 యూనిట్ల ఉచిత విద్యుత్తును అందజేస్తున్నామన్నారు. నియోజకవర్గంలో ఉన్న 70 శాతం కుటుంబాలకు ఉచిత విద్యుత్ పథకం అమలవుతుందన్నారు. పేద మహిళల కోసం 500 రూపాయలకే సిలిండర్లు అందజేస్తున్నామన్నారు. గతంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిందని విమర్శించారు. పదేళ్ల కాలంలో అన్ని రంగాలు విధ్వంసానికి గురయ్యాయన్నారు. రుణమాఫీ విషయంలో ప్రతిపక్ష బీఆర్ఎస్ సోషల్ మీడియా వేదికగా తప్పుడు ప్రచారాలు చేస్తుందని మండిపడ్డారు. బీఆర్ఎస్‌వి విలువల లేని రాజకీయాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్వర్గీయ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి హయాంలో రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు అందజేయడం జరిగిందని గుర్తు చేశారు. త్వరలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో అర్హులను గుర్తించి ఇందిరమ్మ గృహాలను అందజేయడం జరుగుతుందని అన్నారు. అర్హులకు డిజిటల్ రేషన్ కార్డులతో పాటు రేషన్ షాపుల్లో నాణ్యమైన సన్నబియ్యాన్ని అందజేస్తామని తెలిపారు. అనంతరం తొమ్మిది రేకుల గ్రామంలోని శివాలయంలో శ్రీ కిషన్ ప్రభు ధర్మ ప్రచార సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆరాధన కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రతి ఒక్కరూ దైవ చింతన కలిగి ఉండాలని అన్నారు. శివాలయ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గీతా ప్రచార సమితి నాలుగు జిల్లాల అధ్యక్షురాలిగా కేశంపేట్ గ్రామానికి చెందిన జూలపల్లి అనసూయమ్మ ఎన్నికవ్వడంతో ఎమ్మెల్యే ఆమెను అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటిసి తాండ్ర విశాలా శ్రావణ్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పట్లూరి జగదీశ్వర్, మండల పార్టీ అధ్యక్షుడు గూడ వీరేష్, నాయకులు కరుణాకర్ రెడ్డి, పల్లె ఆనంద్, సురేష్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, గిరి యాదవ్, రామ్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, కోడూరు రాములు, రావుల పెంటయ్య, కృష్ణ యాదవ్, రమేష్, పర్వతాలు, శ్రీనివాస్ యాదవ్, హరీశ్వర్ రెడ్డి, దర్శన్, పల్లాటి కృష్ణయ్య, నాగేశ్వర్, ముత్యాలు, వెంకట్ రెడ్డి, ఆనంద రెడ్డి, నరేందర్ రెడ్డి, నరసింహ, అఖిల్, రామకృష్ణ, కిషన్ ప్రభు గీతా ప్రచార సమితి సభ్యులు పాల్గొన్నారు.

# స్త్రీ నిధితో మహిళలకు ఆర్థిక భరోసా

**4 కోట్ల 53 లక్షల స్త్రీ నిధి రుణాల లక్ష్యం**

**డీఆర్డీవో చిన్న ఓబులేష్**



**తెల్కపల్లి అక్టోబర్ 1 (జనంసాక్షి):**
మహిళలు ప్రభుత్వం కల్పిస్తున్న అనేక రుణాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని నాగర్ కర్నూల్ జిల్లా డీఆర్డీవో చిన్న ఓబులేష్ తెలిపారు. వివరాల్లోకి వెళ్తే మండల పరిధిలోని వట్టిపల్లి గ్రామంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ - మండల స్త్రీ నిధి ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా ఇందిరా మహిళా శక్తి పథకం కింద గ్రామానికి చెందిన జ్యోతి మహిళా సంఘం సభ్యురాలు నీలం లలిత వెంకటేష్ యాదవ్ కు 2 లక్షల 50 వేల రూపాయలతో మంజూరు అయిన రిషి కోడి పిల్లల పెంపక కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం అనేక పథకాలను, రుణాలను మంజూరు చేస్తుంద న్నారు. ఇందులో భాగంగానే ప్రభుత్వం మీసేవ, ఈవెంట్ మేనేజ్మెంట్, సోలార్ యూనిట్, కస్టమర్ హైరింగ్ సెంటర్, మిల్క్ పార్లర్, పౌల్ట్రీ కోళ్ల పెంపకం, మదర్ యూనిట్, ప్లాస్టిక్ వేస్టేజ్ సెంటర్ లాంటి 14 పథకాలు ఉన్నాయన్నారు. ఈ పథకాలను సద్వినియోగం చేసుకుని వారితో పాటు తోటి గ్రామస్థులకు ఉపాధి కల్పించాలన్నారు. అదేవిధంగా ప్రతీ మహిళా వ్యాపారంలో రాణించేందుకు మెలకువలు తెలుసుకోవాలని సూచించారు. మండల వ్యాప్తంగా 603 మహిళా సంఘాలు ఉండగా, నాలుగు కోట్ల యాభై మూడు లక్షల రూపాయలను రుణాలుగా ఇవ్వాలని టార్గెట్ పెట్టామన్నారు. ఇందులో భాగంగా ఇప్పటికే 212 మహిళా సంఘాల సభ్యురాళ్లకు రెండు కోట్ల ముప్పై లక్షల రూపాయలను మంజూరు చేసినట్లు ఆయన వెల్లడించారు. కార్యక్రమంలో అడిషనల్ డీఆర్డీవో లక్ష్మీనారాయణ, స్త్రీనిధి ఆర్ఎం మహేంద్ర కుమార్, డీపీఎం వెంకటేష్, అరుణా దేవి, బ్యాంకు లింకేజ్ నిరంజన్, ఏపీఎం, గ్రామ సంఘం సభ్యులు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గుప్పెడంత గుండెకు కామినేని రక్షణ

- ప్రపంచ గుండె దినోత్సవం సందర్భంగా ప్రత్యేక ప్యాకేజి
- రూ. 999కే గుండె వైద్య పరీక్షలు, వైద్యుల కన్సల్టేషన్
- ప్యాకేజి ఆవిష్కరించిన డాక్టర్ ఎంఆర్ఎం బాబు



**ఎల్బీనగర్, అక్టోబర్ 1(జనం సాక్షి)**
గుప్పెడంత గుండెను కాపాడుకోవడం ప్రతి ఒక్కరికీ చాలా ముఖ్యమని, అందుకే ఎప్పటికప్పుడు తగిన వైద్య పరీక్షలు చేయించుకుంటూ దాన్ని జాగ్రత్తగా చూసుకోవాలని ఎల్బీనగర్ కామనేని ఆస్పత్రి కార్డియాలజీ విభాగాధిపతి, కన్సల్టెంట్ కార్డియాలజిస్టు డాక్టర్ ఎంఆర్ఎం బాబు అన్నారు. సెప్టెంబర్ 29న ప్రపంచ గుండె దినోత్సవం సందర్భంగా కామినేని ఆస్పత్రిలో సెప్టెంబర్ 30 నుంచి అక్టోబర్ 5వ తేదీ వరకు అమల్లో ఉండేలా ఒక ప్రత్యేక గుండె పరీక్షల ప్యాకేజిని ఆయన ఆవిష్కరించారు. దాంతోపాటు ఎల్బీనగర్‌లోని కామినేని ఆస్పత్రి ప్రాంగణంలో ఆరు నిమిషాల సైక్లింగ్ యాక్టివిటీని కూడా ఆయన ప్రారంభించారు. గుండె ఎంత ఆరోగ్యంగా ఉందో తెలుసుకోవడంతో పాటు, దాన్ని కాపాడుకోవడానికి ఇది ఉపయోగపడుతుందని తెలిపారు. సాధారణంగా రూ. 2,210 విలువ చేసే గుండె పరీక్షలను రూ.999కే అందిస్తున్నట్లు ఈ సందర్భంగా చెప్పారు. అందులో భాగంగా ఈసీజీ, 2డి ఎకో వైద్యపరీక్షలతో పాటు కార్డియాలజిస్టు కన్సల్టేషన్ కూడా అందిస్తారు. ఒకవేళ అవసరం అనుకుంటే, కేవలం రూ.5000 తోనే కరోనరీ యాంజియోగ్రామ్ పరీక్ష కూడా చేస్తారు. వైద్యుల సలహా మేరకు ఇతర వైద్య పరీక్షలన్నింటిపైనా 20% రాయితీ అందిస్తారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్టు డాక్టర్ సాగర్ భుయార్, సీనియర్ కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్టు డాక్టర్ ఎ. రవికాంత్, తదితరులు పాల్గొన్నారు.

# ఫ్యామిలీ డిజిటల్ కార్డుల ప్రయోగాత్మక సర్వేను పక్కాగా జరిపించాలి

## కలెక్టర్‌తో మంత్రి పొంగులేటి, సీఎస్ శాంతికుమారి సమీక్ష



**సంగారెడ్డిప్రతినిధి, అక్టోబర్ 1(జనంసాక్షి)**
రాష్ట్రంలో ఫ్యామిలీ డిజిటల్ కార్డుల జారీ కోసం ప్రయోగాత్మకంగా ఈ నెల 3వ తేదీ నుండి పైలెట్ ప్రోగ్రామ్ కింద చేపట్టనున్న ప్రయోగాత్మక సర్వేను పక్కాగా జరిపించాలని రాష్ట్ర రెవెన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ.శాంతికుమారి సూచించారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డుల సర్వే, నగరాలు, పట్టణ ప్రాంతాల విస్తరణకై ప్రతిపాదనలు, భూముల క్రమబద్ధీకరణ (ఎల్ఆర్ఎస్) దరఖాస్తుల సత్వర పరిష్కారం, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపు కోసం అర్హులైన లబ్ధిదారుల ఎంపిక, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు తదితర అంశాలపై మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయా జిల్లాల కలెక్టర్లతో మంత్రి పొంగులేటి, సీ.ఎస్ శాంతికుమారి సమీక్ష జరిపారు. డిజిటల్ కార్డుల జారీకై ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో రెండు గ్రామాలలో ప్రయోగాత్మక సర్వే నిర్వహించాలన్నారు. అర్బన్ నియోజకవర్గాలైతే రెండు వార్డులు/డివిజన్లను ఎంపిక చేయాలని సూచించారు. ఇంటింటి పరిశీలన చేపట్టి, ప్రతి కుటుంబానికి సంబంధించిన వివరాలను సమగ్రంగా పరిశీలించాలని, ఈ నెల 8వ తేదీ నాటికి సర్వేను పూర్తి చేయాలని అన్నారు. 9న స్క్రూటినీ జరిపి, 10 వ తేదీన సర్వేకు సంబంధించిన అన్ని అంశాలతో సమగ్ర నివేదిక పంపించాలని కలెక్టర్లకు మార్గనిర్దేశం చేశారు. ఏ ఒక్క కుటుంబం సైతం తప్పిపోకుండా సర్వేను పకడ్బందీగా జరిపించాలని, ఆర్డీఓ/మునిసిపల్ కమిషనర్ స్థాయి అధికారులను నోడల్ ఆఫీసర్లుగా నియమించి క్షేత్రస్థాయిలో సర్వే తీరును నిశితంగా పరిశీలన చేయాలన్నారు. సర్వే సందర్భంగా ఫ్యామిలీ ఫోటోను సేకరించడం తప్పనిసరి కాదని, ఫోటో కోసం ఎవరిని కూడా ఒత్తిడి చేయరాదని స్పష్టం చేశారు. కాగా, భూముల క్రమబద్ధీకరణ (ఎల్ఆర్ఎస్) దరఖాస్తులను సత్వరమే పరిష్కరించేందుకు ప్రత్యేక చొరవ చూపాలని మంత్రి పొంగులేటి కలెక్టర్లకు సూచించారు. క్షేత్రస్థాయిలో ఏవైనా ఇబ్బందులు ఉంటే ప్రభుత్వం దృష్టికి తేవాలని, నిబంధనలకు లోబడి ఉన్న దరఖాస్తుల పరిష్కారంలో జాప్యానికి తావు లేకుండా చూడాలన్నారు. జిల్లా కేంద్రం నుండి అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, డిపిఓ సాయిబాబా, మునిసిపల్ కమీషనర్లు, ఆర్డిఓలు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సైబర్ క్రైమ్ నేరాల పట్ల జాగ్రత్త వహించండి

- డబ్బులు ఊరికేనే ఎవరివి పోవు..అత్యాశకు పోతే తప్ప
- డిఎస్పీ బాలకృష్ణారెడ్డి



**తాండూరు అక్టోబర్ 1(జనంసాక్షి)**
సైబర్ క్రైమ్ నేరాల పట్ల తగు జాగ్రత్తలు వహించాలని డిఎస్పీ బాలకృష్ణారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం డీఎస్పీ బాలకృష్ణారెడ్డి సోషల్ మీడియా మాధ్యమంలోలో వీడియోను విడుదల చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిఎస్పి బాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలు, పురుషులు,విద్యార్థులు తమతమ ఇంట్లో కూర్చుని స్మార్ట్ ఫోన్‌లో, వాళ్ళు ఇచ్చే చిన్న చిన్న టాస్క్‌లు పూర్తి చేసి వేలు, లక్షల డబ్బులు సంపాదించాలని అత్యాశపడి ఉన్నది కాస్త పొడగొట్టుకుంటున్న సంఘటనలు ఎన్నో జరుగుతున్నాయని తెలిపారు. సైబర్ క్రైమ్ నేరాల పట్ల తగు జాగ్రత్తలు వహించాలని సూచించారు. టెలిగ్రామ్ మరియు వాట్సాప్‌లకు వచ్చే లేనిపోని లింకుల పట్ల అప్రమత్తతతో ఉండాలన్నారు. అత్యాశ చూయించి ఉన్నది కాస్త స్వాహా చేస్తారని తెలిపారు. డబ్బులు ఊరికినే ఎవరివి పోవు అత్యాశకు పోతే ఉన్నది కాస్త స్వాహా చేస్తారని సూచించారు.

# మహిళల రక్షణే షీ టీమ్స్ ప్రధాన లక్ష్యం




**జిల్లా ఎస్పీ టి .శ్రీనివాస్ రావు**

**గద్వాల నడిగడ్డ, అక్టోబర్ 1 (జనం సాక్షి)**
మహిళలు, యువతులు, బాలికలు ఆకతాయిల వలన గానీ, మరే విధమైన వేధింపుల వలన గానీ ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లయితే నిర్భయంగా పోలీసులను సంప్రదించవచ్చని జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస్ రావు, మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో మహిళల రక్షణ కోసం షీటీమ్స్, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ టీంలు పనిచేస్తున్నాయని తెలిపారు. విద్యార్థినులు, మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయపడొద్దని, ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామన్నారు. కళాశాల, పాఠశాలల విద్యార్థినులు ర్యాగింగ్,ఈవ్ టీజింగ్ లకు గురైనా, మహిళలు పని చేసే ప్రదేశాల వద్ద వేధింపులకు గురైనా,బాలికలపై ఎవరైనా లైంగిక వేధింపులకు పాల్పడినా వెంటనే నిర్భయంగా షీ టీమ్ పోలీసులను ఆశ్రయిస్తే సత్వర న్యాయం చేకూరుస్తామని ఎస్పీ తెలిపారు. షీటీమ్స్ ద్వారా జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.జిల్లా వ్యాప్తంగా షీటీమ్స్ సెప్టెంబరు మాసంలో 93 హాట్స్పాట్స్ ను సందర్శించడం జరిగిందనీ, పిర్యాదులు 2 రాగా 2 ఎఫ్ఐఆర్‌లు ,10 రెడ్ హ్యాండెడ్ కేసులు, 10 పెట్టి కేసు లు,12 కౌన్సిలింగ్‌లు చేసి 5 అవగహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని అన్నారు. మహిళలు సామాజిక మాధ్యమాలైన ఫేస్బుక్, వాట్సాప్, ఇన్స్టాగ్రామ్ వినియోగంలో జాగ్రత్తలు వహించాలని,వాటిలో ఫొటోలు, వీడియోలు పోస్టుచేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించి అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నేరుగా సంప్రదించలేని వారు షిటీం 8712670312 ఫోన్ నంబరుకు లేదా డయల్ 100కు ఫోన్ చేసి సమాచారం అందించాలని, సమచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు.



# కలెక్టర్ ఆదేశంతో తనిఖీలు..!

**న్యాల్ కల్, అక్టోబర్ 01, (జనం సాక్షి):**
పల్లెల్లో మౌలిక సదుపాయాల ఏర్పాటు, తాత్కాలిక సమస్యల పరిష్కారం, పాలనా పరమైన సమస్యలు, గ్రామాభివృద్ధి, తదితర అంశాలను నేరుగా పరిశీలించేందుకు మండల స్థాయి అధికారులు తనిఖీలు చేపట్టారు. జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల మేరకు మంగళవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాజశేఖర్, ఎంపీఓ సురేష్ కుమార్‌లు మండలంలోని చాల్కి, మరియంపూర్ గ్రామాలను పరిశీలించారు. గ్రామాల్లోని పలు కాలనీల్లో నెలకొన్న పలు సమస్యలను నేరుగా పరిశీలించారు. అనంతరం ఆయా గ్రామాల్లోని గ్రామ పంచాయతీలో పలు రికార్డులను తనిఖీ చేశారు. గ్రామాల్లో పారిశుధ్యం పై దృష్టి సారించాలని, త్రాగునీరు కలుషితం కాకుండా సరఫరా చేయాలని, విజయదశమి నవరాత్రి వేడుకలు, దసరా పండుగను దృష్టిలో ఉంచుకుని గ్రామాల్లో పారిశుధ్యం, వీధి దీపాల ఏర్పాటు, తదితర అంశాలపై దృష్టి సారించాలని పంచాయతీ అధికారులకు ఆదేశించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాలకు చెందిన పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ క్షేత్రస్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రశ్నించే గొంతుకను తొక్కాలని చూస్తే పరిణామాలు తప్పవు..!

**బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎం.శ్రీనివాస్ సాగర్**




**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**
బీసీల పక్షాన పోరాడితూ..బీసీల గొంతుకను వినిపిస్తూతెలంగాణ వ్యాప్తంగా బీసీ భావజాలాన్ని విస్తరింపజేస్తు, బీసీలను చైతన్య పరుస్తున్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై కేసులు పెట్టడాన్ని బీసీ సమాజ్ తీవ్రంగా ఖండిస్తున్నదని బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎం. శ్రీనివాస్ సాగర్ అన్నారు. బీసీ సమాజ్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కార్యాలయంలో ఉమ్మడి జిల్లాలోని మాజీ ప్రజా ప్రతినిధులతో కలిసి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2 శాతం లేని వారికి 10 శాతం ఈడబ్ల్యూఎస్ అవసరమా అని ప్రశ్నిస్తూ 8 శాతం జనరల్‌కి కలపాలి అప్పుడు అందరికీ న్యాయం జరుగుతుందన్నారు. ఖిల్లా గణపురం మాజీ సర్పంచ్ వెంకటరమణ మాట్లాడుతూ మీరు ఎంతో మీకు అంత తీసుకొండి అంతేకానీ ఉన్నదాని కన్నా ఎక్కువ రిజర్వేషన్ అనుభవిస్తూ మళ్లీ బీసీలపై అక్కసు ప్రదర్శించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. బీసీలను అణచివేసే ప్రయత్నం చేస్తే చూస్తూ ఊరుకునే పరిస్థితిలో లేమని , రాష్ట్ర వ్యాప్త ఉద్యమానికి సిద్ధమై బీసీల సత్తా ఏమిటో చూపిస్తామని ఆయన హెచ్చరించారు. కుల గణన చేయకుండా 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయకుండా ముందుకు వెళ్తే రేపు జరగబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రభుత్వం బీసీల ఆగ్రహానికి గురికాక తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ బుచ్చిబాబు, మాజీ ఎంపిటిసిలు గోపాల్, వెంకటేష్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సత్యం, బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా కో కన్వీనర్ సవారి సత్యం, దేవరకద్ర నియోజకవర్గ కన్వీనర్ బి.శేఖర్, బీసీ సమాజ్ సభ్యుడు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## జంట జలాశయాల గేట్లు ఎత్తివేత



**రాజేంద్రనగర్,అక్టోబర్1(జనంసాక్షి)**
ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ జంట జలాశయాల నీటిమట్టం గరిష్ట స్థాయికి చేరడంతో మంగళవారం ఉదయం జలమండలి అధికారులు నీరు వదిలారు. గత కొన్ని రోజులుగా అడప, దడప కురుస్తున్న వర్షాల కారణంగా రిజర్వాయర్లలోకి 1750 క్యూసెక్కుల ఇన్‌ఫ్లోలు వస్తున్నాయని, జంట జలాశయాలు ఎఫ్‌టిఎల్‌తో నిండిపోవడంతో ఒక్క గేటును తెరిచి మూసీలోకి వరద నీటిని దిగువ ప్రాంతాలకు విడుదల చేశారు. హిమాయత్, సాగర్ ఒక అడుగు వద్ద, 348 క్యూసెక్కులు అవుట్‌ఫ్లో, ఉస్మాన్ సాగర్ 6 గేట్లు రెండు అడుగుల ఎత్తులో 1428 క్యూసెక్కుల నీటిని మూసిలోకి వదిలారు. దీని పూర్తి నీటిమట్టం మొత్తం 1776 క్యూసెక్కులు ఈ సందర్భంగా అధికారులు దిగువ ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతే తప్పితే బయటికి వెళ్ళవద్దని అప్రమత్తం చేశారు.

# అన్ని సదుపాయాలతో పోషక పునరావాస కేంద్రం

**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**




**వనపర్తి బ్యూరో అక్టోబర్01( జనంసాక్షి)**
నర్సింగాయ పల్లి వద్ద ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని వసతులు, వైద్య సిబ్బందితో పోషక పునరావాస కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లాలో ఎత్తుకు తగ్గ బరువు, వయసుకి తగ్గ ఎదుగుదల లేని పిల్లలకు ఉచిత వైద్య సేవలు పొందాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. 5 పడకల వసతితో అన్ని మౌలిక వసతులతో ఏర్పాటుచేసిన ఎన్.ఆర్.సి కేంద్రంలో చిన్న పిల్లలు ఎత్తుకు తగ్గ బరువు లేకపోవడం, వయసుకు తగ్గ ఎదుగుదల లేకపోవడం, రక్త హీనత వంటి రుగ్మతలతో బాధపడుతున్న పిల్లలను ఎన్.ఆర్.సి సెంటరులో చేర్చి పిల్లలకు ఉచితంగా పౌష్టికాహారం, నిపుణులైన వైద్యులతో వైద్య సేవలు పొందాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న ఇతర సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మంగళవారం ఉదయం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రితో పాటు నర్సింగాయ పల్లి వద్ద గల మాతా శిశు సంరక్షణ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. ముందుగా స్థానిక ప్రభుత్వ వైద్యశాలను సందర్శించిన కలెక్టర్ ఆసుపత్రిలో అవుట్ పేషంట్ విభాగం, లేబర్ వార్డు, పురుషుల వైద్య వార్డులను సందర్శించి రోగులతో మాట్లాడారు. వైద్యుల ద్వారా అందిస్తున్న వైద్య సేవల పై ఆరా తీశారు. అన్ని వసతులతో శస్త్ర చికిత్స ఆపరేషన్ ధియేటర్ ను సిద్ధం చేయాలని అత్యవసర సేవల కొరకు ఆసుపత్రికి వచ్చే రోగులకు శస్త్ర చికిత్సలు చేయడంతో పాటు వైద్య కళాశాల విద్యార్థుల శిక్షణకు ఉపయోగపడే విధంగా రూపొందించాలని సూచించారు. అదేవిధంగా ట్రామ కేర్ యూనిట్ సైతం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. మరమ్మతు, మార్పు చేర్పులు పనులు త్వరగా పూర్తి చేయాలని టిఎస్‌యంఐడిసి సహాయ ఇంజనీరు శివను ఆదేశించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ రంగారావు, చిన్న పిల్లల వైద్యులు డా. చంద్రమోహన్, ఎఈ శివ, వైద్య సిబ్బంది తదితరులు కలక్టర్ వెంట ఉన్నారు.



# కాలుష్య కంపెనీపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు ఫిర్యాదు

**తూప్రాన్ అక్టోబర్ 1 (జనం సాక్షి):**
ప్రాణాలు చేతుల్లో పెట్టుకుని పోరాటం చేస్తుంటే ఇప్పటి పరిమితి 30టన్నులు ఉన్న పెర్నెస్ స్థాయి 200 టన్నులకి పెంచాలని చూస్తుందని దీనిపై వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాల్సిందిగా మనోహరబాద్ మండల పరిధిలోని రంగాయపల్లి గ్రామస్థులు కలెక్టర్ రాహుల్ రాజ్‌కి మంగళవారం నాడు పిర్యాదు చేశారు. ఇబ్బందులతో ప్రాణాలు చేతిలో పట్టుకొని ఎన్నో పోరాటాలు చేస్తుంటే ఉన్న శబ్ద,వాయు,వాటర్ కాలుష్యం రెట్టింపు చర్యలు చేయడం ఎంత వరకు సమంజసం అని ఆవేదన వ్యక్తం చేశారు. కాలుష్య పరిశ్రమ నుంచి ముక్తి కల్పించండి అని సోమవారం ఎమ్ఎస్ అగర్వాల్ పరిశ్రమ ఎదుట గ్రామస్థులు ఆందోళనకు దిగిన విషయం తెలిసిందే. కాగా నేడు దాని పరిమితి పెంచడానికి జరుగుతున్న ప్రయత్నాలు ఆపాలని అసలు ఆ పరిశ్రమ లేకుండా చేయాలని జిల్లా కలెక్టర్‌కి పిర్యాదు చేశారు.

జనంసాక్షి
www.janamsakshi.org
బుధవారం
02 అక్టోబర్ 2024



## విద్య వ్యవస్థ పటిష్టానికి కృషి చేస్తాం

### ఎంఈఓ జాకీర్ హుస్సేన్

**కోహీర్, అక్టోబర్ 1 (జనం సాక్షి)**

విద్య వ్యవస్థ పటిష్టానికి తమవంతు సహకారం అందిస్తామని మండల విద్యాధికారి జాకీర్ హుస్సేన్ పేర్కొన్నారు. మండలంలోని కవేలి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్నం నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన మండల విద్యాధికారి జాకీర్ హుసేన్ కు ఘనంగా స్వాగతం పలికి పూల, శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల విద్య ప్రమాణాలు మెరుగు పరచడానికి కృషి చేయవలిసిన అవసరం ఉందన్నారు. విధి నిర్వహణలో భాగంగా తీసుకోబోయే చర్యలకు ఎల్లవేళలా సాకారం అందిస్తామన్నారు. కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు ఉద్యమ నాయకులు రామచందర్ భీమ్ వంశీ, టీపిటీఎఫ్ మండల శాఖ అధ్యక్షులు సురేష్, ప్రధాన కార్యదర్శి సురేందర్, మండల బాధ్యులు అశోక్ కుమార్, డాక్టర్ వసంత్ రాజ్, పద్మయ్య, చంద్రశేఖర్, ప్రసాద్ రావు, అండాలు, మృదుల, నిర్మల, సుల్తానా, తదితరులు పాల్గొన్నారు.

## దొంగలు బాబాయ్..దొంగలు

### సీసీ కెమెరాలు వాకప్ చేసిన ఎస్పీ

**పెబ్బేరు అక్టోబర్ 1 (జనం సాక్షి)**



పెబ్బేరు పట్టణ కేంద్రంలో ఇటీవల చోటు చేసుకున్న దొంగతనాలతో అటు వ్యాపారస్తులు గృహస్తులు భయాందోళనకు గురవుతున్నారు. ఈనెల 20వ తేదీన బస్టాండ్ సమీపంలో ఎస్బిఐ ఏటీఎంలో గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడి 17 లక్షలు చోరీ చేశారు. అదే పనిలో పోలీసులు ఇతర రాష్ట్రాలలో తనిఖీలు చేపట్టారు. మంగళవారం జిల్లా ఎస్పీ గిరిధర్ రావు కొత్తకోట సీఐ రాంబాబు పెబ్బేరు ఎస్సై హరి ప్రసాద్ రెడ్డి పట్టణంలోని పలు వ్యాపార సంస్థల వద్ద సీసీ కెమెరాలు పనితీరును పరిశీలించారు. దీంతోపాటు పెబ్బేరు బస్టాండ్‌లో సెల్ ఫోన్లు, పర్సులు చోరీలు చేస్తూ దడ పుట్టిస్తున్నారు.. దసరా సెలవులు కావడంతో ఇతర ప్రాంతాలకు వెళ్లే ఇళ్లను టార్గెట్ చేసి చోరీలకు పాల్పడడం జరుగుతుంది. గతంలో బీసీ కాలనీలో సుమారు 16 తులాల బంగారు 50 వేల నగదు చోరీ చేశారు . సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన దొంగలు వాటిని చాకచక్యంతో స్ప్రే చేస్తూ, సీసీ ఫుటేజ్ లతో సహా ఆనవాళ్లు లేకుండా చేస్తున్నారు. శనివారం జరిగే సంతలో ఇదే తంతు కొనసాగుతూ వస్తుంది. విలువైన వస్తువులు, డబ్బులు ఇంట్లో ఉంచాలంటేనే భయపడే పరిస్థితి వచ్చిందంటే పరిస్థితి చేయి దాటిపోయింది. పోలీసుల కళ్ళు కప్పి దొంగతనాలు చేయడం జరుగుతుంది. దొంగలు బాబాయి దొంగలు... కాపాడండి పోలీసులు అంటూ పట్టణ ప్రజలు ఫిర్యాదులు చేస్తున్నారు.



## ఎల్ఆర్ఎస్ ప్రక్రియను వేగవంతం చెయండి

### కలెక్టర్ ఎం. మనుచౌదరి

**సిద్దిపేట బ్యూరో అక్టోబర్ 01 (జనంసాక్షి)**

సిద్దిపేట మున్సిపాలిటీ రంగధాంపల్లి పరిధిలో గల మారుతీ నగర్ వెంచర్ లో ఎల్ఆర్ఎస్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ సూమారు 10 వెంచర్లలో దాదాపు 32000 ప్లాట్స్ అప్లికేషన్లు ఉన్నాయని సిబ్బంది కోరత వలన ఆలస్యం అవుతుందని ఆసక్తి గలవారికి వారికి ఎల్ఆర్ఎస్ ట్రెనింగ్ ఇచ్చి ప్రక్రియను వేగవంతం చేయడానికి కృషి చేస్తానని తెలిపారు. అలాగే ఇరిగేషన్, రెవెన్యూ అదికారులు ఎల్ఆర్ఎస్ యాప్‌లో చేసే ప్రక్రియను అడిగి తెలుసుకున్నారు. అదికారులు అందరు సమన్వయంతో ఈ ప్రక్రియను వేగంగా పూర్తి చెయ్యాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సూడా డిటిసిపిఓ వందనం, మున్సిపల్ టిపిఓలు నస్రీన్ బాను, దేవరాజు, ఎల్లారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రెవెన్యూ, ఇరిగేషన్ అదికారులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

### జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):

జిల్లాలో రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు పోలీసు, రెవెన్యూ, ఆర్టీవో, ఆర్అండ్‌బి అధికారులు సమన్వయంతో తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ కోరారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లోని విసి హాల్లో రోడ్డు ప్రమాదాల నివారణపై రోడ్డు సేఫ్టీ సమావేశాన్ని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ తో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతినెల రోడ్ సేఫ్టీ సమావేశాన్ని తప్పనిసరిగానిర్వహించాలని, గత నెల నిర్వహించిన సమావేశంలో నోట్ చేసిన రోడ్ సేఫ్టీ పనులు ఏమి చేశారో చెప్పాలని ఆర్ అండ్‌బి అధికారులను కోరారు. రోడ్ సేఫ్టీ సమావేశానికి కమిటీకి సంబంధించిన జిల్లాస్థాయి అధికారులు విధిగా హాజరుకావాలని, వారి స్థానాల్లో వేరే అధికారులను పంపిస్తే గత సమావేశంలో చర్చించిన అంశాలపై వారికి సరైన అవగాహన ఉండదని ఆమె తెలిపారు.నారాయణ పేట నుంచి మక్తల్ వెళ్లే రోడ్డు అంశంపై కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలోనే అత్యంత దయనీయమైన రోడ్డు మరెక్కడా ఉండదేమో అని తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.ఆ రోడ్డు గుండా అంబులెన్స్ వాహనాలను తీసుకురావద్దని, ప్రత్యామ్నాయ రోడ్డు ను ఎంపిక చేసి నివేదిక ఇవ్వాలని ఆమె డిఎస్పి నల్లపు లింగయ్య కు సూచించారు. ఆ రోడ్డు వేసిన కాంట్రాక్టర్ పై




శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని ఆర్ అండ్ బిఈఈ దేశ్యా నాయక్ ను ఆదేశించారు. అసలు ఎందుకు ఆ రోడ్డు మరమ్మతు పనులు చేయడం లేదని, ఎందుకు గుంతలు ఏర్పడ్డాయని కలెక్టర్ అధికారులను ప్రశ్నించారు. ఆ రోడ్డు మార్గంలో కొన్ని కాలువలు ఉండటంతో వర్షాల వల్ల నీరు పారుతూ గుంతలు ఏర్పడ్డాయని ఆర్అండ్‌బి అధికారులు తెలిపారు. ఇటీవలే ఫ్లడ్ డ్యామేజ్ రిపేర్ కింద రూ.14 కోట్లతో 26 కిలోమీటర్ల మేర మక్తల్ కొత్త రోడ్డుకు ప్రతిపాదనలు ఉన్నతాధికారులకు పంపించడం జరిగిందని ఆర్ అండ్ బిఈఈ కలెక్టర్‌కు తెలిపారు. కాజ్ వేలు, గ్రామ మార్గాల వద్ద సీసీ రోడ్డు వేస్తూ.. ఒక మీటరు ఎత్తు పెంచి తారు రోడ్డును వేసేలా ఆ ప్రతిపాదనలు చేసినట్లు ఆయన తెలిపారు. సమావేశంలో ఎన్‌హెచ్‌ఏ ఈఈ శాలిని మాట్లాడుతూ గత సమావేశంలో జిల్లాలో గుర్తించిన ప్రమాద మలుపు దారులు, డేంజర్ జోన్ల వద్ద రంబల్ స్ట్రిప్ట్, సైన్ బోర్డులు, ప్రమాద నివారణకు అవసరమైన వాటిని ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. సమావేశంలో జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ జిల్లాలో ఇప్పటి వరకు జరిగిన రోడ్డు ప్రమాదాల గురించి తెలుపుతూ జాతీయ రహదారిపై జరిగే ప్రమాదాలను అరికట్టేందుకు పోలీసులు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా కృష్ణ కూడలి వద్ద అతివేగంగా వాహనాలు వెళుతున్నాయని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇక జిల్లా కేంద్రంలో చాలా వాహనాలు రాంగ్ రూట్లో వెళ్తున్నాయని, వన్ వేలో వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. మరికల్ మక్తల్ , కోస్గి పట్టణాలలో వన్ వే రోడ్ల గురించి కమిటీ ఏర్పాటు చేయాలని ఎస్పీ తెలిపారు. ఇలాంటి మీటింగ్ వల్ల అందరూ కలిసి ఒక రోడ్డు ప్రమాదాన్ని ఆపి, ఒక జీవితాన్ని కాపాడిన వాళ్లం అవుతామని ఆయన పేర్కొన్నారు. సిఐలు మాట్లాడుతూ సర్కిళ్ల వారీగా రోడ్డు ప్రమాదాల కేసుల గురించి వివరించారు. గత నెలలో పోలిస్తే ఈ నెల తక్కువ ప్రమాదాలు జరిగినట్లు తెలిపారు. సమావేశంలోఆర్టీవో మేఘా గాంధీ, ఆర్అండ్‌బి ఈఈ దేశ్యానాయక్, డి ఈ ఈ రాములు, ఆర్టీసీ డిపో మేనేజర్ లావణ్య, స్థానిక మున్సిపల్ కమిషనర్ సునీత, సిఐలు శివశంకర్, చంద్రశేఖర్, కోస్గి ,మక్తల్ మున్సిపల్ కమిషనర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఊరెళ్తున్నారా..జరభద్రం..!




- అప్రమత్తత లేకుంటే ఇల్లు గుల్ల
- ఎస్పీ రూపేష్

**సంగారెడ్డిప్రతినిధి, అక్టోబర్ 1(జనంసాక్షి)**

దసరా పండుగ పురస్కరించుకొని స్కూల్స్, కళాశాలలకు సెలవులు రావడంతో చాలా వరకు తమ సొంత గ్రామాలకు కాని, ఇతరప్రాంతాలకు గాని ప్రయాణాలు చేస్తూంటారని, ఇదే అదనుగా దొంగలు చేతివాటం ప్రదర్శిస్తారని, ఊళ్లకు వెళ్లే వారు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ రూపేష్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. దసరా పండుగ వేల దొంగతనాల నియంత్రణకు జిల్లా ప్రజలకు ఎస్పీ పలు సూచనలు చేశారు. ఇంట్లో బంగారు నగలు, నగదు ఉంటే వాటిని బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవడం క్షేమమని, ఊరు వెళ్తున్నప్పుడు పక్కింటి వారికి ఇంటి పరిసరాలను గమనించమని చెప్పాలన్నారు. ద్విచక్రవాహనాలు, కారులను ఇంటి ఆవరణలోనే పార్కింగ్ చేయాలి, రోడ్లపై నిలుపరాదని, ఊళ్ళకు వెళ్లే వారు ఇంటి లోపల, ఇంటి బయట ఒక లైటు వేసి ఉంచాలన్నారు. విలువైన వస్తువుల సమాచారాన్ని, వ్యక్తిగత ఆర్థిక విషయాలను ఇతరులకు చెప్పకూడదన్నారు. ఆరుబయట వాహనాలకు హ్యాండిల్ లాక్‌తో పాటు వీల్ లాక్ వేయాలన్నారు. ఇంటికి సెంట్రల్ లాకింగ్ సిస్టం, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం మంచిదన్నారు. సిసి కెమెరాలను ఇంటర్నెట్ కు అనుసంధానం చేసి మొబైల్ నుంచే మీ ఇంటిని ఎక్కడి నుంచి అయినా ప్రత్యక్షంగా చూసుకునే వీలుంటుందన్నారు. ఇండ్లలో నుండి బయటకు వచ్చే ముందు గ్యాస్ లివర్ తప్పని సరిగా ఆఫ్ చేయడం, షార్ట్ సర్క్యుట్ కాకుండా జాగ్రతలు పాటించాలని, ప్రజలు తమ ప్రాంతంలో గస్తీ ఏర్పాటుకు సహకరించాలన్నారు. తమ ప్రాంతం పరిధిలోని పోలీస్ స్టేషన్ అధికారి ఫోన్ నెంబర్ ఇతర అధికారుల నెంబర్ లు ప్రజలు తమ సెల్ ఫోన్ లలో ఉంచుకోవాలన్నారు. అనుమానాస్పదంగా తమ వీధుల్లో తిరిగే కొత్త వ్యక్తుల కదలికలపై 100 డయల్‌కు గాని సంబంధిత పోలీస్ అధికారులకు గాని సమాచారం ఇవ్వాలన్నారు. ప్రయాణాలలో రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తూ, జాగ్రతగా వాహనాలను నడుపుతూ క్షేమంగా గమ్య స్థానాలకు చేరుకొని, సంతోషకర వాతావరణంలో పండుగలను జరుపుకోవాలని సూచించారు.

## రాష్ట్రానికి విద్యా శాఖ మంత్రి లేకపోవడం అత్యంత దురదృష్టకరం

### బీఎస్పీ నారాయణ పేట జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**

రాష్ట్రంలో విద్యా వ్యవస్థపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఏమాత్రం సోయి లేదని బీఎస్పీ నారాయణ పేట జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్ తీవ్ర విమర్శలు చేశారు. మంగళవారం మరికల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యా వ్యవస్థ చిన్నా భిన్నంగా తయారైందన్నారు. ప్రభుత్వ పాఠశాలలు,వసతి గృహాల్లో విద్యార్థులకు కనీస వసతులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా కనీసం విద్యా శాఖకు మంత్రిని కూడా నియమించలేని స్థితిలో ముఖ్య మంత్రి ఉండడం సిగ్గుచేటన్నారు. విద్యా శాఖ మంత్రి లేని రాష్ట్రంగా తెలంగాణ ఉండడం అత్యంత దురదృష్టకరమ న్నారు. విద్యా శాఖ మంత్రి పదవికి రాష్ట్రంలో ఏ ఒక్క ఎమ్మెల్యేకు అర్హత లేదా? అని ప్రశ్నించారు. తక్షణమే రాష్ట్రానికి విద్యా శాఖ మంత్రిని నియమించాలని డిమాండ్ చేశారు.



## పాఠశాలకు కంప్యూటర్లు సమకూర్చండి

### ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేత

**నిజాంపేట్, అక్టోబర్ 1(జనం సాక్షి)**

నిజాంపేట్ మండలంలోనిబాచేపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోకాంప్లెక్స్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కంప్యూటర్ల ఏర్పాటు గురించి ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డిని జడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు రాజేందర్, శ్రీకాంత్ కలిశారు. పాఠశాలలో అవసరమున్న మౌలిక సదుపాయలను వివరించి ఆయనకు వినతి పత్రం అందజేశారు. ప్రధానోపాధ్యా యులు రాజేందర్ మాట్లాడుతూ..పాఠశాల పరిధిలో 16 పాఠశాలలున్నాయని, 29 మంది ఉపాధ్యాయులు ఉన్నారని, తబ కాంప్లెక్స్ కు ఒక కంప్యూటర్ ప్రింటర్ కావాలని కోరారు. అలానే ప్రతి ఒక్క విద్యార్థికి యుడైస్‌లో నమోదు చేయాలని మిడ్ డే మీల్స్ రిపోర్ట్స్ చేయడానికి చాలా ఇబ్బంది పడుతున్నామని ఎమ్మెల్యే సంజీవరెడ్డికి తెలిపారు. ఎమ్మెల్యే స్పందించి బ్రైట్ చైల్డ్ ఫౌండేషన్ ద్వారా ఏర్పాటు చేయిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పత్తి గారి శ్రీకాంత్, ఉపాధ్యాయుడు వెంకట్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ నర్సింగ్ కళాశాల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ సంతోష్

**గద్వాల నడిగడ్డ, అక్టోబర్ 1 (జనం సాక్షి)**



ప్రభుత్వ నర్సింగ్ కళాశాల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. మంగళవారం పట్టణ శివారులో నిర్మిస్తున్న ప్రభుత్వ నర్సింగ్ కళాశాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణంలో ఉన్న పనులు, వాటి పురోగతిపై వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సంద్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అసంపూర్తిగా ఉన్న పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా కళాశాల వసతులకు అనుగుణంగా, జి ప్లస్ వన్ నిర్మాణం పూర్తి చేయాలని, తరగతి గదులు, ల్యాబ్‌లు మొదలైన విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు వీలైనంత త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ప్రాజెక్ట్ మ్యాప్ ద్వారా ప్రాజెక్ట్ వివరాలను కలెక్టర్ పరిశిలించారు. పనులు అన్ని నిర్దేశిత ప్రమాణాల ప్రకారం, నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాల్సిందిగా అధికారులను ఆదేశించారు. అంతకు ముందు పాత ఎస్పీ కార్యాలయం, గంజిపేటలో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన నర్సింగ్ కళాశాలను సందర్శించి, అన్ని తరగతులు, ల్యాబ్‌లు పరిశీలించారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించి, వారికి మెరుగైన వసతులు కల్పించేందుకు ప్రిన్సిపాల్, సిబ్బందికి అవసరమైన మార్గదర్శకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ హనుమంతమ్మ, టిజిఎంఎస్ఐడిసి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జైపాల్ రెడ్డి, ప్రాజెక్టు మేనేజర్ సురేష్, ఎ.ఈ రహీముద్దీన్ అధికారులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డుల ఈకేవైసీకి గడువు పెంపు

- 2024 డిసెంబర్ 31లోగా చేయాలి
- ఇదే చివరి సారి అంటూ హెచ్చరిక
- రేషన్ పంపిణీలో భారీగా అక్రమాలు!
- ఈకేవైసీకి లబ్ధిదారుల అనాసక్తి

**వనపర్తి, అక్టోబర్ 01 (జనంసాక్షి):**

ప్రజా పంపిణీ వ్యవస్థ(పీడీఎస్) ద్వారా చేస్తున్న రేషన్ సరఫరాలో అక్రమాలకు అడ్డుకట్ట వేయాలనే ఉద్దేశంతో చేపట్టిన ఈకేవైసీ (ఎలక్ట్రానిక్ నో యువర్ కస్టమర్) ప్రక్రియ గడువును ప్రభుత్వం మరోసారి పొడిగించింది.2024 డిసెంబర్ 31లోగా ఈకేవైసీ పూర్తి చేయాలని, ఇదే చివరి గడువని ప్రభుత్వం హెచ్చరించింది. సెప్టెంబరు నెలాఖారుతోనే ఈ కార్యక్రమం ముగిసినప్పటికీ చాలామంది ఈకెవైసీకి దూరంగా ఉన్నారు. దీంతో రేషన్ పంపిణీలో భారీ అక్రమాలు జరుగుతున్నట్లు అధికారులు భావిస్తున్నారు. వాటికి చెక్ పెట్టేందుకు కేవైసీకి మరో చాన్స్ ఇచ్చారు. ఈసారి చేసుకోకపోతే రేషన్ కార్డులో పేరును తొలగించేందుకు అధికారులు సిద్ధమవు తున్నారు. దీంతో రేషన్ సరఫరాలో అక్రమాలతో పాటు అక్రమ రవాణాను అరికట్టి అర్హులకే బియ్యం అందేలా చూసేందుకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

### రేషన్ పంపిణీలో భారీగా అక్రమాలు!

రేషన్ బియ్యం సరఫరాలో అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు కొంత మేర ఫలించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇదిలా ఉంటే పేదలకు అందాల్సిన రేషన్ బియ్యం భారీగా పక్కదారి పడుతున్నట్లు కొన్నేళ్లుగా ఆరోపణలు వస్తున్న విషయం తెలిసిందే. నిత్యం ఏదో ఒక ప్రాంతంలో రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తూ పట్టుబడిన సంఘటనలు చోటుచేసుకుంటూనే ఉన్నాయి. అధికారులు చేస్తున్న నామమాత్రపు తనిఖీల్లో కూడా క్వింటాళ్ల కొద్దీ రేషన్ బియ్యం పట్టుబడుతున్నాయి. దీంతో రేషన్ సరఫరాలో అక్రమాలతో పాటు అక్రమ రవాణాను అరికట్టి అర్హులకే బియ్యం అందేలా చూసేందుకు గత ప్రభుత్వం ఈ




నిర్ణయం తీసుకుంది.

### ఈకేవైసీకి ముందుకు రావడంలే..!

రేషన్ కార్డులకు తమ పేర్లను అనుసంధానించే ప్రక్రియ అయిన ఈకేవైసీ చేయించుకోడానికి లబ్దిదారులు ముందుకు రావడం లేదు .అర్హత లేకున్నా అడ్డ దారిలో రేషన్ కార్డులను పొందిన వారు, ఆరోగ్యశ్రీ సేవలతో పాటు విద్యా రంగంలో వెసులుబాట్లు పొందడానికి కార్డులు తీసుకున్న వారు,ఇతర ప్రాంతాల్లోని కార్డుల్లో పేర్లు ఉన్న వారు ఈకేవైసీకి రావడం లేదని పలువురు డీలర్లు,పౌరసరఫరా సంస్థ ఉద్యోగులు అంటున్నారు. రేషన్‌కార్డుదారులకు ఈకేవైసీ తప్పనిసరి చేయడంతో కొందరి బండారం బయటపడుతోంది. రేషన్‌కార్డులో పేరున్న ప్రతీ కుటుంబ సభ్యునికి ఈకేవైసీ తప్పనిసరి చేసింది. కుటుంబ సభ్యుల్లో ఎవరైనా ఈకేవైసీ చేయించుకోకపోతే వారి పేరును కార్డులో నుంచి తొలగించి మిగతా వారికి రేషన్ ఇస్తారు. అయితే ప్రభుత్వం ఇచ్చిన గడువు పూర్తయినప్పటికీ రాష్ట్రంలో దాదాపు 20 శాతానికిపైగా రేషన్‌కార్డుదారులు ఇంకా ఈకేవైసీ చేయించుకోలేదు. గడువు ముగిసినా కూడా భారీ సంఖ్యలో కొందరు కేవైసీ చేయించుకోకపోవడం చూస్తే రేషన్ పంపిణీలో భారీగా అక్రమాలు జరుగుతున్నట్లు అధికారులు భావిస్తున్నారు.

### ఈకేవైసీకి సాంకేతిక అడ్డంకులు

ఈకేవైసీకి చేయించడానికి పలు సాంకేతిక కారణాలు అడ్డంకులుగా మారాయి. అయితే భారీ సంఖ్యలో కేవైసీ చేసుకోని వారు ఉండడంతో ప్రభుత్వం మరో మారు ఈ ప్రక్రియ గడువు పొడిగించింది. ఇదే చివరి చాన్స్ అంటూ హెచ్చరించింది. అయితే ఎన్నికలు రావడంతో అప్పటి ప్రభుత్వం దీన్ని పెద్దగా పట్టించుకోలేదు. కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఈకేవైసీ ప్రక్రియను పూర్తిచేసేందుకు సెప్టెంబర్ నెలాఖరునాటికి గడువు విధించింది. కానీ లక్షల సంఖ్యలో కార్డుదారులు ఇంకా ఈకేవైసీ చేయించుకోలేదు. ఇందులో కొందరు నిర్లక్ష్యంతో ఈ ప్రక్రియకు దూరంగా ఉన్నప్పటికీ, ఎక్కువ మంది ఇతర కారణాలతో ఈకేవైసీ చేయలేదు. కొందరికీ ఆధార్ నవీకరణ, బయోమెట్రిక్ వంటి సాంకేతిక సమస్యలు ఎదురవుతున్నాయి. అలాగే పదేళ్లలో అనేక మంది చనిపోయారు. వివాహాలు చేసుకొని కొందరు యువతులు అత్తారింటికి వెళ్లిపోయారు. మరికొందరు కొత్తగా కాపురాలు పెట్టారు. వీరికి రేషన్‌కార్డులు మంజూరు కాలేదు. ఇలాంటి వారి పేర్లు తల్లిదండ్రులతో పాటు రేషన్‌కార్డుల్లో కొనసాగు తున్నాయి. అయితే ఆధార్ అనుసంధాన సమయంలో చిరునామాలు తేడా రావడంతో ఈ ప్రక్రియలో సమస్యలు ఎదురవు తున్నాయి. ఇక చనిపోయిన వారు, నకిలీ పేర్లు కూడా భారీగానే ఉన్నట్లు సమాచారం. క్షేత్రస్థాయిలో పలు సమస్యలు ఉన్నప్పటికీ కొత్తకార్డులు లేకున్నా గతంలో కొందరికి ఇచ్చిన ఆహార భద్రతకార్డులు ఆధారంగా రేషన్ బియ్యం పంపిణీ సాగుతోంది. ఇదిలా ఉంటే లబ్ధిదారుల పేరుతో కొందరు రేషన్ డీలర్లు రేషన్ నిల్వలను పక్కదారి పట్టిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఈకేవైసీతో ఇప్పుడు వీటన్నింటికీ చెక్‌పడనుంది. సెప్టెంబరు నెలాఖరుతో ఈకేవైసీకి గడువు ముగిసినా..ఇంకా పెద్దసంఖ్యలో కార్డుదారులు ఈ ప్రక్రియ చేయించుకోకపోవడంతో ప్రభుత్వం డిసెంబరు 31వరకు గడువు పొడిగించింది. అయితే మరోమారు పొడిగింపు ఉండదని, ఇదే చివరి చాన్స్ అని పేర్కొంది. ఈ విషయంలో నిర్లక్ష్యంగా ఉండే కార్డుదారులు భవిష్యత్తులో రేషన్ పొందలేరని స్పష్టం చేసింది. అలాగే ప్రభుత్వపథకాలు పొందే విషయంలో తీవ్రఇబ్బంది పడాల్సి ఉంటుందని హెచ్చరించింది.

# జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు

### జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**



నారాయణపేట జిల్లా వ్యాప్తంగా నెల రోజులపాటు 30 యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పి యోగేష్ గౌతం ఒకప్రకటనలో తెలిపారు. ముందస్తు అనుమతి లేకుండా ర్యాలీలు, సమావేశాలు, బహిరంగ కార్యక్రమాలు, సభలు నిషేధమని తెలిపారు. సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవనీ హెచ్చరించారు.మత విద్వేషాలు రెచ్చగొట్టే వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయనీ అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా నారాయణపేట జిల్లా వ్యాప్తంగా ఈ నెల రోజుల పాటు 30 పోలీస్ ఆక్ట్" అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ తెలిపారు.30 పోలీస్ ఆక్ట్ అమలులో ఉన్నందున జిల్లాలో పోలీసు అధికారుల అనుమతులు లేకుండా ఎలాంటి ర్యాలీలు, సమావేశాలు, ఊరేగింపులు, ధర్నాలు, ఫంక్షన్ హాల్లో కార్యక్రమాలు, బహిరంగ సభలు, ప్రజలు గుమ్మిగుడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేయరాదని తెలిపారు. అనుమతులు లేకుండా పై కార్యక్రమాలు నిర్వహించిన నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు. ప్రజా జీవనానికి ఇబ్బంది కలిగించేందుకు దారి తీసే సమావేశాలు, జన సమూహం చేయడం పూర్తిగా నిషేధమని తెలిపారు. సోషల్ మీడియా నందు అనవసరమైన విషయాలను, మతాల మధ్య చిచ్చు పెట్టే అంశాలను వ్యాప్తి చేసిన వారిపై కేసులను నమోదు చేయబడతాయని తెలిపారు. చట్టపరంగా జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘించినట్లయితే 30 పోలీస్ ఆక్ట్ ప్రకారం శిక్ష అర్హులవుతారని తెలిపారు. నిషేధంలో ఉన్న నిబంధనలు తప్పనిసరిగా అందరూ పాటించాలని ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న ముందస్తు దరఖాస్తు చేసుకునే అనుమతులు తీసుకోవాలని ఎస్పి కోరారు.

మహిళా స్వరాజ్యం
తెలంగాణ
బుధవారం
2 అక్టోబర్ 2024
తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org



# యూనివర్సిటీలో నా ఆలోచనలు




బయట విశాలమైన, మరింత అర్థవంతమైన కార్యక్రమాల్లో నిమగ్నం కావాలన్న ఉద్దేశంతోనే ఆయన దాన్ని ప్రారంభించినట్లున్నారు. మదనపల్లిలో జిడ్డు కృష్ణమూర్తి స్థాపించిన రిషి వ్యాలీ బోర్డింగ్ స్కూల్లో చదువుకున్న ఆయన– సమకాలీన, ఉదార భావాలను బాగా ప్రోత్సహించేవారు. ఓ రోజు ఆయనే మా తల్లిదండ్రులను కలుసుకుని మమ్మల్ని హైవై క్లబ్బుకు పంపించమని కోరారు.

అక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకూ ఆస్కారం లేకుండా తాను చూసుకుంటానని భరోసా కూడా ఇచ్చారు. దీంతో మేం ఆ క్లబ్బులో చురుకుగా పాల్గొనటం తేలికైంది. అక్కడ రకరకాల అంశాలపై చర్చలు జరుగుతుండేవి. తరచూ డిబేట్లు, క్విజ్‌ల్లాంటివి నిర్వహిస్తుండే వాళ్లు. పిల్లల్ని పిక్నిక్‌లకి, గెట్ టుగెదర్‌లకి బయటికి తీసుకెళ్తుండేవారు. ఆడపిల్లలూ, మగపిల్లలూ కలుసుకోవడాన్ని పెద్దగా ప్రోత్సహించని ఈ నగరంలోని యువతకు ఆ క్లబ్బు ఒక పెద్ద వరమనే చెప్పాలి. నాడు అక్కడి పరిచయాలు మున్ముందు రకరకాలుగా భాగస్వాములు కావటానికి చాలామందికి దోహదపడ్డాయి కూడా. ఇలా స్కూల్లో 12వ తరగతి పాసై బయటికి వచ్చే నాటికి నేను చాలా దృఢమైన, ఆత్మవిశ్వాసంగల ఆడపిల్లగా, బయటి ప్రపంచంలో స్వతంత్రంగా వ్యవహరించగలిగే సత్తా ఉన్న యువతిగా ఎదిగాను. ముఖ్యంగా%-% ఏ రకంగా చూసుకున్నా నేను అబ్బాయిలతో సమానమేననీ, వాళ్లకు నేనే రకంగానూ తీసిపోననే నమ్మకం వచ్చింది. బయటకు వెళ్లి వివిధ కార్యక్రమాలలో పాల్గొనడం వల్లనే నాలో ఈ ఆత్మవిశ్వాసం పెరిగింది.

1971లో పాఠశాల చదువు ముగించుకుని బయటికి వస్తున్నప్పుడు– ఇక నేను సాంప్రదాయిక బ్రాహ్మణ ప్రపంచాన్ని వదిలేసి దూరంగా వెళ్లటం తప్పదని, ఆ భారం మోయటం స్త్రీలకి మరీ కష్టమని అర్థమైపోయింది. దాన్నుంచి బయటపడాలంటే స్వతంత్రంగా నేనొక వృత్తిని ఎంచుకోవటమే మార్గమని నిర్ణయానికి వచ్చేశాను. సరిగ్గా ఇదే సమయంలో నాకు కొత్త చిక్కులు వచ్చి పడ్డాయి. స్కూల్లో పెద్ద క్లాసుల్లోకి వచ్చాక నేను గణితంలో మంచి ప్రతిభ కనబరిచాను. ఐఐటీలో చేరాలని ఆశపడ్డాను. ఆ రోజుల్లో సీబీఎస్‌ఈలో టాప్ టెన్ ర్యాంకుల్లో ఉంటే ఐఐటీలో చేరడం సులభమే. నాకు పది లోపు ర్యాంకే వచ్చింది. కానీ ఇంట్లో నాన్న ఒప్పుకోలేదు. ఐఐటీల్లో ఫీజులు భరించలేమనీ, ఆడపిల్లను ఇంటికి దూరంగా వుంచటం తనకి ఇష్టం లేదనీ చెప్పుకొచ్చారు. మేం మద్రాస్ నుంచి హైదరాబాద్‌కు మారుతున్నప్పుడు మెడిసిన్ చదువుతున్న మా పెద్దక్కయ్యని అక్కడే హాస్టల్‌లో చేర్పించక తప్పలేదు. మళ్లీ ఇంకొకర్ని హాస్టల్‌లో చేర్చడం తన వల్ల కాదన్నారు. ఇంట్లో కాస్త ఇబ్బందిగా ఉందన్న విషయం నాకూ తెలుసు. మా ఇంకో అక్కయ్య డిగ్రీ పూర్తవుతూనే చదువు మానేసి ఉద్యోగంలో చేరాల్సి వచ్చింది. నేను ఎన్‌టీఎస్‌ఈ ద్వారా నేషనల్ సైన్స్ టాలెంట్ స్కాలర్‌షిప్ కూడా గెలుచుకున్నాను. దాని కింద డిగ్రీ చదువుతున్నప్పుడు నెలకి రూ. 250, అలాగే పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేసేప్పుడు నెలకు రూ. 450 చొప్పున ఆకర్షణీయమైన మొత్తం స్కాలర్‌షిప్‌గా ఇచ్చేవాళ్లు. అయితే అది సైన్స్‌లో డిగ్రీ చదివే విద్యార్థులకే వర్తిస్తుంది. ఆ డబ్బు ఇంటి అవసరాలకు ఉపయోగపడుతుందనుకున్నారు నాన్న. దానికి తోడు ఆ రోజుల్లో ఐఐటీల్లో సైన్సుల్లో బాచిలర్స్ లేదా మాస్టర్స్ కోర్సులేమీ లేవు. కాబట్టి నాకు ఇంక ఐఐటీల్లో చేరే అవకాశమే లేకుండాపోయింది.

1971లోనే జరిగిన మరో సంఘటన కూడా నా పైన చాలా బలమైన ప్రభావం చూపిందని చెప్పక తప్పదు. ఓ రోజు మా అక్కయ్యని%-% అప్పుడామె వయసు ఇరవై నాలుగేళ్లు%-% ఆమె భర్త దారుణంగా కర్రతో కొట్టాడు. నాకు ఆ అక్కయ్య అంటే ఎంతో ఇష్టం. ఆమె మమ్మల్నందర్నీ చాలా బాగా చూసుకునేది. తను బాగా చదివేది. గణితంలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేసింది, అదీ డిస్టింక్షన్‌లో పాసయింది. అందరితో చక్కగా మాట్లాడుతుంది. ఇంటి పనులు, బయటి పనులన్నీ తనే పొందికగా చేసేది. పెళ్లికి ముందే తను బ్యాంకులో ఆఫీసర్‌గా చేరింది. ఆ రోజుల్లో అది చాలా గొప్ప. అప్పట్లో, అంటే యాభై ఏళ్ల క్రితం అలాంటి పర్యవేక్షక స్థాయి ఉద్యోగాల్లో మధ్యతరగతి మహిళల సంఖ్య చాలా తక్కువగా ఉండేది. 1971లో తనకు పెళ్లి అయింది. ఆ తర్వాత కొద్ది రోజులకే ఈ సంఘటన జరిగింది. వాళ్లది పెద్దలు కుదిర్చిన పెళ్లే. అక్క తన జీతాన్ని ఆయన చేతిలో పెట్టకుండా వేరే అకౌంట్‌లో (కచ్చితంగా అమ్మ ప్రభావమే) వేసుకోవాలనుకుంది. దాంతో భర్త ఆమెను దారుణంగా తిట్టాడు, కర్రతో కొట్టాడు. వాళ్లు మారేడ్‌పల్లిలో మా పక్క వీధిలోనే వుండేవాళ్లు. ఆ రోజు అక్కయ్య తన పసిబిడ్డను చేతుల్లో పెట్టుకుని, కళ్ల వెంట నీళ్లు ధారకడుతుండగా వడివడిగా నడుచుకుంటూ మా ఇంటికి వచ్చింది. అప్పటి వరకూ నేనెన్నడూ అక్కయ్యని అలాంటి స్థితిలో చూడలేదు. తనంత తేలికగా చలించిపోయే రకం కూడా కాదు.

నాకు ఎదురైన మొట్టమొదటి భయానక అనుభవం ఇది. అంతులేని దుఃఖంతో మనసు మొద్దుబారిపోయింది. ఎవరైనా మా అక్కయ్యని ఆ స్థాయిలో ఏడిపించగలరని నేనెప్పుడూ అనుకోలేదు. ఇంట్లో చిన్నవాళ్లం అందరం మౌన ప్రేక్షకుల్లా వుండిపోయాం. ఆ రోజు మమ్మల్ని ఇంట్లో ఒక్కమాట కూడా మాట్లాడనివ్వలేదు. కానీ ఈ సంఘటనకు నేను తీవ్రంగా కదిలిపోయాను. దేనినైనా తలకిందులు చేసేయగల, మన ఉనికినే శూన్యంగా మార్చేయగల శక్తిమంతమైన వ్యవస్థలో ఉంటూ.. ఏమైనా చెయ్యాలనుకోవడం వల్ల ప్రయోజనం ఏముంటుంది? దీనికి తోడు, మారేడ్‌పల్లిలో ఉన్న బ్రాహ్మణ పెద్దలంతా వచ్చి, అటూఇటూ మాట్లాడి, మా అక్కయ్యను మళ్లీ ఆ భర్త దగ్గరకు తీసుకువెళ్లారు. వాళ్లు విడిపోవడం మన సమాజానికే చేటు అన్నారు, దానివల్ల మరి కొందరు యువతులకు స్వతంత్రంగా బతకాలన్న ఆలోచనలు వస్తాయన్నారు. అంతకు ముందు మా అమ్మానాన్నా అక్కయ్యతో 'నీకు ఇష్టం లేకపోతే తిరిగి వెళ్లాల్సిన పని లేదు, నువ్వు ఎప్పటిలా మాతోనే వుండొచ్చు' అన్నారు. కానీ ఆమెను మళ్లీ భర్త దగ్గరకు తీసుకువెళుతుంటే ఇద్దరూ నోరు మెదపలేదు, ఒక్క మాట కూడా మాట్లాడ లేదు. నేనారోజే మనసులో గట్టిగా నిర్ణయించుకున్నాను%-% జీవితంలో పెళ్లనేది చేసుకోకూడదని, పురుషులు చేయగల ద్వేష పూరిత ఘనకార్యాలు వేటికీ కూడా నన్ను నేను గురి చేసుకోకూడదని! పైకి మాత్రం మౌనంగానే ఉండిపోయాను, ఎందుకంటే ఇలాంటి విషయాలు మన ఇంట్లో కూడా చర్చించుకునే పరిస్థితులు లేవు. ఆనాడు తానెదుర్కొన్న ఆ బాధాకరమైన ఘటన నాపైన ఎంతటి ప్రభావం చూపిందన్నది.. ఇప్పుడీ పుస్తకం చదివే వరకూ మా అక్కయ్యకు కూడా తెలిసే అవకాశం లేదు.

హైస్కూలు చదువు పూర్తి చేసుకుని బయటకు వస్తున్నప్పుడు నాకు నేను రెండు వాగ్దానాలు చేసుకున్నాను – ఒకటి, జీవితంలో ఏ పురుషుడి ముందూ సాగిలపడకూడదు. రెండు, నాలోని సామర్థ్యాలను సంపూర్ణంగా వినియోగించు కునేందుకు సకల శక్తులూ ఒడ్డాలి. నాకిక ఆకాశమే హద్దు! 1971లో నేను కోఠీలోని యూనివర్సిటీ వుమెన్స్ కాలేజీలో బీఎస్‌సీ (ఎంపీసీ)లో చేరాను. ఆ క్యాంపస్ చాలా అందంగా ఉండేది. కానీ అక్కడి ప్రధాన భవనాన్ని ఎప్పుడో 1798–1805 మధ్య హైదరాబాద్ సంస్థానంలో బ్రిటిష్ రెసిడెంట్‌గా పనిచేసిన కర్నల్ జేమ్స్ అకిలెస్ కిర్క్‌పాట్రిక్ నిర్మించాడట. దాంతో నేను చేరేటప్పటికే ఆ భవనం చాలా వరకూ శిథిలావస్థకు చేరుకుంది.

కొన్ని తరగతి గదుల గోడలు పెచ్చులూడి వేలాడుతుండేవి. దూలాల నిండా లెక్కలేనన్ని పావురాలు. పైకప్పు చాలాచోట్ల లీకయ్యేది. అక్కడక్కడ కొంత భాగం కూలి కూడా పోతుండటంతో మమ్మల్ని అటువైపు వెళ్లనిచ్చే వారు కాదు. మా తరగతులన్నీ ఎక్కువగా వెనకవైపున ఉన్న, ఒకప్పటి ఏనుగుల శాలల్లో నిర్వహిస్తుండేవాళ్లు. మొదట్లో అసలా ప్రాంగణం మొత్తం 60 ఎకరాలకు పైగా విస్తరించి వుండేదట. మేం చదువుకునే నాటికి అది 42 ఎకరాలకు కుచించుకుపోయింది. భవనం మాట అటుంచి, అసలు నాకా కాలేజీ వాతావరణమే చాలా నిరాశాజనకంగా అనిపించేది. ఆడపిల్లలూ, మగపిల్లలంతా కలిసి హాయిగా చదువుకునే స్కూలు నుంచి వచ్చిన నాకు ఆ ఆడపిల్లల కాలేజీలో ఊపిరి ఆడనట్లుండేది. పైగా ఆ అమ్మాయిల్లోనూ రెండు గ్రూపులు. ఒకరంటే ఒకరికి పడకపోవటం లాంటిదేం లేదుగానీ ఏ గ్రూపు వాళ్లు ఆ గ్రూపుకే అతుక్కుపోయి ఉండేవాళ్లు. ముస్లిం అమ్మాయిలు బురఖాలు వేసుకుని వచ్చేవాళ్లు. కాలేజీ గేటు దగ్గరకు రాగానే వాటిని తీసి, దాచిపెట్టేసి చుట్టుపక్కల సినిమా థియేటర్లలో మార్నింగ్ షోలకు వెళ్లిపోయేవాళ్లు, లేదంటే కోఠీలోని తాజ్‌మహల్ హోటల్లో కూర్చునే వాళు.. నా అమాయకత్వానికి ఇదంతా కాస్త చిత్రంగానూ, చికాకుగా కూడా అనిపించేది%-% మగవాళ్ల చూపులను తప్పించుకోవాలనే అనుకుంటే ఆ అమ్మాయిలు ఇంట్లోనే వుండి పోవచ్చుకదా అనుకునేదాన్ని. అప్పట్లో నగరంలో ఉడిపి బ్రాహ్మలు నడిపే తాజ్‌మహల్ హోటళ్లు నాలుగు ఉండేవి, నాలుగూ వేటికవే ప్రత్యేకం. సికింద్రాబాద్ తాజ్ అంటే కుర్రకారుకు ప్రాణం. నారాయణగూడ తాజ్ యువ అభ్యుదయవాదుల అడ్డా. కోఠీలోని తాజ్ కేమో ఎక్కువగా అమ్మాయిలు వెళుతుండేవాళ్లు. ఇక అబిడ్స్ తాజ్ అన్ని రకాల వారితో ఎప్పుడూ కిటకిటలాడుతుండేది.

ఆ రోజుల్లో నా పరిస్థితి చెప్పాలంటే%-% తీవ్రరితనం చాలా జాస్తిగా ఉన్న హిందూ ఆడపిల్లని! విషయం ఏద్కైనా సరే, చాలా వేగంగా నిర్ణయానికి వచ్చేసేదాన్ని. ఎక్కడ్కైనా సరే అధికారాన్నీ, పెత్తందారీతనాన్నీ ఎదిరించాలంటే అందుకు%-% ప్రత్యక్షంగా సంఘర్షణకు దిగటం నుంచి సంప్రదింపులు, చర్చలు, తిరుగుబాటు వరకూ.. రకరకాల మార్గాలుంటాయని నాకు అప్పటికి తెలీదు. అది తెలుసుకోవటానికి చాలాకాలమే పట్టింది. తర్వాత్తర్వాతి కాలంలో నేను నక్సలైట్లలో చేరినప్పుడు నాన్న తీవ్రంగా వ్యతిరేకిస్తుంటే%-% ఆయన దగ్గర స్వయంగా నేనీ సంప్రదింపులు, తిరుగుబాటు పంథాలనే అనుసరించాను. ఇక కాలేజీలో హిందూ అమ్మాయిలంతా ఎప్పుడూ క్లాసు పుస్తకాల్లోనే తలలు దూర్చుకుని కూర్చునే వాళ్లు. వేరే పుస్తకాలవైపు కన్నెత్తి కూడా చూసేవాళ్లు కాదు. ఇలా ఆ కాలేజీలో చదివిన ఏడాది కాలమూ నాకు పరమ దుర్భరంగా గడిచిందనే చెప్పాలి. హాయిగా ఐఐటీలో చేరాల్సిన దాన్ని, అనవసరంగా మా వాళ్లు అడ్డుపడి చెడగొట్టారని నెలల తరబడి బాధపడటం తప్పించి.. ఆ కాలేజీ రోజుల గురించి నాకు మరేం గుర్తు లేదు!

ఒకే ఒక్క ఊరట ఏమిటంటే, ఆ కాలేజీలో నాకు కొందరు బ్రాహ్మణేతరులు, సంప్రదాయాల పట్ల అంత పట్టింపుల్లేనివారు మంచి స్నేహితులయ్యారు. వారిలో తప్పకుండా చెప్పుకోవాల్సింది సుమీత్ సిద్ధు అనే సిక్కుల అమ్మాయి గురించి. తను చాలా నిరాడంబరంగా, స్థిరంగా వుండేది. బహిష్టు నొప్పులు నన్ను ఎక్కువగా బాధిస్తుంటే బలవంతంగా నా చేత కాస్త ఎక్కువ దూరం నడిపించి, అవి తగ్గిపోయేలా చేసేది. మా బృందంలో ఇంకా గీతా పటేల్, కిరణ్ మిర్‌చందాని కూడా వుండేవాళ్లు గానీ.. నేను ఒక్క సుమీత్ సిద్ధూతోనే చాలా ఏళ్ల పాటు స్నేహాన్ని కొనసాగించగలిగాను. మేం తరచూ ఆమె ఇంట్లోనే కలుసుకునేవాళ్లం. వాళ్లు ఆర్‌ఆర్‌లాబ్స్ (రీజినల్ రీసెర్చ్ లాబొరేటరీస్) క్వార్టర్లలో ఉండే వాళ్లు. పెద్ద విశాలమైన ఇల్లు, దాంట్లో సుమీత్‌కు ప్రత్యేకంగా ఒక గది వుండేది. నా స్నేహితుల్లో చాలామంది కుటుంబాలు మాకంటే చాలా సంపన్నమైనవి, భిన్నంగా కూడా ఉండేవి. వాళ్లతో గడపటం వల్ల నేను చాలా విషయాలు తెలుసుకున్నాను, నేర్చుకున్నాను కూడా. వాళ్ల ఇళ్లలో వ్రతాలు, తంతులు, మతపరమైన కార్యక్రమాల వంటివి దాదాపు ఉండేవి కాదు. బహుశా, వాళ్ల వర్గ నేపథ్యాలే అందుకు కారణం కావచ్చు. తల్లిదండ్రులతో వాళ్ల సంబంధాలు స్నేహపూర్వకంగా వుండేవి. సంప్రదాయాల బరువు, ఆ భారం మోయాల్సిన అవసరం లేకపోవటం వల్లనే కావొచ్చు, వాళ్లు స్వేచ్ఛాయుతంగా, కొంత హేతుబద్ధమైన జీవితం గడుపుతున్నారనిపించేది. ఉదాహరణకు, వాళ్లు అదే పనిగా ప్రతిరోజూ బట్టలు ఉతుక్కునేవాళ్లు కాదు, వాటిని బయట గాలికి ఆరేసే వాళ్లు. ఒక రోజు స్నానం చేయకపోతే వాళ్లింట్లో మిన్నేమీ విరిగి మీద పడదు. వాళ్లు తినే తిండి కూడా ఆసక్తిగా వుండేది. ఓ రోజు ఛోళే భతూరే తింటే, మరో రోజు అండా భుర్జీ, ఇంకో రోజు ఆలూ పరాఠా.. ఇలా వుండేది వాళ్ల మెనూ. భోజనం తర్వాత ఎప్పుడూ పాయసమే కాదు.. పుచ్చకాయ ముక్కలతో కస్టర్డ్, శ్రీఖండ్ లేదా చాక్లెట్ కేక్.. ఇలా రకరకాలుండేవి. వాళ్లు తమ బంధువుల్లో మగపిల్లలతో కూడా సన్నిహితంగా మెలిగేవారు. కానీ చాలా బ్రాహ్మణ కుటుంబాల పరిస్థితి ఇందుకు పూర్తి భిన్నం. అన్నీ విభజనలే! మా ఇంట్లో అయితే అమ్మ ప్రతి రోజూ.. 'ఏ మగాడినీ నమ్మొద్దు, చివరికి మీ సొంత తండ్రిని కూడా! పొరపాట్న ఎవరన్నా అబ్బాయి పక్కన కూర్చున్నారో మీకు గర్భం వచ్చేస్తుంది.. జాగ్రత్త' అని మా ఐదుగురు

అనువాదకురాలు :
**ప్రభాకర్ మంధార**
హైదరాబాద్

రేపటి సంచికలో



## మంత్రి ఉత్తమ్‌కుమార్‌కు శేరిలింగంపల్లి ఎమ్మెల్యే పరామర్శ

**శేరిలింగంపల్లి, అక్టోబర్ 01 (జనంసాక్షి) :** రాష్ట్ర మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి పితృవియోగం జరిగిన నేపథ్యంలో రాష్ట్ర ప్రజాపద్దుల కమిటీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ మంగళవారం ఆయన స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధి శేరిలింగంపల్లి డివిజన్ మసీదు బండలోని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఇంటికి మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి తరలివెళ్లి మంత్రి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. మంత్రి తండ్రి ఈ మధ్యనే మరణించిన నేపథ్యంలో పీఏసీ చైర్మన్ ఆయన ఇంటికి వెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కుటుంబ సభ్యులను కలుసుకొని ఆయన తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబానికి సంఘీభావాన్ని ప్రకటించారు. అనంతరం ఉత్తంకుమార్ రెడ్డి తండ్రి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అరికెపూడి గాంధీ మాట్లాడుతూ ఉత్తంకుమార్ రెడ్డి ఒక కమిట్మెంట్ ఉన్న మంత్రి అని, మంత్రి తన తండ్రి మరణంతో జరిగిన మానసిక కొంగుబాటు నుండి వీలైనంత త్వరగా తేరుకొని జనజీవన స్రవంతిలోకి రావాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి పెట్టండి



- స్పీకర్‌పై అన్న మాటలను వెనక్కి తీసుకుంటున్నాం
- విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు

**మర్పల్లి అక్టోబర్ 01 (జనంసాక్షి) :** అధికార పార్టీ కాంగ్రెస్ నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి సాధించాలని, స్పీకర్ పై మాట్లాడిన మాటలను మేము వెనక్కి తీసుకుంటున్నాం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి మధుకర్ లు అన్నారు. మంగళవారం మర్పల్లి మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ విమర్శలు మానుకొని అభివృద్ధిపై దృష్టి సాధించాలని, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేసే విధంగా చూడాలని అన్నారు. వ్యక్తిగత విషయాలపై మాట్లాడరాదని, ప్రజలన్నీ గమనిస్తున్నారన్నారు. ప్రతిపక్ష నేతలగా అధికార పార్టీని ప్రశ్నిస్తూనే ఉంటామని రైతులకు ఇచ్చిన హామీ రైతుబంధు ఎకరానికి 15000/- ఇస్తామని, మహిళలకు నెలకు 2500/- వెంటనే నెరవేర్చండి అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ మోహన్ రెడ్డి, బంటు రమేష్, మిత్ర, మధుకర్, కాజా, తదితరులు పాల్గొన్నారు..

## గడువు ముగిసిన ఆహార పదార్థాల రీసైక్లింగ్

- తినే ఆహార పదార్థాలను కల్తీ చేస్తున్న ముఠా
- గుట్టు రట్టు చేసిన ఎస్ఓటి ఆర్‌జీఐఎ పోలీసులు
- ఇద్దరు నిందితుల అరెస్టు



**శంషాబాద్, అక్టోబర్ 1 (జనంసాక్షి) :** గడువు ముగిసిన ఆహార పదార్థాల రీసైక్లింగ్ గుట్టు రట్టు చేసిన ఘటన శంషాబాద్ ఆర్‌జిఐఎ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం జరిగింది. స్టేషన్ హౌస్ ఆఫీసర్ కె. బాలరాజు తెలిపిన వివరాల ప్రకారం శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని సాతంరాయి సింప్లెక్స్ సమీపంలో బాలాజీ ఇండస్ట్రీస్ లో గడువు ముగిసిన చిల్లీ సాసు, పసుపు పౌడర్లో కొత్త గా రసాయనాలు ,కలర్స్ కలిపి కొత్త ప్యాకెట్లు తయారు చేస్తున్నారాని. పక్కా సమాచారం అందుకున్న ఎస్ఓటీ , ఆర్‌జిఐఎ పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించారు. కొత్తగా తయారు చేస్తున్న రూ. 24,500/– విలువైన చిల్లి సాసు , పసుపు పౌడర్‌లో రసాయనాలను కలుపుతున్న వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. తయారు చేస్తున్న నిందితులు రాజేంద్రనగర్ శివరాంపల్లి కి చెందిన రాజేష్ ఉపాధ్య (32) బేగంబజార్ నాంపల్లి కి చెందిన రామ్ తివారి (31)లను పోలీసులు అదుపులోకి తీసుకుని దర్యాప్తు కొనసాగిస్తున్నారు. తినే ఆరు పదార్థాలో అనేక రసాయనాలను కలుపుతూ ప్రజల ఆరోగ్యల పట్ల చెలగాటమాడుతున్న ఇలాంటి వ్యక్తుల పట్ల కఠిన శిక్షలు నమోదు చేసి శిక్షలు వేయాలని స్థానికులు కోరారు.





## తెలంగాణలో కాంగ్రెస్ అరాచక పాలన

- బెల్గాం ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర బిజెపి సభ్యత్వ ఇంచార్జ్ అభయ్ పాటిల్
- బీజేపీ ముఖ్య శ్రేణులకు దిశా నిర్దేశం
- హాజరైన బిజెపి నేతలు కొల్లి మాధవి, బొక్కా నర్సింహారెడ్డి, శ్రీ వర్ధన్ రెడ్డి, అందె బాబయ్య, పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, పద్మజా రెడ్డి తదితరులు




**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 01 (జనంసాక్షి) :** తెలంగాణలో కాంగ్రెస్ అరాచక పాలన అని పేద ప్రజల ఆస్తులను కూలగొడుతూ విధ్వంసం సృష్టిస్తున్నారని, హైడ్రా కూల్చివేతల్లో ప్రజలకు ఒక న్యాయం, తన సోదరుడికి మరో న్యాయం అంటూ కర్ణాటక రాష్ట్ర బెల్గాం బిజెపి ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర బిజెపి సభ్యత్వాల నమోదు కార్యక్రమ ఇంచార్జ్ అభయ్ పాటిల్ విమర్శించారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని ఏపీ కాంప్లెక్స్ లో బిజెపి ముఖ్య నాయకులకు ఎమ్మెల్యే అభయ్ పాటిల్ సభ్యత్వాల నమోదు కార్యక్రమంలో దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభయ్ పాటిల్ మాట్లాడుతూ .. తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనాలోచిత నిర్ణయాల వల్ల హైడ్రాను ప్రవేశపెట్టి పేద ప్రజలకు ఉపన్యాయం తన సొంత సోదరుడికి మరో న్యాయం చేస్తూ అన్యాయం చేస్తున్నారని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఆరు గ్యారెంటీ ల హామీ ఇచ్చి మోసం చేశారని మొత్తం హామీలను నెరవేర్చలేకపోయారని విమర్శించారు. గడపదేళ్లు టిఆర్ఎస్ కుటుంబ పాలన అవినీతి అప్పుల రాష్ట్రంగా మార్చితే నేటి కాంగ్రెస్ పాలన ఘోర వైఫల్యాలతో కొనసాగుతుందని ఆరోపించారు. రాబోయే సంస్థ గత ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీని బలపరచాలని పిలుపునిచ్చారు. గత సభ్యత్వ నమోదు ద్వారా 11 లక్షల సభ్యత్వం ఉంటే ఇప్పుడు ఆ మార్క్ దాటిపోయిందని ఆయన అన్నారు. దీనికి కారణం కాంగ్రెస్ పాలనపై ప్రజలు విసుగెత్తారని వాళ్లు మార్పు కోరుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. మోడీ విధానాలతో దేశంలోని అన్ని రాష్ట్రాల్లో బిజెపిని ప్రజలు స్వచ్ఛందంగా బలపరుస్తున్నారని పేర్కొన్నారు.

మహిళలు యువత రైతులు అన్ని వర్గాలను సభ్యత్వ నమోదు సందర్భంగా కలిసి వారిని పార్టీలోకి ఆహ్వానించాల్సిన అవసరం పెద్ద ఎత్తున ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొల్లి మాధవి, రంగారెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి, అంతే బాబయ్య పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి శ్రీనివాస్ పద్మజా రెడ్డి, చెంది మహేందర్ రెడ్డి కక్కునూరి వెంకటేష్ గుప్తా, కమ్మరి భూపాల చారి తదితరులు పాల్గొన్నారు..

## కాలనీ సమస్యలు పరిష్కరించండి..



**శంకర్‌పల్లి, అక్టోబర్ 01(జనంసాక్షి)** స్వచ్ఛత హి సేవ సేవ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మున్సిపల్ పరిధిలో గల 11వ వార్డులో గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కాలనీవాసులు కాలనీలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా డ్రైనేజీ, సిసి రోడ్లు,లాంటి సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. కమిషనర్ శ్రీనివాస్ స్పందిస్తూ.. ప్రాధాన్యత క్రమంలో సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ శ్రీనివాస్, కౌన్సిలర్ శ్రీనాథ్ గౌడ్, మహబూబ్ హుస్సేన్,షోయబ్, అబ్దుల్, రెహమాన్, సద్దాం, మరియు సిబ్బంది తదితరులు ఉన్నారు.

## గురునానక్ విద్యాసంస్థలో జాతీయ స్థాయి అండర్ 25 సమ్మిట్




**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 01(జనం సాక్షి) :** ఇబ్రహీంపట్నం లోని గురు నానక్ విద్య సంస్థలు, యూనివర్సిటీ సంయుక్తంగా జాతీయ స్థాయి "అండర్ 25 సమ్మిట్"ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం విద్యార్థులు వారి వారి నిర్దిష్ట డొమైన్‌కు మాత్రమే పరిమితం కాకుండా పరిపూర్ణ వ్యక్తిత్వాన్ని అభివృద్ధి చేసుకుని వారిలో ఉన్నటువంటి సాంకేతిక పరిజ్ఞానం ద్వారా నూతన ఆవిష్కరణలను ఆవిష్కరింప చేసే దిశగా వారిని తీర్చి దిద్దే వేదికగా నిర్మాణం చేయడం. కార్యక్రమంలో యువ ప్రతిభావంతులైన విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించడం జరిగింది. సదస్సుకు అతిధులుగా అరవింద్ కృష్ణ, ప్రముఖ అంతర్జాతీయ బాస్కెట్‌బాల్ క్రీడాకారుడు మరియు చలనచిత్ర నటుడు, మరియు వర్ధమాన యువ నేపథ్య గాయకులలో ఒకరైన కునాల్ కిషోర్ తన గాత్రం తో విద్యార్థులను అలరిస్తూ వారి సందేహాలను నివృత్తి చేయడంతోపాటు విజయవంతమైన కెరీర్‌కు వ్యూహాలను ఎలా రూపొందించుకోవాలి వాటిని అమలు చేసే విధంగా ఏవిదంగా సన్నద్ధం కావాలి అనే అంశాలపై వివరణ ఇచ్చారు ఈ కార్యక్రమం ను ఉద్దేశించి విద్యాసంస్థల వైస్ చైర్మన్ గురు నానక్ విశ్వ విద్యాలయ ఛాన్సలర్ జీఎస్ కోహ్లి, విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్, యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ హెచ్ ఎస్ సైని మాట్లాడుతూ అతిథులుగా విచ్చేసిన క్రీడారంగా మరియు చలన చిత్ర రంగానికి సంబందించిన వారికి అభినందనలు తెలుపుతూ విద్యార్థులు వారి వారి కెరీర్ లో ఉన్నత విజయాలు సాధించేలా అందుకు అనుగుణంగా వారి వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించి భవిష్యత్తులో నూతన ఆవిష్కరణలను ఆవిష్కరించే దిశగా తమ సంస్థ అనుభవజ్ఞులైన అధ్యాపకుల పర్యవేక్షణలో విద్యార్థులకు శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నామని వివరించారు.కార్యక్రమంలో డైరెక్టర్ డాక్టర్ శ్రీనాథ రెడ్డి, డాక్టర్ సంజీవ్ శ్రీవాస్తవ, ప్రిన్సిపాల్ డాక్టర్ కే వెంకట రావు, జాయింట్ డైరెక్టర్ డాక్టర్ పార్థసారదే, మిస్టర్ వినయ్ చోప్రా, డైరెక్టర్ కార్పొరేట్ రిలేషన్స్ ఇతర విభాగ అధిపతులు సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
బుధవారం
02 అక్టోబర్ 2024
తెలంగాణ

# ప్రతి ఒక్కరూ వయో వృద్ధులను గౌరవించాలి

- వయోవృద్ధులకు జిల్లా కేంద్రంలో సంక్షేమ భవన నిర్మాణం
- జనరల్ హాస్పిటల్ నందు వయోవృద్ధుల కొరకు ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు
- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):** ప్రతి ఒక్కరూ వయోవృద్ధులను గౌరవంగా చూడాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరం నందు జిల్లా సంక్షేమ శాఖ ద్వారా అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కలెక్టర్ అదనపు కలెక్టర్ బిఎస్.లతతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తల్లిదండ్రుల పోషణ ,సంరక్షణ చట్టంపై అవగాహన కలిగి ఉండాలని, వయోవృద్ధులు ఆరోగ్యం,ఆస్తిని ఎప్పుడూ కాపాడుకోవాలని తెలిపారు. సూర్యాపేట పట్టణంలో వయోవృద్ధుల సంక్షేమం కొరకు భవన నిర్మాణాన్ని డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు. వయోవృద్ధుల కొరకు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నందు ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేస్తామని, వయోవృద్ధులు ఆస్పత్రికి వెళ్ళి నప్పుడు వారిని సంప్రదించాలని కోరారు. ఈసారి జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో చాలా మంది తమను కొడుకులు పోషించడం లేదని తల్లిదండ్రులు రావడం చాలా బాధ వేసిందని ఈ సందర్భంగా తెలిపారు. ప్రతి శుక్రవారం వయోవృద్ధులు ఆర్డీవో కార్యాలయంలో తమ సమస్యలపై దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. వయోవృద్ధుల సమస్యలను, మెయింటినెన్స్ ఆర్డీవోలు చూస్తారని,వారి ఆస్తి,భూముల మార్పిడి, జిల్లా అప్పిలేట్ ట్రిబునల్స్ కలెక్టర్ తో సమస్యలు పరిష్కరించినట్లు తెలిపారు. ప్రతి రెవెన్యూ డివిజన్ కి ఒక కమిటీ ఏర్పాటు చేసి వయోవృద్ధుల సమస్య లను సత్వరం పరిష్కరిస్తామని అన్నారు. వయోవృద్ధులకు నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న వయోవృద్ధులందరికీ కలెక్టర్ స్వయంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో డిడబ్ల్యుఓ నర్సింగరావు, ఆర్డిఓ వేణుమాధవ్, డిఎస్పి రవికుమార్, వయోవృద్ధుల సంఘం అధ్యక్షులు రాంబాబు, సెక్రటరీ అమీర్ ఖాన్, ఓల్డ్ ఏజ్ హోమ్ ఇన్చార్జ్ సత్యనారాయణ, విజయమ్మ ,సావిత్రమ్మ, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు చర్యలు

- రోడ్డు ప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతాలను గుర్తించి నివారణ చర్యలకై దత్తత తీసుకున్న పోలీస్ అధికారులు
- జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్



**నల్గొండటౌన్, అక్టోబర్ 01(జనంసాక్షి):** జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ చర్యల్లో భాగంగా నలగొండ జిల్లా ఎస్పీ నిత్యం ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రజల విలువైన ప్రాణాలు కాపాడుటకు చర్యలు చేపడుతూ ప్రమాదాలకు గల కారణాలను ఎప్పటికప్పుడు సంబంధిత అధికారులతో సమీక్షిస్తూ నివారణ చర్యలు తీసుకోవడం జరుగుతుంది. జిల్లాలోని నేషనల్ హైవే ,స్టేట్ హైవే, ఆర్ అండ్ బి మరియు పంచాయతి రాజ్ రోడ్లపై ఉన్న బ్లాక్ స్పాట్ లను గుర్తించి జిల్లా స్థాయి అధికారి జిల్లా ఎస్పి నల్లగొండ మండలం, అడిషనల్ ఎస్పీ, వేములపల్లి మండలం,నల్లగొండ డీఎస్పీ కేతపల్లి మండలం, మిర్యాలగూడ డిఎస్పి మిర్యాలగూడ మండలం, దేవరకొండ డిఎస్పి చింతపల్లి మండలాలను దత్తత తీసుకొని వారం వారం సందర్శిస్తూ సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ ప్రమాదాలు చర్యల పై రాష్ట్ర రహదారుల సంబంధిత అధికారులకు నివేదిక పంపుతూ అవసరమైన చర్యలు చేపట్టడం జరుగుతుంది. దీనిలో భాగంగా జిల్లా ఎస్పీ నల్లగొండ మండలం అద్దంకి రోడ్డు చర్లపల్లి బైపాస్,బ్లాక్ స్పాట్ సందర్శించి పరిశీలించి ప్రమాదాల కారణాలను గుర్తించి అక్కడ అవసరమైన వేగ నియంత్రణ సూచికలు, బొల్లార్సు రేడియం స్టడ్స్, బ్లింకింగ్ లైట్స్, రేడియం స్టిక్కర్స్,సర్వీస్ రోడ్లు, పాదచారులు రక్షణ గోడలు పై సంబంధిత అధికారులతో మాట్లాడి పనులు ప్రారంభించడం జరిగింది. దీనిలో భాగంగా ఈ రోజు అదే రహదారి వెంట ఉన్న తరుచూ చెర్వు గట్టు వద్ద భక్తులు రోడ్డు దాటి క్రమంలో అధిక ప్రమాదాలు జరుగుతు ఎల్లారెడ్డి గూడెం చెర్వుగట్టు వద్ద,మరియు అనపర్తి 12 వ బ్యాటలియన్ వద్ద పరిసిలించి ప్రమాదాల నివారణ కు చర్యలు చేపట్టడం జరుగు తున్నాయి. అంతే కాకుండా జిల్లా రహదారుల వెంట ఉన్న గ్రామాల్లో పోలీసు కళాజాత బృందం ద్వారా ఎప్పటికప్పుడు రోడ్డు ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించున్నారు. రహదారి వెంట ఉన్న ఉన్న గ్రామాలలో విలేజి రోడ్ సేఫ్టీ కమిటీలను ఏర్పాటు చేసి వారి ద్వారా కూడా ప్రమాదాలు జరగకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుచున్నది. ఈ కార్యక్రమంలో యస్.పి వెంట నల్లగొండ డీఎస్పీ శివ రాం రెడ్డి, రూరల్ యస్. ఐ సైదా బాబు, యస్.ఐ నార్కట్ పల్లి క్రాంతి డిటీఆర్బి రిటైర్ సిఐ అంజయ్య మరియు రోడ్డు సేఫ్టీ ఇంజనీర్లు పాల్గొన్నారు.

# తల్లితండ్రులను పట్టించుకోని పిల్లలపై చర్యలు

- తల్లిదండ్రులను జాగ్రత్తగా చూసుకోకపోతే చట్టపరమైన చర్యలు
- వయోవృద్ధుల పట్ల ప్రత్యేక శ్రద్ధ సంక్షేమం కోసం పాటుపడాలి
- సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది
- కలెక్టర్ హనుమంత్ కి జండేగా





**భువనగిరి కలెక్టరేట్ ,అక్టోబర్ 1 (జనంసాక్షి):** వృద్ధుల సంక్షేమం కోసం అనేక చట్టాలు వచ్చాయని వాటిపై వృద్ధులకు అవగాహన కల్పించి వారికి న్యాయం చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ హనుమంతు కే. జెండగే అన్నారు. మంగళవారం రోజున కలెక్టరేట్ సమావేశ మందిరంలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలనగావించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ వృద్ధాప్యంలో తల్లిదండ్రుల చూసే బాధ్యత పిల్లలపై ఉందని, పిల్లలు తమ తల్లి దండ్రులకు ప్రేమ, ఆప్యాయతలను పంచాలన్నారు. పిల్లలు వారి తల్లిదండ్రులను చూడకపోతే మెయిన్టెనెన్స్ ట్రిబ్యునల్ కు దరఖాస్తు చేసుకోవచ్చునని అన్నారు. సీనియర్ సిటిజన్ సంరక్షణ చట్టం 2007లో రావడం జరిగిందని అన్నారు. ఈ చట్టం ప్రకారం పిల్లలు తమ తల్లిదండ్రులను ఆర్థికంగా, శారీరకంగా, ఆరోగ్యం పరంగా పర్యవేక్షించాల్సిన బాధ్యత పిల్లల పై ఉందన్నారు. సీనియర్ సిటిజన్స్ కు పెన్షన్ ఆరోగ్య బీమా వంటి సౌకర్యాలు ప్రభుత్వం కల్పించిందన్నారు. విలువలతో కూడిన సంస్కృతి, సాంప్రదాయాలు పిల్లలకు నేర్పించాలని కలెక్టర్ సూచించారు. తల్లిదండ్రుల బాధ్యత పిల్లలదేనని వారిని జాగ్రత్తగా చూసుకోవాలని లేనిచో చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వయో వృద్ధుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతూ వారి సంక్షేమం కోసం పాటుపడాలని ఆయన అన్నారు. వయో వృద్ధులకు సంబంధించిన ప్రతి సమస్య పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. వృద్ధుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, వయో వృద్ధులను ప్రేమతో చూసుకోవాల్సిన బాధ్యత పిల్లల పైన ఉందని అన్నారు. 1991 వ సంవత్సరం అక్టోబర్ 1వ తేదీని వయో వృద్ధుల దినోత్సవంగా జరుపుకోవడం జరుగుతుందని అన్నారు. వయో వృద్ధులు పిల్లలకు ఎవరూ భారం ,బరువు కాకూడదని , ఉమ్మడి కుటుంబ వ్యవస్థ, మన సాంప్రదాయమని పిల్లలకు తెలియజేయాలన్నారు. తల్లిదండ్రులకు పోషణ చట్టాల పై మండలా లలో అవగాహన కల్పించాలన్నారు. అనంతరం జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్ మాట్లాడుతూ తల్లి దండ్రులు తమ పిల్లలకు ఆస్తి రాసిచ్చేటప్పుడు చాలా జాగర్తగా వహించాలని సూచించారు. వయో వృద్ధులు ఎవరైనా ఇబ్బందులకు గురైతే అప్పీల్ చేయాలనీ, ఈ చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామీణ ప్రాంతాలలో ఉమ్మడి కుటుంబ వ్యవస్థ ఉండేదని అన్నారు. ప్రస్తుతం గ్రామాలలో 60 సంవత్సరాలు పైబడిన వారు మాత్రమే కనిపించడం జరుగుతుందని అన్నారు. గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు, పిల్లలు చూడని తల్లిదండ్రులకు చట్టం రక్షణ కల్పించడం జరుగుతుందని, చట్టాలపై వారికి అవగాహన కల్పించాలని కోరారు. వయోవృద్ధులు భారం కాకుండా మన ఇంటి సంపద అనుకోవాలన్నారు,. రెవెన్యూ ద్వారా వయోవృద్ధులకు రక్షణ కవచం గా పనిచేస్తుందన్నారు పిల్లలకు తల్లిదండ్రుల పట్ల అవగాహన కల్పించాలని ఆయన కోరారు. సీనియర్ సిటిజన్ అసోషియేషన్ సభ్యులను కలెక్టర్ సన్మానించారు. అనంతరం వయవృద్ధులతో ప్రతిజ్ఞ చేయించారు.. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కె నరసింహా రావు. యాదగిరిగుట్ట ఏసిపి రమేష్ డిఎంఎండ్ హెచ్ ఓ యశోద భువనగిరి ఆర్డీవో అమరేందర్. చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి. సీనియర్ సిటిజన్ అసోసియేషన్ సభ్యులు బాలేశ్వర్. పోలి శంకర్ రెడ్డి. రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు కే మోహన్ రెడ్డి. బాలరాజు. సూపర్డెంట్ శశికళ సిడిపివోలు స్వరాజ్యం. శైలజ .జ్యోత్స్న. రమ సమీరా మీర్జా. జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా స్థాయిలో అండర్ 14కు సెలెక్ట్ అయిన నిహాల్ నాయక్



**టేకులపల్లి, అక్టోబర్ 1 (జనంసాక్షి):** గిరిజన ఉన్నత ఆశ్రమ పాఠశాల కోయగూడెంలో చదువుతున్న విద్యార్థి జరుపుల నిహాల్ నాయక్ ఎనిమిదవ తరగతి చదువుతున్నాడు. ఉమ్మడి ఖమ్మం జిల్లా నందు అండర్ 14 క్రికెట్ ఆటల పోటీల్లో సెలెక్ట్ అయ్యాడు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం, పిడి మోతిలాల్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. అండర్ 14 క్రికెట్లో రాణిస్తున్న నిహాల్ నాయకును పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బి అమర్ సింగ్, బి నాగేశ్వరరావు, బి తారాబాయి, రాజు, ఏం బాల రాజు, బి మోతిలాల్, డి రమాదేవి, సిహెచ్ జానకి, కే లక్ష్మీనారాయణ, కే రాంబాబు, బి మంగమ్మ, ఎస్ బాల, ఎన్ హరిదాసు, బి వెంకటేశ్వర్లు, జే సామ్య, భూక్య కిషోర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థి ఈ నెలలో ఏడో తారీఖు జరిగే అండర్ 14 ఫైనల్ గేమ్ కి గద్వేల్ కి చేరుకొని పాల్గొంటారని తెలిపారు.



# ప్రయోగాత్మక సర్వేను పక్కాగా జరిపించాలి

## ఫ్యామిలీ డిజిటల్ కార్డుల అక్టోబర్ 3 నుంచి పైలెట్ ప్రోగ్రాం

## కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ లో సమీక్ష

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సిఎస్ శాంతి కుమారి



Telangana Development Planning Society

Today's Rainfall(mm) from 01/10/2024 08:30Hrs to 01/10/2024 18:00Hrs in Yadadri-Bhongir district

| S.No | District | Mandal | Location | Rainfall(mm) |
|---|---|---|---|---|
| 1 | Yadadri Bhuvanagiri | Rajapet | Rajapet | 22.5 |
| 2 | Yadadri Bhuvanagiri | Alair | Kolanupaka | 15.8 |
| 3 | Yadadri Bhuvanagiri | Rajapet | Pamukunta | 2.5 |

Extremely Heavy | Very Heavy | Heavy | Moderate | Light | Very Light



**భువనగిరి కలెక్టరేట్ ,అక్టోబర్ 1 (జనంసాక్షి):** రాష్ట్రంలో ఫ్యామిలీ డిజిటల్ కార్డుల జారీ కోసం ప్రయోగాత్మకంగా ఈ నెల 3 వ తేదీ నుండి పైలెట్ ప్రోగ్రామ్ కింద చేపట్టనున్న ప్రయోగాత్మక సర్వేను పక్కాగా జరిపించాలని రాష్ట్ర రెవెన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ.శాంతికుమారి సూచించారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డుల సర్వే, నగరాలు, పట్టణ ప్రాంతాల విస్తరణకై ప్రతిపాదనలు, భూముల క్రమబద్ధీకరణ (ఎల్ఆర్ఎస్) దరఖాస్తుల సత్వర పరిష్కారం, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపు కోసం అర్హులైన లబ్ధిదారుల ఎంపిక, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు తదితర అంశాలపై మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయా జిల్లాల కలెక్టర్లతో మంత్రి పొంగులేటిశ్రీనివాస రెడ్డి , సీ.ఎస్ శాంతికుమారి సమీక్ష జరిపారు. డిజిటల్ కార్డుల జారీకై ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో రెండు గ్రామాలలో ప్రయోగాత్మక సర్వే నిర్వహించాలన్నారు. అర్బన్ నియోజకవర్గాలైతే రెండు వార్డులు/డివిజన్లను ఎంపిక చేయాలని సూచించారు. ఇంటింటి పరిశీలన చేపట్టి, ప్రతి కుటుంబానికి సంబంధించిన వివరాలను సమగ్రంగా పరిశీలించాలని, ఈ నెల 8 వ తేదీ నాటికి సర్వేను పూర్తి చేయాలని అన్నారు. 9 న స్క్రూటినీ జరిపి, 10 వ తేదీన సర్వేకు సంబంధించిన అన్ని అంశాలతో సమగ్ర నివేదిక పంపించాలని కలెక్టర్లకు మార్గనిర్దేశం చేశారు. ఏ ఒక్క కుటుంబం సైతం తప్పిపోకుండా సర్వేను పకడ్బందీగా జరిపించాలని, ఆర్డీఓ/జోనల్ కమిషనర్ స్థాయి అధికారులను నోడల్ ఆఫీసర్లుగా నియమించి క్షేత్రస్థాయిలో సర్వే తీరును నిశితంగా పరిశీలన చేయాలన్నారు. కాగా, సర్వే సందర్భంగా ఫ్యామిలీ ఫోటోను సేకరించడం తప్పనిసరి కాదని, ఫోటో కోసం ఎవరిని కూడా ఒత్తిడి చేయరాదని స్పష్టం చేశారు. ప్రతి రోజు ఒక్కో బృందం 30 నుండి 40 కుటుంబాలకు సంబంధించిన సర్వేను పూర్తి చేసేలా ప్రణాళికలు రూపొందించుకుని, గడువు లోపు పైలెట్ సర్వేను పూర్తి చేయించాలని అన్నారు. ఆయా ప్రభుత్వ కార్యక్రమాల ద్వారా లబ్ది పొందేందుకు సామాన్య ప్రజలు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా పేద, ధనిక అనే తేడా లేకుండా అందరికీ డిజిటల్ కార్డులను జారీ చేయనున్నందున ఇంటింటి పరిశీలనను క్షేత్రస్థాయిలో పకడ్బందీగా నిర్వహించాలన్నారు. పైలెట్ సర్వే పూర్తయిన మీదట రాష్ట్ర వ్యాప్తంగా అన్ని చోట్ల ఫ్యామిలీ డిజిటల్ కార్డుల జారీకి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పైలెట్ సర్వే ప్రక్రియను తీరును పరిశీలించేందుకు ఒక్కో ఉమ్మడి జిల్లాకు ఒక స్పెషల్ ఆఫీసర్ చొప్పున రాష్ట్ర స్థాయి అధికారులు జిల్లాలలో పర్యటిస్తారని అన్నారు.

భూముల క్రమబద్ధీకరణ (ఎల్ఆర్ఎస్) దరఖాస్తులను సత్వరమే పరిష్కరించేందుకు ప్రత్యేక చొరవ చూపాలని మంత్రి పొంగులేటి కలెక్టర్లకు సూచించారు. క్షేత్రస్థాయిలో ఏవైనా ఇబ్బందులు ఉంటే ప్రభుత్వం దృష్టికి తేవాలని, నిబంధనలకు లోబడి ఉన్న దరఖాస్తుల పరిష్కారంలో జాప్యానికి తావు లేకుండా చూడాలన్నారు. ఆయా ప్రాంతాలలో ఇప్పటికే నిర్మాణాలు పూర్తయిన రెండు పడక గదుల ఇళ్లను దసరా కానుకగా అర్హులైన వారికి కేటాయించేందుకు గాను లబ్ధిదారులను ఎంపిక చేయాలని సూచించారు. లబ్ధిదారుల ఎంపికకు సంబంధించిన విధివిధానాలను ఒకటిరెండు రోజుల్లోనే పంపిస్తామని, ఆ మార్గదర్శకాలకు అనుగుణంగా లబ్ధిదారుల జాబితాను రూపొందించాలని అన్నారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్ కు సంబంధించి ధాన్యం సేకరణ కోసం విరివిగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సన్నరకం, దొడ్డు రకం ధాన్యాలకు వేర్వేరుగా కేంద్రాలను నెలకొల్పాలని, ఈ నెల 15 వ తేదీ నాటికి ప్రతి మండలంలో కనీసం ఒక కొనుగోలు కేంద్రాన్ని తప్పనిసరి ప్రారంభించాలని, ధాన్యం దిగుబడులను అనుసరిస్తూ అన్ని ప్రాంతాలలో రైతులకు కొనుగోలు కేంద్రాలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. సన్న ధాన్యానికి రూ. 500 బోనస్ వర్తింపజేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. ప్రతి కేంద్రంలోనూ అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. ఎలాంటి సమస్యలు, ఇబ్బందులకు తావులేకుండా ధాన్యం సేకరణ ప్రక్రియను సజావుగా నిర్వహించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్సులో జిల్లా కలెక్టర్ హనుమంతు కే. జండగే స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్, రెవిన్యూ అదనపు కలెక్టర్ బెన్ షాలోమ్ , జిల్లా రెవిన్యూ అధికారులు అమరేందర్, శేఖర్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి సునంద,మునిసిపల్ కమీషనర్లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# వృద్ధులతో ఎల్లప్పుడూ కృతజ్ఞతా పూర్వకంగా ఉండాలి : జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

- వయో వృద్దులు తమ జీవిత అనుభవాలను యువతరానికి అందించాలి...
- జిల్లా ఆసుపత్రిలో వయో వృద్ధులకు ప్రత్యేక విభాగం ఏర్పాటుకు చర్యలులి
- కలెక్టరేట్ లో వృద్ధుల సహాయార్థం అవసరమైన చర్యలు
- సీనియర్ సిటిజన్స్ సంరక్షణ చట్టంపై సమగ్ర అవగాహన కలిగి ఉండాలి
- అంతర్జాతీయ వయోవృద్ధుల, బాలికల దినోత్సవంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



**ఖమ్మం, అక్టోబర్ 01, (జనంసాక్షి) :** వయోవృద్దులు తమ జీవిత అనుభవాలను యువతరానికి అందించాలని, యువత తమ ఇంట్లో ఉన్న వృద్ధులతో, పెద్దవాళ్లతో ఎల్లప్పుడూ మాట్లాడుతూ, వారి అనుభవాలను నేర్చుకోవాలని, నేటి సమాజం ఈ స్థాయికి చేరుకునేందుకు దోహదపడిన వారికి యువత ఎల్లప్పుడూ కృతజ్ఞతాపూర్వకంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం స్థానిక టి.టి.డి.సి. సమావేశ మందిరంలో జిల్లా సంక్షేమ శాఖ, ఖమ్మం జిల్లా సీనియర్ సిటిజన్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహించిన అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవం, జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ బాలికల దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ప్రస్తుతం సమాజం కొంత నిలబడిందంటే దానికి కారణం నేటి వృద్దులు, గత 40, 50 సంవత్స రాలుగా చేసిన కృషి, వేసిన పునాది కారణ మని అన్నారు. నేడు దేశం ఆర్థికంగా, సామా జికంగా ఎదిగి ఈ స్థాయికి చేరుకోవడంలో భాగస్వామ్యం వహించిన వయో వృద్దులను గౌరవించుకోవడం మనందరి బాధ్యత అని అన్నారు. అంతకుముందు జిల్లా సీనియర్ సిటిజన్స్ ఆర్గనైజేషన్ ద్వారా గత సంవత్సరం నుండి ఇప్పటి వరకు నిర్వహించిన కార్యక్రమాల వివరాలను, వృద్ధులకు చట్టాలపై సంఘం అధ్యక్షులు, కార్యదర్శులు వివరించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న వృద్ధులు చట్టాలలో చేయవలసిన మార్పులపై, సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై తమ అభిప్రాయాలను సభా దృష్టికి తీసుకొని వచ్చారు. అనంతరం సీనియర్ సిటిజన్స్ 10 మందిని జిల్లా కలెక్టర్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కే. రాంగోపాల్ రెడ్డి, జిల్లా సీనియర్ సిటిజన్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు వి. చంద్రమోహన్, ప్రధాన కార్యదర్శి జనార్దన్, వయోవృద్ధులు, వయోవృద్ధుల ఆశ్రమాలు నిర్వహించు నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ కార్డు సర్వేకై తక్షణమే బృందాలను ఏర్పాటు చేయాలి

## జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి





**నల్గొండటౌన్, అక్టోబర్ 01(జనంసాక్షి)** రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ ,సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో కలిసి కుటుంబానికి ఒక డిజిటల్ కార్డు, ఎల్ఆర్ఎస్, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు వంటి అంశాలపై హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు .వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి జిల్లా అధికారులతో ఇదే అంశాలపై సమీక్ష నిర్వహించారు. కుటుంబానికి ఒక డిజిటల్ కార్డు విషయమై ప్రతి మున్సిపల్ వార్డు, గ్రామపంచాయతీ లలో 150 కుటుంబాలకు ఒక బృందాన్ని ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు .మంగళవారం రాత్రి 8 గంటల వరకే బృందాల వివరాలను ఇవ్వాలని, ఈనెల 2న ఈ బృందాలకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, ఈ శిక్షణ కార్యక్రమానికి ఎంపిక చేసిన సిబ్బంది అందరూ హాజరయ్యేలా చూడాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లో శుక్రవారం వరకు ఈ బృందాలు క్షేత్రస్థాయిలో సర్వేను ప్రారంభించాలని చెప్పారు. ఇందుకుగాను మున్సిపల్ కమిషనర్లు వారి కార్యాలయాలలో కుటుంబ డిజిటల్ కార్డుకు సంబంధించి ప్రత్యేకంగా హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేసి ఆయా బృందాలలో ఉండే సిబ్బంది పేర్లు, వారి ఫోన్ నెంబర్లతో సహా పత్రికల ద్వారా ప్రజలకు తెలియజేయాలన్నారు .రానున్న 15 రోజుల్లో పూర్తిస్థాయిలో కుటుంబ డిజిటల్ కార్డుకు సంబంధించిన పరిశీలన మొత్తం పూర్తి అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ,జిల్లా వ్యాప్తంగా ఈ అంశాన్ని ఆర్డీవోలు సమన్వయం చేయాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు సంబంధించి సన్నధాన్యానికి ప్రత్యేకంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం 500 రూపాయల బోనస్ ఇస్తుందని చెప్పారు. మండలానికి ఒక దాన్యం కొనుగోలు కేంద్రాన్ని ముందు ప్రారంభించాలని, అవసరాన్ని బట్టి ధాన్యం కొనుగోలు కేంద్రాల సంఖ్యను పెంచాలని చెప్పారు. కాగా 375 ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు లక్ష్యంగా నిర్ణయించడం జరిగింది. ఈ కార్యక్రమం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి. పూర్ణ చంద్ర ,అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, జిల్లా అధికారులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

# టాటా గ్రూప్‌లోని రెండు ఎయిర్‌లైన్స్ విలీనం

- ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్‌లో కలిసిన ఏఐఎక్స్ కనెక్ట్

టాటా గ్రూప్ లోని విమానయాన సంస్థల్లో రెండు విమానయాన సంస్థలు విలీనమయ్యాయి. ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ లో ఏఐఎక్స్ కనెక్ట్ విలీన ప్రక్రియ విజయవంతంగా పూర్తయ్యింది. పౌర విమానయాన నియంత్రణ సంస్థ (డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ -డీజీసీఏ) ఈ విషయాన్ని మంగళవారం వెల్లడించింది. అక్టోబర్ 1 నుంచి ఏఐఎక్స్ కనెక్ట్ కింద నమోదైన విమానాలన్నీ ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ పేరుతో నడవనున్నాయి. విలీన ప్రక్రియ పూర్తికావడంతో విలీనం అనంతర కార్యకలాపాలను పరిశీలిస్తామని డీజీసీఏ తెలిపింది. అదేవిధంగా ఎయిరిండియా- విస్తారా విలీన ప్రక్రియ జరుగుతోందని పేర్కొంది. ఎయిరిండియా,




ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్, విస్తారా, ఏఐఎక్స్ కనెక్ట్.. ఈ నాలుగు టాటా గ్రూపునకు చెందిన విమానయాన సంస్థలే. ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్‌లో ఏఐఎక్స్ కనెక్ట్‌ను, ఎయిరిండియాలో విస్తారాను విలీనం చేయాలని టాటా గ్రూప్ నిర్ణయించింది. ప్రస్తుతం ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్, ఏఐఎక్స్ కనెక్ట్ విలీనం పూర్తయ్యింది. ప్రస్తుతం ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్, ఏఐఎక్స్ కనెక్ట్‌లో రోజువారీగా సుమారు 400 విమాన సర్వీసులు నడుస్తున్నాయి. విలీన సంస్థలో సుమారు ఆరు వేల మంది ఉద్యోగులు ఉన్నారు. ఇక ఎయిరిండియాలో విస్తారా విలీన ప్రక్రియ నవంబర్ నాటికి పూర్తయ్యే అవకాశం ఉంది. ఈ విలీన ప్రక్రియ దేశంలో పెరుగుతున్న విమాన ప్రయాణ డిమాండ్‌ను కొంత మేర తగ్గించగలదు. విస్తారా-ఎయిరిండియాలో విలీన ప్రక్రియ కూడా పూర్తయితే మరిన్ని సేవలు అందుబాటులోకి రానున్నాయి.




## సెప్టెంబర్‌లో జీఎస్టీ వసూళ్లు రూ.1.73లక్షల కోట్లు..

- గణాంకాలు విడుదల చేసిన ఆర్థిక మంత్రిత్వశాఖ

**న్యూఢిల్లీ, అక్టోబర్ 1 (జనంసాక్షి) :** సెప్టెంబర్ నెలలో వస్తు, సేవల పన్ను వసూళ్లు రూ.1.73లక్షలకోట్లు వసూలయ్యాయి. వసూళ్లలో 6.5శాతం వార్షిక వృద్ధి నమోదైంది. గతేడాది సెప్టెంబర్ నెలలో జీఎస్టీ వసూళ్లు 1.62లక్షల కోట్లు వసూలయ్యాయి. ఈ మేరకు ఆర్థిక మంత్రిత్వ శాఖ మంగళవారం గణాంకాలను విడుదల చేసింది. సెప్టెంబర్‌లో సీజీఎస్‌టీ, ఎస్‌జీఎస్‌టీ, ఐటీఎస్‌టీ, సెస్ అన్నీ ఏడాది ప్రాతిపదికన పెరిగినట్లు ఆర్థిక మంత్రిత్వశాఖ తెలిపింది. 2024లో ఇప్పటి వరకు జీఎస్టీ వసూళ్లు 9.5శాతం పెరిగి.. రూ.10.9లక్షల కోట్లకు చేరాయి. 2023 ఇదే కాలంలో రూ.9.9లక్షల




కోట్లు వసూలయ్యాయి. ఈ ఏడాది ఏప్రిల్‌లో మొత్తం జీఎస్టీ వసూళ్లు రికార్డు స్థాయిలో రూ.2.10 లక్షల కోట్లకు చేరాయి. 2023-24 ఆర్థిక సంవత్సరంలో స్థూల జీఎస్టీ వసూళ్లు రూ.20.18 లక్షల కోట్లు. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 11.7 శాతం ఎక్కువ. మార్చి 2024తో ముగిసే ఆర్థిక సంవత్సరంలో సగటు నెలవారీ వసూళ్లు రూ. 1.68 లక్షల కోట్లుగా రికార్డయ్యాయి. గత ఏడాది సగటు రూ. 1.5 లక్షల కోట్ల కంటే ఎక్కువ.

| నెక్ గుడ్ల ధరలు | ఫామ్‌గేట్ | డజన్ |
| --- | --- | --- |
| హైదరాబాద్ | ₹ 512 | ₹ 61 |
| వరంగల్ | ₹ 512 | ₹61 |

**బంగారం ధరలు (10 గ్రాములు)**

| హైదరాబాద్ | |
| --- | --- |
| ₹75,110 (24 క్యారెట్లు) | ₹68,850 (22 క్యారెట్లు) |

| చెన్నై | |
| --- | --- |
| ₹68,850 (22 క్యారెట్లు) | ₹75,110 (24 క్యారెట్లు) |

**వెండి ధరలు (కేజీ)**
హైదరాబాద్
₹97,500

# ఫ్లాట్‌గా ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, అక్టోబర్ 1 (జనంసాక్షి) :** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం ఫ్లాట్‌గా ముగిశాయి. ఉదయం మార్కెట్లు లాభాల్లో మొదలైనా అమ్మకాలతో ఒడిదొడుకులను ఎదుర్కొన్నాయి. ముఖ్యంగా హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, రిలయన్స్ షేర్లలో అమ్మకాలతో మార్కెట్లు ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. అయితే, ఇన్ఫోసిస్, మహీంద్రా అండ్ మహీంద్రా షేర్లు దన్నుగా నిలువడంతో ఫ్లాట్‌గా ముగిశాయి. సెన్సెక్స్ ఉదయం 84,257.17 పాయింట్ల వద్ద స్వల్ప లాభాల్లో మొదలైంది. కొద్దిసేపటికే నష్టాల్లోకి చేరుకున్నారు. సెన్సెక్స్ పడుతూ.. లేస్తూ చివరకు ఫ్లాట్‌గా ముగిసింది. ఇంట్రాడేలో 84,648.40 పాయింట్ల గరిష్ఠాన్ని తాకిన సెన్సెక్స్.. ఒక దశలో 84,098.94 పాయింట్ల కనిష్ఠానికి తగ్గింది. చివరకు 33.49 పాయింట్లు పతనమై.. 84,266.29 వద్ద ముగిసింది. నిఫ్టీ 13.95 పాయింట్ల నష్టంతో 25,796.90 వద్ద స్థిరపడింది. నిఫ్టీలో టెక్ మహీంద్రా, ఎంఅండ్ఎం, బ్రిటానియా ఇండస్ట్రీస్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, ఇన్ఫోసిస్ టాప్ గెయినర్స్‌గా నిలిచాయి. ఇండస్ఇండ్ బ్యాంక్, ఓఎన్‌జీసీ, ఏషియన్ పెయింట్స్, బజాజ్ ఆటో, టైటాన్ కంపెనీ నష్టపోయాయి. సెక్టార్లలో, మీడియా, ఆటో, ఐటిల్లో కొనుగోళ్లు కనిపించాయి. టెలికాం, పవర్, ఎఫ్ఎంసీజీ, ఆయిల్, గ్యాస్, రియల్టీ రంగాల్లో అమ్మకాలు కనిపించాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 0.3 శాతం, స్మాల్ క్యాప్ ఇండెక్స్ 0.5 శాతం పెరిగాయి.

## తగ్గిన బంగారం ధర

**ముంబై, అక్టోబర్ 1 (జనంసాక్షి) :** పది రోజులుగా పెరుగుతున్న బంగారం ధరలకు బ్రేక్ పడింది. మంగళవారం దేశ రాజధాని ఢిల్లీలో తులం బంగారం (24 క్యారట్స్) ధర రూ.200 తగ్గి రూ.78,100లకు చేరుకున్నది. సోమవారం 24 క్యారట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.78,300 వద్ద ముగిసింది. 99.5 స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.200 తగ్గి రూ.77,700 పలికింది. సోమవారం ఇది రూ.77,900 వద్ద స్థిర పడింది. కానీ, కిలో వెండి ధర రూ.441 వృద్ధితో రూ.91,160 పలికింది. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో తులం బంగారం డిసెంబర్ డెలివరీ ధర రూ.347 వృద్ధితో రూ.75,958 పలికింది. శుక్రవారం వెలువడనున్న అమెరికా



నాన్ ఫామ్ పే రోల్స్, నిరుద్యోగ డేటాపై అందరి దృష్టి కేంద్రీకృతమైంది. ఇక గ్లోబల్ మార్కెట్లలో ఔన్స్ బంగారం 0.34 శాతం వృద్ధితో 2668.50 వద్ద నిలిచింది. ఔన్స్ వెండి ధర 0.48 శాతం పుంజుకుని 31.61 డాలర్లకు చేరుకున్నది.

## పెరిగిన కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధర

**న్యూఢిల్లీ, అక్టోబర్ 1 (జనంసాక్షి) :** ధరల మోతతో ఇబ్బంది పడుతున్న గ్యాస్ వినియోగదారులకు దేశీయ చమురు సంస్థలు మరోసారి షాక్ ఇచ్చాయి. వాణిజ్య అవసరాలకు వినియోగించే ఎల్పీజీ సిలిండర్ ధరను పెంచాయి. 19 కేజీల సిలిండర్‌పై ఏకంగా రూ.48.50 మేర పెరిగింది. ఈ మేరకు ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు మంగళవారం ఉదయం ప్రకటించాయి. పెరిగిన ధరలు నేటి నుంచి అంటే అక్టోబర్ 1 నుంచే అమల్లోకి రానున్నట్లు వెల్లడించాయి. ధరల పెంపు తర్వాత దేశ రాజధాని ఢిల్లీలో కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధర రూ.1,691 నుంచి రూ.1740కి పెరిగింది. కోల్‌కతాలో రూ.1,802 నుంచి రూ.1,850.50కి, ముంబైలో రూ.1,644 నుంచి రూ.1,692.50కి, చెన్నైలో రూ.1,855 నుంచి రూ.1,903కి పెరిగాయి. స్థానిక పన్నుల ఆధారంగా రాష్ట్రాలను బట్టి ధరల్లో మార్పులు ఉంటాయి. కాగా అంతకుముందు సెప్టెంబర్ 1, ఆగస్టు 1న కూడా కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధరలను కంపెనీలు పెంచాయి. ఇక 14.2 కేజీల గృహ వినియోగ సిలిండర్ ధరలో ఎలాంటి మార్పు లేదని, పాత ధరలే యథాతథంగా కొనసాగుతాయని చమురు కంపెనీలు స్పష్టం చేశాయి. ప్రతి నెల 1వ తేదీన ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు ధరలను సవరిస్తుంటాయి. అందులో భాగంగా ఇవాళ కూడా సవరించిన ధరలను ప్రకటించాయి.




# ఇజ్రాయిల్ దిమ్మతిరిగే ప్లాన్..

- ఇరాన్ ఇంటెలిజెన్స్ బాసే ఇజ్రాయెల్ గూఢాచారి
- వెలుగులోకి సంచలన విషయాలు

**ఇజ్రాయిల్, అక్టోబర్1 (జనంసాక్షి) :** హిజ్బుల్లాను పాతాలంలోకి తొక్కేందుకు ఇజ్రాయిల్ వేసిన ప్లాన్ తెలిస్తే దిమ్మతిరగాల్సిందే. అవును హిజ్బుల్లా అధినేత నస్రల్లా లొకేషన్ సమాచారాన్ని ఇజ్రాయిల్ అధికారులకు అందించింది ఎవరో కాదు ఇరాన్ ఇంటెలిజెన్స్ బాసే అంటా. ఈ విషయాన్ని ఇరాన్ మాజీ అధ్యక్షుడు మహమ్మూద్ అహ్మదీనేజాద్ స్వయంగా వెల్లడించారు. ఇరాన్ కు సంబంధించిన రహస్యాలన్నీ తెలుసుకునేందుకు మరో 20 మంది సీక్రెట్ గా విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. హిజ్బుల్లా చీఫ్ హసన్ నస్రల్లా హత్యకు దారితీసిన ఇరాన్ ఇన్ఫార్మర్ ఇజ్రాయెల్‌కు కీలకమైన ఇంటెలిజెన్స్‌ను అందించినట్లు నివేదికలు వచ్చిన కొద్ది రోజుల తర్వాత.. ఇరాన్ మాజీ అధ్యక్షుడు మహమూద్ అహ్మదీనెజాద్ ఇజ్రాయెల్ గూఢచర్యాన్ని ఎదుర్కోవడానికి ఇరాన్‌లో పనిచేస్తున్న ఇజ్రాయెల్ ఇంటెలిజెన్స్ సంస్థ మొసాద్ తొత్తుగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు చేశారు. %జఏచీ%-టర్క్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో, అహ్మదీనెజాద్ ఇరాన్‌లో పనిచేస్తున్న మొస్సాద్‌ను ఎదుర్కోవడానికి ఇరాన్ రహస్య సేవలు ఒక ప్రత్యేక విభాగాన్ని సృష్టించాయని..అందులో 20 మంది ఇజ్రాయెల్ ఏజెంట్లు కూడా ఉన్నారని చెప్పారు. ఇరాన్ మాజీ అధ్యక్షుడు చేసిన ఈ ఆరోపణలు ఒక్కసారిగా రాజకీయ కలకలం రేపాయి. ఇరాన్ అణు కార్యక్రమం గురించి సమాచారాన్ని ఇజ్రాయెల్ కు చేరవేయడమే మొసాద్ ఆపరేషన్ లక్ష్యం అని అహ్మదీనెజాద్ పేర్కొన్నాడు. ఇరాన్ ఇంటెలిజెన్స్ మంత్రిత్వ శాఖలోని కౌంటర్ ఇజ్రాయెల్ విభాగానికి అధిపతి ఇజ్రాయెల్ ఏజెంట్ అని అహ్మదీనెజాద్ అవుట్‌లెట్‌తో చెప్పారు. అత్యంత క్లిష్టమైన ఆపరేషన్ కోసం ఇరాన్ ఇంటెలిజెన్స్ సర్వీసుల్లోకి మొసాద్ చొరబడినట్లు మాజీ అధ్యక్షుడు పేర్కొన్నారు. ఇందులో ముఖ్యమైన అణు పత్రాలను దొంగిలించారని సంచలన ఆరోపణలు చేశారు. టర్కీటుడే నివేదిక ప్రకారం, ఇరాన్ గూఢచారిలో దాదాపు రెండు డజన్ల మంది ఇరానియన్లు మొసాద్‌కు గూఢచారులుగా పనిచేస్తున్నారని అహ్మదీనెజాద్ ఆరోపణలు చేశారు. ఇరాన్‌లో కార్యకలాపాల కోసం ఇజ్రాయెల్‌కు చెందిన మొస్సాద్ తన కార్యకర్తలను క్రియాశీలం చేయడం ఇదే మొదటిసారి కాదు. ఆరేళ్ల క్రితం 2018లో, ఇరాన్




అణ్వాయుధ కార్యక్రమానికి సంబంధించిన ఫైళ్లను ఇజ్రాయెల్ పొందిందని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ప్రకటించారు.స్విగ్గి లవర్స్?కు గుడ్?న్యూస్.. దీపావళి సందర్భంగా రోజంతా ఫ్రీ డెలివరీ.. నమ్మలేకపోతున్నారా? ఆరేండ్ల క్రితం..మొస్సాద్ ఏజెంట్లు టెహ్రాన్ అర్ధరాత్రి ఆపరేషన్ నిర్వహించారు. ఇరాన్ అణ్వాయుధాల సమాచారం నిక్షిప్తమై ఉన్న లక్ష కంటే ఎక్కువ డాక్యుమెంట్లను దొంగలించారు. దాదాపు 6 గంటలపాటు సాగిన ఈ ఆపరేషన్ లో డాక్కుమెంట్లను యాక్సెస్ చేసేందుకు దాదాపు 20మందికిపైగా ఏజెంట్లు పాల్గొన్నారు. ఈ డాక్యుమెంట్స్ ను నెతన్యాహు టెల్ అవీవ్ లో ప్రపంచానికి అందించారు. 2015లో ఇరాన్ తో ఒప్పందం నుంచి వైదొలగించేందుకు అప్పటి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇదంతా చేయించారన్న ఆరోపణలు కూడా వచ్చాయి. కాగా 2008లో మొస్సాద్ తొలిసార హిజ్బుల్లా టాప్ ఆపరేటివ్ ఇమాద్ ముగ్నియాహ్ ను సిరియాలో అంతమొందించింది. 2020లో ఇరానీ కమాండర్ ఖాసిం సులేమానీ సమాచారం అమెరికా దళాలకు అందించింది కూడా మొస్సాదే. జులైలో హిజ్బుల్లా టాప్ కమాండ్ ఫాద్ షుక్రును చంపింది.ఈమధ్యే రద్వాన్ ఫోర్స్ కమాండ్ ఇబ్రహీం అకిల్ ను కూడా మట్టుబెట్టింది. ఆ తర్వాత హిజ్బుల్లా కమాండ్ మొత్తాన్ని పేకమేడలా కూల్చేసింది. ఇజ్రాయెల్ వైమానిక దాడిలో హిజ్బుల్లా అధినేత నస్రల్లా మరణించిన విషయం తెలిసిందే. ఈ విషయాన్ని ఇరువర్గాలు ధ్రువీకరించాయి. అయితే నస్రల్లా సమాచారాన్ని ఇజ్రాయెల్ కు అందించింది ఇరాన్ ఇంటలిజెన్స్ బాసే అంటూ ఆ దేశ మాజీ అధ్యక్షుడు చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు కలకలం రేపుతున్నాయి.

## లైసెన్స్‌డు రివాల్వర్ మిస్‌ఫైర్

- నటుడు గోవిందా కాలులోకి దూసుకెళ్లిన బుల్లెట్
- హుటాహుటిన ఆస్పత్రికి తరలింపు
- ప్రమాదం లేదని తెలిపిన వైద్యులు

**ముంబై, అక్టోబర్1 (జనంసాక్షి) :** బాలీవుడ్ నటుడు, శివసేన నాయకుడు గోవిందా ప్రస్తుతం హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. ప్రమాదవశాత్తు సొంత తుపాకీ పేలడం వల్ల గాయపడ్డారు. గోవింద దగ్గర లైసెన్స్ రివాల్వర్ ఉంది. తెల్లవారుఝామున 5 గంటల సమయంలో రివాల్వర్‌ను శుభ్రం చేస్తుండగా అది మిస్‌ఫైర్ అయ్యిందని తెలుస్తోంది. కాలికి తీవ్రంగా గాయమైంది. అప్రమత్తమైన సెక్యూరిటీ సిబ్బంది గోవిందాను ఆసుపత్రికి తరలించారు. ప్రమాదవశాత్తూ ఇంట్లో గన్ మిస్‌ఫైర్ కావడంతో కాలులోకి బుల్లెట్ దూసుకెళ్లింది. దీంతో ఆయన కాలుకు తీవ్ర గాయమైంది. గమనించిన కుటుంబసభ్యులు వెంటనే ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు వెల్లడించారు. మంగళవారం ఉదయం ఆయన ఇంటి నుంచి కోల్‌కతాకు వెళ్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. లైసెన్స్‌డ్ రివాల్వర్‌ను తీసుకెళ్తుండగా అది చేయి నుంచి జారి కిందపడింది. దీంతో తుపాకీ పేలి కాలిలోకి బుల్లెట్ దూసుకెళ్లింది. వెంటనే వైద్యులు చికిత్స అందించి బు÷-లలెట్‌ను తొలగించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యంగానే ఉన్నారని, కొన్ని రోజులు ఆసుపత్రిలో ఉంటారని గోవిందా మేనేజర్ తెలిపారు. 1963లో పుట్టిన గోవిందా ప్రముఖ సీరియల్ 'మహాభారత్'లో అభిమన్యు పాత్ర కోసం మొదటిసారి ఆడిషన్ ఇచ్చారు. ఆ తర్వాత ఖుష్బూ సరసన 'తాన్ బదన్' సినిమాతో ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చారు. అది విజయం సాధించడంతో వరుస అవకాశాలు అందుకున్నారు. 1991లో అమితాబ్, రజనీకాంత్‌లతో కలిసి ఆయన నటించిన 'హమ్' సినిమా సూపర్ హిట్‌గా నిలిచింది. 2010లో మణిరత్నం దర్శకత్వంలో వచ్చిన రావణ్‌తో తెలుగు ప్రేక్షకులను మెప్పించారు. 'నా తల్లిదండ్రుల ఆశీర్వాదం, మీ అందరి ప్రేమ వల్ల నేను ఈ ప్రమాదం నుంచి బయటపడ్డాను. కాలులో బుల్లెట్ తొలగించారు' అని గోవిందా పేర్కొన్నారు. మహారాష్ట్ర సీఎం ఏక్‌నాథ్ శిండే నటుడు గోవిందాతో ఫోన్‌లో మాట్లాడారు. ఆయన ఆరోగ్యం గురించి వివరాలు అడిగి తెలుసు కున్నారు. త్వరగా కోలుకునేలా చూడాలని వైద్యులను ఆదేశించారు.

## జత్వానీ కేసులో ఐపిఎస్‌ల బెయిల్ పిటిషన్

- హైకోర్టులో విచారణ

**అమరావతి, అక్టోబర్1 (జనంసాక్షి) :** ముంబయి సినీనటి కాదంబరీ జత్వానీ కేసులో ఐపీఎస్‌లు, ఏసీపీ, సీఐ ముందస్తు బెయిల్ పిటిషన్‌లపై మంగళవారం హైకోర్టులో విచారణ జరిగింది. పిటిషనర్ల తరఫు వాదనలు ముగిశాయి. తదుపరి విచారణను ఉన్నత న్యాయస్థానం గురువారానికి వాయిదా వేసింది. అడ్వొకేట్ జనరల్ ఎల్లుండి వాదనలు వినిపించనున్నారు.

## భద్రతపై ఇచ్చిన హామీలపై కానరాని చర్యలు

- సిఎం మమతా బెనర్జీ చర్యలపై వైద్యుల అనుమానం
- మరోమారు ఆందోళనకు దిగిన జూనియర్ డాక్టర్లు

**కోల్‌కతా, అక్టోబర్1 (జనంసాక్షి) :** కోల్‌కతాలో జూనియర్ వైద్యులు మరోమారు ఆందోళనకు దిగారు. జూనియర్ వైద్యురాలి హత్యాచార ఘటనకు సంబంధించి బాధితురాలికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఇటీవల నిరసనలు తెలిపిన వైద్య విద్యార్థులు ఇటీవల ఆందోళనలు విరమించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో జూనియర్ వైద్యులు మంగళవారం తిరిగి ఆందోళనలు చేపట్టారు. తమ భద్రతపై రాష్ట్ర ప్రభుత్వం నుంచి సానుకూల వైఖరి కనిపించడం లేదని వారు ఆరోపించారు. మా భద్రతకు సంబంధించిన డిమాండ్లను నెరవేర్చడానికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎటువంటి సానుకూల వైఖరి కనిపించడం లేదు. సీఎం మమతా బెనర్జీ చర్చల సమయంలో ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి ప్రయత్నాలు చేయడం లేదు. విధులకు శాశ్వతంగా విరమణ తెలిపి ఆందోళనలు కొనసాగించాలని నిర్ణయించాం అని డాక్టరలు పేర్కొన్నారు. అదేవిధంగా తమ డిమాండ్లపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన చర్యలు తీసుకోకపోతే ఇది పూర్తిస్థాయిలో కొనసాగుతోందని ఆయన వెల్లడించారు. ఇక, సెంట్రల్ కోల్‌కతాలోని స్వేర్ కళాశాల నుంచి ధర్మతల వరకు బుధవారం జూనియర్ వైద్యులు మార్చ్‌కు పిలుపునిచ్చారు. తమతో పాటు ఈ మార్చ్‌లో పాల్గొనాలని ప్రజలను కోరారు. పశ్చిమబెంగాల్‌లోని ఆర్జికర్ ప్రభుత్వ కళాశాల ఆసుపత్రిలో ఆగస్టు 9న జూనియర్ వైద్యురాలిపై జరిగిన హత్యాచార ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. బాధితురాలికి న్యాయం చేయాలని వైద్య విద్యార్థులు నిరసనలు చేపట్టారు. ఈ ఘటన పెనుదుమారం రేపడంతో సుప్రీంకోర్టు దీన్ని సుమోటోగా స్వీకరించింది. ఈ క్రమంలో వైద్య విద్యార్థులు విధుల్లో చేరాలని సూచించింది.

# మిమ్మల్ని వదిలే ప్రసక్తే లేదు.. చేయరాని నేరాలు చేశారు

- వైసీపీ ప్రభుత్వంపై ఏపీ సీఎం చంద్రబాబు ఆగ్రహం
- కర్నూలు జిల్లాలో సీఎం పెన్షన్ల పంపిణీ

**కర్నూలు, అక్టోబర్1 (జనంసాక్షి) :** గత వైసీపీ ప్రభుత్వంపై ఏపీ సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం కర్నూలు జిల్లా పుచ్చకాయలమడలో ఏర్పాటు చేసిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా గత వైసీపీ ప్రభుత్వ తీరును ఎండగట్టారు. వైఎస్ జగన్ పై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. 'కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పెన్షన్లను రూ. 4 వేలకు పెంచాం. అధికారులు ప్రతి నెలా ఒకటో తేదీన మీ ఇంటికి వచ్చి పెన్షన్ అందించేలా చర్యలు తీసుకుంటున్నాం. ఇదే విధంగా భవిష్యత్ లో కూడా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం కొనసాగుతుంది. గత వైసీపీ పాలనలో ఉద్యోగులకు కూడా జీతాలు సరిగ్గా ఇవ్వలేదు. కానీ, కూటమి పాలనలో అలాంటి సమస్యే లేదు. వారికి ప్రతి నెలా జీతాలు, పెన్షన్లను చెల్లిస్తున్నాం. రాయలసీమను అభివృద్ధి చేసి తీరుతాం. ఈ ప్రాంతాన్ని గ్రీన్ ఎనర్జీ హబ్ గా తీర్చిదిద్దుతాం. వర్క్ ఫ్రమ్ హోమ్ కు శ్రీకారం చుట్టాలనుకుంటున్నాం. గ్రామాల్లో వర్క్ స్టేషన్లను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తాం. సోలార్, విండ్ పవర్ ఉత్పత్తి చేయడంతో రాయలసీమ ప్రాంతంలో 7.5 లక్షల మందికి ఉద్యోగాలు లభిస్తాయి. అదేవిధంగా సొంతూరులోనే ఉండి ఉద్యోగం చేసే అవకాశం మీకు కలుగుతుంది' అంటూ చంద్రబాబు పేర్కొన్నారు. 'మళ్లీ రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకొస్తున్నాం. ఇచ్చిన మాట ప్రకారం ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ ను రద్దు చేశాం. వైసీపీ చేసిన పాపాలు ప్రజలకు శాపంగా మారాయి. వైసీపీ దౌర్జన్యాలకు పెట్టుబడిదారులు పారిపోయారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు అదుపులో లేకుండా చేశారు. వైసీపీ చేసిన తప్పిదాలు ఇంకా వెంటాడుతున్నాయి. పాసు పుస్తకాల మీద కూడా వాళ్ల బొమ్మలు వేసుకున్నారు. మళ్లీ మన ప్రభుత్వం వచ్చాక పట్టా పాసు పుస్తకాల మీద రాజముద్ర తీసుకొచ్చాం. అన్న క్యాంటీన్లను మూసివేశారు. గత పాలకులు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారు. చేయరాని నేరాలు చేశారు.. రాష్ట్రాన్ని దోచుకున్నారు. రాష్ట్ర ఖజానాను పూర్తిగా దోచుకెళ్లారు' అంటూ చంద్రబాబు వ్యాఖ్యానించారు.'గత ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు చుక్కలు చూపించింది. గతంలో సీఎం మీటింగ్ ఉందంటే చాలు ప్రజలకు నరకం కనిపించేది. ఆయన కోసం అధికారులు పరదాలు కట్టేవారు.. చెట్లను నరికేసేవారు. మొత్తం పరిస్థితి దారుణంగా ఉండేది. గత వైసీపీ ప్రభుత్వం చేసిన విధ్వంసం అంతా ఇంతా కాదు. వారి ఐదేళ్ల పాలనలో ఒక్క ఎకరానికి సాగు నీరందించలేదు. ప్రభుత్వానికి ఇప్పటివరకు వచ్చిన ఫిర్యాదుల్లో సగం భూ సమస్యలకు సంబంధించినవే ఉన్నాయి. రీ సర్వే పేరుతో ప్రజల భూముల సరిహద్దులను పూర్తిగా చెరిపివేశారు. వైసీపీ నేతలు ఇష్టానుసారంగా పేదల భూములను ఆక్రమించుకున్నారు. అందుకే ల్యాండ్ టైట్లింగ్ యాక్టును రద్దు చేశాం' అని ఏపీ సీఎం అన్నారు.

## సంక్షిప్తంగా..



### మంత్రి ఉత్తమ్‌కు వెలిచాల పరామర్శ

కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 01 (జనంసాక్షి) మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తండ్రి పురుషోత్తం రెడ్డి ఇటీవల మృతి చెందారు. ఈ నేపథ్యంలో మంగళవారం కాంగ్రెస్ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు హైదరాబాద్ లోని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇంటికి వెళ్లి పరామర్శించారు. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తో పాటు వారి కుటుంబ సభ్యులతో రాజేందర్ రావు మాట్లాడారు. పురుషోత్తం రెడ్డి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థించారు. మంత్రి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించాలని వేడుకున్నారు. ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ తో పాటు పలువురు నేతలు పాల్గొన్నారు.

### ముందస్తు బతుకమ్మ సంబరాలు



శంకరపట్నం(జనంసాక్షి): శంకరపట్నం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేకమైన ఈ పండుగను ముందస్తుగా ఆయా ప్రభుత్వ కార్యాలయల్లో ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహించుకుంటున్నారు. అందులో భాగంగా మండలంలోని వివిధ గ్రామాల ఆశా కార్యకర్తలు ఏఎన్ఎంలు వైద్యశాల ఆవరణలో బతుకమ్మ ఆట ఆడారు. మండల కేంద్రంలోని మోడల్ స్కూల్లో విద్యార్థులు ముందస్తు బతుకమ్మ సంబరాలు నిర్వహించుకున్నారు. ఆడపిల్లలు సాంప్రదాయదుస్తులతో బతుకమ్మలను పెర్చుకోని వచ్చి ఆయా తరగతుల వారీగా రకరకాల రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మను కోలాటాలు, నృత్యాలు, ఆటపాటలతో బతుకమ్మ ఆడారు. విద్యార్థులతోపాటు పాఠశాల ప్రిన్సిపల్ సరిత అధ్యాపక బృందం ఈ వేడుకల్లో పాల్గొన్నారు.

### నూతన ఎంఈవోకు సన్మానం



జమ్మికుంట(జనంసాక్షి): ఇల్లంతకుంట మండల కేంద్రానికి నూతనంగా వచ్చిన మండల విద్యాధికారి రాములు నాయక్ ని మంగళవారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇంగిలే రామారావు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. గోడిశాల పరమేష్ , గంగారపు మహేష్ ,సింగిరెడ్డి గోపాల్ రెడ్డి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

### బ్లూ డార్ట్ కొరియర్‌లో చోరీ




ఆర్మూర్, అక్టోబర్ 1 (జనం సాక్షి): ఆర్మూర్ పట్టణంలో నిజామాబాద్ వైపు వెళ్లే ప్రాంతంలో గల బ్లూ డార్ట్ కొరియర్ సేవలను అందించే కేంద్రంలో దొంగలు చోరీకి పాల్పడ్డారు. సుమారు రెండు లక్షల పైనే విలువచేసే ఫోన్లు, నూతన వస్త్రాలు,ఎలక్ట్రానిక్ వస్తువులు చోరీకి గురైనట్లు కొరియర్ నిర్వహకులు తెలిపారు. దొంగతనానికి పాల్పడిన దుండగులు మాత్రం దొంగతనంలో మరింత కొత్తదనం చూపారు. కొరియర్ కేంద్రం బయట ఉండే కరెంటు మీటర్ కి, స్టీల్ ను కట్ చేసే ప్రొఫెషనల్ కటింగ్ మిషన్ కి పవర్ సప్లై అందించి దుండగుడు షట్టర్ తాళం వేసిన చోట కట్ చేసి తెరిచినట్లు తెలుస్తుంది. ఆ కాంప్లెక్స్ లో సుమారు 15 దుకాణ సముదాయాలు ఉన్నప్పటికీ సీసీ కెమెరాలు లేకపోవడం గమనార్హం. ఇలాంటి కొత్త రకమైన చోరీతో పట్టణ ప్రజలు షాక్ కు గురవుతున్నారు.

### సహకార బ్యాంక్ ఆధ్వర్యంలో స్వచ్ఛ దివాస్



పిట్లం,అక్టోబర్01,(జనంసాక్షి) మండల కేంద్రంలో గల ప్రాథమిక సహకార సంఘం బ్యాంక్ ఆధ్వర్యంలో మంగళవారం స్వచ్ఛ భారత్ ది వాస్ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటినట్లు బ్యాంక్ మేనేజర్ రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్టోబర్02 గాంధీ జయంతి సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ సౌజన్య,ఆయా సొసైటిల సెక్రటరీలు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రియల్ దందా రివర్స్

**వ్యాపారం సాగక ఆందోళనలో రియల్ ఎస్టేట్ వ్యాపారులు**

- కోట్ల రూపాయల పెట్టుబడులు పెట్టి విలవిల
- ధరలు పెరగడంతో సామాన్యులకు అందని రేట్ల భూములు
- వ్యాపారాలు నడవక మధ్యవర్తులకూ ఇబ్బందులు
- కరోనా నుంచి కనిపించని రియల్ వ్యాపారం



కామారెడ్డిబ్యూరో,అక్టోబర్01(జనంసాక్షి): కామారెడ్డి జిల్లాలో రియల్ దందా రివర్స్ నడుస్తుంది. గత కరోనా నుంచి మొదలుకున్న కారుమబ్బులు రియల్ దందాపై కొనసాగుతునే ఉన్నాయి. గత మూడు సంవత్సరాల నుంచి పుంజుకొని రియల్ వ్యాపారం దీంతో కోట్ల రూపాయల పెట్టుబడులు పెట్టిన వ్యాపారులు ఇబ్బందులకు గురి అవుతున్నారు. అప్పుల ఊబిలోకి రియల్ వ్యాపారులు వెళ్లి విలవిలలాడుతున్నారు. గతంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం అంటే మూడు ప్లాట్లు,ఆరు వెంచర్లుగా ఉండేవి. పలువురు రియల్ఎస్టేట్ వ్యాపారులు శ్రీమంతులుగా ఎదిగిన వారు పలువురు ఉన్నారు. తక్కువ సమయంలో కోట్ల రూపాయిలు కూడబెట్టుకోవడం జరిగింది. ఇది గత కరోన కన్నా ముందు ఉన్న పరిస్థితి. గత మూడు సంవత్సరాల నుంచి నత్తనడకన సాగుతున్న రియల్ ఎస్టేట్ వ్యాపారం పూర్తిగా పడిపోయింది. అప్పులు తెచ్చి రియల్ దందాలో వ్యాపారం సాగించిన వ్యాపారులు మధ్యవర్తులు అప్పుల ఊబిలోకి వెళ్లి సతమతమవుతున్నారు. దీంతో రియల్ ఎస్టెట్ వ్యాపారంపై తీవ్ర ప్రభావం పడింది. రియల్ వ్యాపారం ఒక అడుగు ముందుకు,రెండు అడుగులు వెనకకు అన్నట్లుగా ఉంది. ప్లాట్ల ధరలు అడ్డగోలుగా పెరగడంతో సామాన్యులు స్థలాలు కొనలేని పరిస్థితి ఉంది. కొనుగోలు అమ్మకాలు జరగక వ్యాపారులతో పాటు మధ్య వర్తులు నష్టపోతున్నారు. రిజిస్టేషన్ తగ్గిపోవడం తో ప్రభుత్వ ఆదాయం కూడా పడిపోయింది. భూముల ధరలు పెరగడమే దానికి కారణంగా ఉంది. జిల్లా కేంద్రంతో పాటు చుట్టు పక్కల గ్రామాల్లో,మండల కేంద్రాల్లో భూముల ధరలు అడ్డగోలుగా పెరిగాయి .కామారెడ్డి పట్టణం గత ఐదెళ్ల నుంచి జిల్లా కేంద్రం కావడంతో విస్తరించడంతో ప్లాట్ల ధరలు అమాంతంగా పెరిగాయి. కామారెడ్డి జిల్లా కేంద్రం నుంచి 15 కిలోమీటర్ల ధూరం పరిధిలో మూడు వెంచర్లు ఆరు ప్లాంట్లుగా జోరుగా సాగింది. అయితే గత రెండు,మూడు సంవత్సరాల నుంచి వ్యాపారం ఒకసారిగా కుప్పకూలింది. కొనుగోలు,అమ్మకాలు పూర్తిగా తగ్గిపోయాయి. రియల్ఎస్టేట్ వ్యాపారానికి గత పూర్వ వైభవం మాత్రం రావడం లేదు. భూములు,ఇంటిస్థలాలు,ధరలు అడ్డగోలుగా పెరగడంతో ఎవరు ఆసక్తి చూపడం లేదు. ప్లాట్లు అమ్మెవారు వందల్లో ఉంటే కొనేవారు ఒక్కరిద్దరు మాత్రమే ఉండటంతో పోటీ తీవ్రంగా ఏర్పడింది. లాభలు దేవుడు ఎరుగు పెట్టిన పెట్టుబడి వస్తే చాలనే రితీలో వ్యాపారులు ఉన్నారు. అయిన ఆశించిన స్థాయిలో వ్యాపారం కొనసాగడం లేదు. కామారెడ్డి పట్టణ శివారులోని లింగాపూర్, టెక్రియల్,దేవునిపల్లి, రామేశ్వర్‌పల్లి,ఇల్చిపూర్, పాతరాజంపేట్,అడ్లూర్,గర్గుల్,సరంపల్లి తదితర ప్రాంతాల్లో ప్లాట్లు క్రయావిక్రయాలు నిలిచిపోయాయి. అదే విధంగా బాన్సువాడ, ఎల్లారెడ్డి,భిక్కనూరు,సదాశివనగర్,గాంధారి,లింగంపేట్,తాడ్వాయి,రాజంపేట్ తదితర ప్రాంతాల్లోను రియల్ఎస్టేట్ వ్యాపారం పూర్తిగా తగ్గింది. దీనికి ప్రధానంగా అందుబాటులో లేని ధరలు పెరగడమే కారణంగా పలువురు బావిస్తున్నారు.

**కోట్లలో ఎకరం భూమి,గజానికి రూ.15 నుంచి రూ.20 వేలు:**

కామారెడ్డి జిల్లా కేంద్రంతో పాటు శివారు ప్రాంతాల్లోని ఎన్‌హెచ్ 44కు ఇరువైపులా భూముల ధరలు ఆకాశాన్ని తాకడంతో సామాన్యులు కొనలేని పరిస్థితి ఏర్పడింది. కామారెడ్డి జిల్లాలోని సదాశివనగర్ నుంచి భిక్కనూరు, రామయంపేట్ వరకు జాతీయ రహదారికి ఇరువైపులా ఉన్న వ్యవసాయభూములు ఎకరానికి కొటి నుండి రెండు కోట్ల వరకు ధర ఉంది. చుట్టు పక్కల గ్రామాల్లోను ఎకరం భూమి కోట్ల రూపాయలు పలుకుతుంది. గజం స్థలం ధర రూ.10 వేల నుంచి 20 వేల వరకు పలుకుతుంది. పట్టణ కేంద్రంలోని పలు కాలనీల్లో గజం భూమి 30 వేల నుంచి 70 వేల రూపాయలు పలుకుతుంది. 20 వేల నుంచి 50 వేల వరకు కాలనీల్లో ప్లాట్ల ధరలు ఉన్నాయి. దీంతో వంద గజాల భూమి కొనాలంటే 50 లక్షలు అవుతుంది. దీంతో ప్రధాన పట్టణంలో కాకుండా వెంచర్‌లొ కొందామంటే కూడా గజానికి తక్కువలో తక్కువ 10 వేల నుంచి ధర పలుకుతుంది. ఇంత పెద్ద మొత్తంలో సామాన్యులు చెల్లించి ప్లాట్లు కొనే పరిస్థితి లేదు. దీంతో చాలామంది స్వంత స్థలం కొనేందుకు జంకుతున్నారు. మరో వైపు రియల్ దందా పడిపోవడంతో మధ్య వర్తులు కూడా ఇబ్బందులు పడుతున్నారు. భూములు ధరలు తగ్గే అవకాశం లేకపోవడం,ప్రస్తుతం ఉన్న ధరలతో అమ్మకాలు సాగకపోవడంతో వ్యాపారులతో పాటు మధ్యవర్తులు ఆర్థికంగా ఇబ్బందులు పడతున్నారు.

**పెట్టుబడి పెట్టి పరేషన్:**

గత మూడేళ్ల క్రితం రియాల్ ఎస్టేట్ వ్యాపారం జోరుగా సాగడంతో వ్యాపారులు కోట్ల రూపాయలు సంపాదించారు. దీంతో చాలామంది రియల్ వ్యాపారానికి అడుగులు వేశారు. ఫైనాన్స్‌ల నుంచి డబ్బులు తెచ్చి రియల్ దందాలో వ్యాపారులు పెట్టుబడులు పెట్టారు. అయితే గత రెండు సంవత్సరాల నుంచి రియల్ వ్యాపారం పడిపోవడం ఈ ఏడాదిలో అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికలు రావడంతో రియల్ వ్యాపారం పూర్తిగా పడిపోయింది. ఫైనాన్స్‌లో డబ్బులు తెచ్చి రియల్ ఎస్టేట్ వ్యాపారంలో పెట్టుబడి పెట్టిన వారు విలవిలలాడుతున్నారు. పైకి చెప్పుకోలేక కక్కలేక, మింగలేక అన్నట్లుగా విరి పరిస్థితి ఏర్పడింది. రియల్ ఎస్టేట్ వ్యాపారం రోజు రోజు కు పుంజుకోకపోవడంతో రియల్ వ్యాపారులు పెట్టిన పెట్టుబడులు రాక తలాలు పట్టుకుంటున్నారు. తెచ్చిన అప్పులు వడ్డీలతో తడిచి మోపెడవుతున్నాయి. దీంతో ఫైనాన్స్ వ్యాపారులు దివాలా దిశగా ఉన్నారు. రియల్ వ్యాపారం పుంజుకుంటేనే పూర్త వైభవం వస్తుందనే ఆశభావంతో పలువురు ఉన్నారు.

**తగ్గిన రిజిస్టేషన్‌లు:**

కామారెడ్డి రిజిస్టేషన్ కార్యాలయంలో గతంలో రోజుకు 70 నుంచి వంద వరకు డాక్యుమెంటేషన్లు రిజిస్టేషన్ అయ్యేవి. దీంతో రిజిస్టేషన్ ఫీజుల ద్వారా ప్రభుత్వానికి సుమారు రూ.75 లక్షల వరకు ఆదాయం సమాకురేది. అయితే కారోన కారణంగా రోజుకు 10 నుంచి 30 మాత్రమే రిజిస్టేషన్‌లు అవుతున్నాయి. ప్రభుత్వ ఆదాయానికి కూడా గండిపడింది. రిజిస్టేషన్‌ల ఆదాయం పడిపోతు వస్తుంది. దీంతో రియల్ వ్యాపారం పైననే ఆశలు పెట్టుకుంటూ త్వరలోనే పూర్వ వైభవం వస్తుందని పలువురు వ్యాపారులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.



# నిరుద్యోగ సమస్యపై పోరాడుతా

పట్టభద్రులకు బాసటగా నిలిచేందుకే రాజకీయాల్లోకి..

వివిధ శాఖలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీకి కృషి చేస్తా..

గజ్వేల్ పట్టణంలో ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్‌రెడ్డి విస్తృత ప్రచారం

కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 01 (జనంసాక్షి) :ప్రభుత్వ హై స్కూల్, జూనియర్, డిగ్రీ, పాలిటెక్నిక్ , కళాశాలలతో పాటు బార్ అసోసియేషన్ ప్రతినిధులను కలిసి రానున్న ఎన్నికల్లో మద్దతు కోరారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగుల కు బాసటగా నిలిచేందుకే రానున్న పట్టభద్రులు ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు కరీంనగర్ , అదిలాబాద్, నిజామాబాద్, మెదక్ పట్టభద్రుల ఎన్నికల్లో ఎమ్మెల్సీ గా పోటీ చేస్తున్నట్లు ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం గజ్వేల్ పట్టణంలో విస్తృతంగా పర్యటించి పలు ప్రైవేటు ప్రభుత్వ కళాశాల బృందంతో సమావేశం నిర్వహించి తనకు మద్దతు పలకాలని కోరారు. అనంతరం మీడియా తో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గతంలో ఎమ్మెల్సీగా గెలిచిన నాయకులు పట్టభద్రుల సమస్యలను విస్మరించి పూర్తిగా రాజకీయాలకే సమయం కేటాయించారని అన్నారు. రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనను గెలిపిస్తే ఉద్యోగ నిరుద్యోగ సమస్యలపై మండలిలో గలమెత్తుతానని అన్నారు. విద్యారంగ సమస్యలపై తనకు పూర్తిస్థాయిలో అవగాహన ఉందని వెల్లడించారు. ప్రతి ఒక్క పట్టభద్రుడు నవంబర్ 6 లోపు తమ ఓటును నమోదు చేసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో కేవలం 1లక్ష 97 వేలు మాత్రమే ఓటును నమోదు చేసుజకున్నారని కేవలం 1లక్ష 7 వేలు మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని తెలిపారు. ఈసారి ఎక్కువ మొత్తంలో సభ్యత్వ నమోదు చేపట్టాలని ఉమ్మడి నాలుగు జిల్లాల వ్యాప్తంగా పర్యటిస్తూ ఓటు నమోదు పై అవగాహన కల్పిస్తున్నట్లు వెల్లడించారు. గజ్వేల్ పట్టణంలో డాక్టర్స్ ని, అడ్వకేట్స్ ని, ఉద్యోగులను, నిరుద్యోగులను, పట్టబభద్రులను సుమారు 2000 మందిని కలిసి ఓటు సభ్యత్వ నమోదుపై అవగాహన కల్పించినట్లు వెల్లడించారు.

# ఐటిఐతోనే ఉపాధి మెండు

**ఐటిఐ కళాశాల కరస్పాండెంట్ సాధు వెంకట్ రెడ్డి**

ఎల్లారెడ్డిపేట(జనంసాక్షి): ఐటిఐ చదివిన విద్యార్థులకు ఉపాధి మెండుగా ఉంటుందని, సాంకేతిక విద్య ద్వారా తప్పనిసరిగా ఉద్యోగాలు వస్తాయని ఐటిఐ కళాశాల కన్వీనర్ సాధు వెంకట్ రెడ్డి అన్నారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ఐటిఐ కళాశాలలో మంగళవారం కళాశాల కన్వీనర్ సాధు వెంకట్‌రెడ్డి, ప్రిన్సిపాల్ మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కాన్వికేషన్ కార్యక్రమంలో ఆయన ఐటిఐ చదివిన విద్యార్థులు ఉపాధి కోసం ఎక్కువగా ఎదురు చూడనవసరం లేదన్నారు. కళాశాలలో నేర్చిన విద్య ద్వారా సొంత ఉపాధి కూడా పొందవచ్చు అన్నారు. ఐజిల్లా ఉపాధి, శిక్షణ కన్వీనర్ కవిత మాట్లాడుతూ ఐటిఐ కోర్సు చేసే వారు గతంలో కరీంనగర్, కామారెడ్డి, సిద్దిపేట, పెద్దపల్లి పట్టణాలకు వెళ్ళవలసి ఉండేదని, ఇప్పుడు గ్రామీణ ప్రాంతమైన ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో ఐటిఐ ఉందన్నారు. మార్కెట్ కమిటీ చైర్పర్సన్ షేక్ సాబేర బేగం గౌస్, వైస్ చైర్మన్ గుండాడి రాంరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, నాయకులు బండారి బాల్ రెడ్డి, నాయ్యవాధి ఉచ్చిడి శరత్‌రెడ్డిలు పాల్గొన్నారు.




# పథకాలు ప్రజలకు చేరవేయాలి

- పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్
- కార్పొరేషన్ చైర్మన్ల సమావేశంలో పాల్గొన్న సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి



కరీంనగర్, బ్యూరో (జనంసాక్షి) : మంగళవారం హైదరాబాద్ గాంధీ భవన్ లో పిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ తెలంగాణ కార్పొరేషన్ చైర్మన్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ప్రభుత్వ పథకాల అమలులో చైర్మన్లు కీలక పాత్ర పోషించాలని, పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలని, కార్యకర్తలకు అందుబాటులో ఉండాలని, గాంధీ భవన్ కు మంత్రులతో పాటు ఇద్దరు కార్పొరేషన్ చైర్మన్లు పాల్గొనాలని పిసిసి అధ్యక్షులు కోరారు. సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి జిల్లాలో జరుగుతున్న పలు విషయాలపై సమావేశంలో మాట్లాడారు. ఈ సమావేశంలో వివిధ కార్పొరేషన్ల ద్వారా ప్రజలకు చేయాల్సిన సేవలు, ముఖ్యమైన కార్యక్రమాలు వంటి అంశాలపై మహేష్ కుమార్ గౌడ్ దిశా నిర్దేశం చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని కార్పొరేషన్ల సుడా చైర్మన్లు పాల్గొన్నారు.

### సహాయకులను నియమిస్తేనే సర్వే

**ఏఈఓల నిరసన.. రాష్ట్రవ్యాప్త డిజిటల్ సర్వేకు బ్రేక్**



శంకరపట్నం(జనంసాక్షి): శంకరపట్నం మండల కేంద్రంలోని రైతు వేదిక ఎదుట మంగళవారం ఏఈఓలు నల్ల బ్యాడ్జి ధరించి నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పంటల నమోదు ప్రక్రియలో భాగంగా 5 వేల ఎకరాలకు ఒక ఏఈవోను నియమించి రైతుల వారీగా పంటల నమోదును చేపడుతున్నారు. పంటల నమోదు కన్నా డిజిటల్ సర్వే కొంత ఇబ్బందికరంగా ఉండటంతో ఏఈవోలు సర్వే చేసే ఎకరాల సంఖ్యను వెయ్యికి కుదించాలని కోరుతున్నారు. ఆంధ్రప్రదేశ్లో 1000 - 1500 ఎకరాల వరకు ఒక గ్రామ వ్యవసాయ సహాయకుడిని నియమించింది. గ్రామస్థాయిలో వివిధ వ్యవసాయ సర్వేలు, ప్రభు త్వ పథకాల అమలులో లబ్దిదారులైన రైతులను గుర్తించడం, ధ్రువపత్రాల సేకరణ, రైతు సమా వేశాల నిర్వహణ వంటి విధులు నిర్వర్తించడం వ్యవసాయ విస్తరణ పనులు చేపడుతున్నారు. దీని వల్ల రైతులకు సేవలు చేరువయ్యాయి. రాష్ట్ర ప్రభుత్వం, గ్రామ వ్యవసాయ సహాయకులను నియమిస్తే సర్వే చేయడానికి సిద్ధమని ఏఈవోలు పేర్కొన్నారు. విస్తీర్ణాన్ని బట్టి సహాయకులను నియమిస్తే తప్ప ఈ సర్వేను చేపట్టలేమని స్పష్టం చేస్తున్నారు. ఏవో వెంకటేష్, ఏఈఓలు సునంద, స్రవంతి, లక్ష్మీప్రసన్న, తిరుపతి పాల్గొన్నారు.

### మూసీ రివర్ ఫ్రంట్ కార్పొరేషన్ ఏర్పాటు చేసిందే మీరు..
# ఎందుకీ కొత్త పల్లవి?

సమావేశాలు నిర్వహించారు. యుద్ధప్రాతిపదికన ఆక్రమణలు తొలగించాలని నాటి సమావేశాల్లో ఆదేశించారు. వారి లెక్క ప్రకారం 8,480 అక్రమ నిర్మాణాలను ఆనాటి వరకు అధికారులు గుర్తించారు. మాస్టర్ ప్లాన్ పూర్తి చేయాలని హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. అక్రమ కట్టడాలను నిర్దాక్షిణ్యంగా కూల్చివేయాలని 2021లోనే కేటీఆర్ ఆదేశించారు. మూసీ నిర్వాసితులకు పరిహారంపై కూడా కేటీఆర్ చర్చించారు. ప్రజలకు పరిశుభ్రమైన గాలి, నీరు అందించాలనే ఆలోచన చేశారని మేం కూడా అనుకున్నాం. కానీ, పేపర్లకే పరిమితమై.. మాటలతోనే కాలం గడిపారు. మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రక్రియ చాలా క్లిష్టమైంది. సమస్యలను భారాస నేతలు ఇంకా జఠిలం చేస్తున్నారు. అందరికీ ఉపయోగపడే పనులపై భారాస నేతలు ఎందుకు రాద్ధాంతం చేస్తున్నారు. అందరితో చర్చించి ముందుకెళ్తుంటే మా మీద బురద జల్లుతున్నారు. మల్లన్నసాగర్ భూ నిర్వాసితులను ఎంత నిర్దాక్షిణ్యంగా వెళ్లగొట్టారో మర్చిపోయారా? ప్రాజెక్టు భూ నిర్వాసితులకు ఆర్‌అండ్‌ఆర్ ఇవ్వకుండానే బలవంతంగా వెళ్లగొట్టారు. మూసీ నిర్వాసితులకు మరో చోట ఆవాసం కల్పిస్తున్నాం. ఉపాధి కల్పించే చర్యలు చేపట్టాం. దీంతో మూసీ పరిధిలో చాలా మంది స్వచ్ఛందంగా ఇళ్లు ఖాళీ చేస్తున్నారు" అన శ్రీధర్‌బాబు తెలిపారు.

### ప్రభుత్వ అభివృద్ది సంక్షేమ పథకాలపై కళాజాత



ఎల్లారెడ్డిపేట(జనంసాక్షి): మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో మంగళవారం జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యములో తెలంగాణ సాంస్కృతిక సారథి ఎడమల శ్రీధర్ రెడ్డి కళా బృందం ప్రభుత్వ సంక్షేమ పథకాలపై కళా ప్రదర్శన చేశారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలపై కళా ప్రదర్శన ద్వారా ప్రజలకు వివరించారు. అర్హులైన రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ, రెండు వందల యూనిట్లు ఉచిత కరెంటు, గృహ జ్యోతి, మహలక్ష్మి పథకాలు వివరిస్తూ స్వచ్ఛ ధనం పచ్చదనం వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని కోరారు. ప్రాణ వాయువును అందించే పచ్చని చెట్లు ప్రతీ ఒక్కరూ వారి ఇంటి ముందర పెంచుకోవాలని, ప్లాస్టిక్ కవర్ వాడకం ఆరోగ్యానికి హానికరమని, వాన కాలంలో వచ్చే వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా వుంటు కావలసిన జాగ్రతలు తీసుకోవాలని అన్నారు. ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని స్వచ్ఛత పాటించి ఈగలు, దోమలు వృద్ది చెందకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. టీం లీడర్ ఎడమల శ్రీధర్ రెడ్డి, కళాకారులు శ్రీరాముల రామచంద్రం, గడ్డం శ్రీనివాస్, గుగ్గిల్ల పర్శరాములు, గణేష్, ప్రజలు పాల్గొన్నారు.

### పట్టభద్రులుగా ఓటు నమోదు చేసుకోండి

**బండారు రాజ్ కుమార్**



మంథని,(జనంసాక్షి): పట్టభద్రులు అందరు ఎమ్మెల్సీ ఎన్నకలకోసం తమ ఓటు నమోదు చేసుకోవాలని తెలంగాణ మెడికల్ కౌన్సిలర్ మేంబర్, ఆర్ కే హాస్పిటల్ చైర్మన్ బండారు రాజ్ కుమార్ అన్నారు. మంగళవారం మంథని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. కరీంనగర్ ఆదిలాబాద్ మెదక్ నిజామాబాద్ జిల్లాలోని డిగ్రీ చదువుకున్నటువంటి వారు రాబోయే ఎమ్మెల్సీ ఎలక్షన్లో తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి ఇప్పుడు ఓటును నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు, ఇటీవలే తెలంగాణ గ్రాడ్యుయేట్స్ ఫోర్స్ సంస్థను కొండగట్టు అంజన్న పుణ్యక్షేత్రంలో ఏర్పాటు చేయడం జరిగిందని,సంస్థ ముఖ్య ఉద్దేశం ఏమిటంటే ఐదు లక్షల ఓటర్ల ఎన్రోల్మెంటును చేయడమే లక్ష్యమని ,తెలంగాణ వ్యాప్తంగా ప్రచారం చేస్తున్నామని , ఓటు వేయాలంటే ఓటు హక్కును రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఈ సందర్భంగా మంథనిలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని,ఓటింగ్ నమోదు చేసుకొని ఓటింగ్ శాతాన్ని పెంచాలని ఈ విధంగా సందర్భంగా పిలుపునిచ్చారు

# నేతన్నలకు అండగా రాష్ట్ర ప్రభుత్వం

**రాష్ట్ర ప్రిన్సిపాల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ సమీక్ష**



రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి (జనంసాక్షి): చేనేత కార్మికుల సమస్యలు , వస్త్ర పరిశ్రమ అభివృద్ధి, పెండింగ్ బకాయిలు, తదితర అంశాలపై మంగళవారం వేములవాడలోని రాజన్న ఆలయ చైర్మన్ ఛాంబర్లో చేనేత కార్మికుల సమస్యలు, వస్త్ర పరిశ్రమ అభివృద్ధి,పెండింగ్ బకాయిలు, ఆర్డర్లు తదితర అంశాలపై సంబంధిత అధికారులతో ఆమె రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సిరిసిల్లలో ఎటువంటి సంక్షోభం ఉండవద్దని ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఉన్నారన్నారు. చేనేత రంగం ఎవరిపై ఆధారపడకుండా స్వతంత్రంగా ఎదగాలని పలు కార్యక్రమాలు అమలు చేస్తున్నారన్నారు. నూలు డిపో ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. పెండింగ్ బకాయిలు పూర్తి స్థాయిలో చెల్లించామని, మిగిలిన బకాయిలు ఉంటే వాటి చెల్లింపుకు చర్యలు తీసుకుంటామన్నారు. తెలంగాణలోని మహిళ సంఘాలకు 2 చీరల చొప్పున అందజేసేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని, దీని ద్వారా చేనేతలకు ఉపాధి లభిస్తుందన్నారు. తెలంగాణ సంస్కృతి,చరిత్రను ప్రతిభంబించేలా మహిళా సంఘాలకు యూనిఫాం విధంగా ఆ చీర ఉండాలని సిఎం ఆలోచిస్తున్నారని, దానికి కొత్త బ్రాండ్ ఇమేజ్ రావాలన్నారు. మహిళా గ్రూపులతో, చేనేత పరిశ్రమ ప్రతినిధులతో మాట్లాడామని , పాలిస్టర్ చీర జరీ అంచు ఉంటుందన్నారు. ఆధునికంగా ఉండే విధంగా చీరలు తయారు చేయాలని సీఎం ఆదేశించారని ఆమె తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో స్వతంత్రంగా ఆ చీరలు తయారు చేసే అవకాశం కల్పించాలని ఆసాములు కోరడంతో ప్రభుత్వం సమావేశం ఏర్పాటు చేసి దానికి తగిన విధంగా చర్యలు చేపట్టిందన్నారు. ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లా డుతూ చేనేత రంగంలో అనుభవం కలిగిన ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రత్యేక శ్రద్ధ వహించి రాజన్నసిరిసిల్ల జిల్లా పరిధిలో ఉన్న సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నారన్నారు. చేనేత సమస్యల పట్ల ముఖ్యమంత్రి సానుకూలంగా ఉన్నారని, గత ప్రభుత్వం పెట్టిన 190 కోట్ల బకాయిలను విడు దల చేశారన్నారు. టెస్కో జీఎం మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రవేశపెట్టే కొత్త పథకాల వల్ల కార్మికులకు లాభం చేకూరుతుందన్నారు. గతంలో కేవలం వైట్ క్లాత్ మాత్రమే తయారు చేశారని, అక్కడి నుంచి పీసీ, కలర్,జరీ అంచు చీరలు,జకాడ్ క్రమక్రమంగా మార్పు సాధించా మన్నారు. టెస్కో అం దించే ఆర్డర్లను చేస్తూనే ప్రైవేట్ రంగంలో గల అవకాశాలను చేనేతలు అందిపుచ్చుకోవాల న్నారు. వచ్చే లాభాలను సంఘంలోని సభ్యులంతా సమానంగా పంచుకుంటామని, నూలు డిపో ఏర్పాటు వల్ల మంచి జరుగుతుం దన్నారు. తమ వద్ద పని చేసే కార్మికులకు సైతం లాభం చేకూరుస్తామన్నారు. ఈ సమవేశంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝ,అదనపు కలెక్టర్ ఎన్.ఖీమ్యా నాయక్, ఆలయ ఈఓ వినోద్ రెడ్డి, టెస్కో జీఎం అశోక్ రావు,ఏడీ సాగర్,నేత కార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## సొంతగడ్డపై చరిత్ర సృష్టించిన భారత్

సుదీర్ఘ ఫార్మాట్ కళ తప్పింది? ఐదు రోజుల మ్యాచ్‌లో మజా ఏం ఉంటుంది? అనుకున్న అభిమానులకు అసలైన మజా టెస్టుల్లోనే ఉందని భారత జట్టు మరోసారి నిరూపించింది. ఇంగ్లండ్ బజ్‌బాల్‌ను తలదన్నేలా.. టీ20లను తలపించేలా చెలరేగిన టీమిండియా కాన్పూర్ టెస్టులో చిరస్మరణీయ విజయంతో అభిమానులను మురిపించింది. వరుణుడు అడ్డుపడినా.. రెండు రోజులు బంతి పడకున్నాసంచలన ఆటతో బంగ్లాదేశ్‌కు ముచ్చెమటలు పట్టించింది. సొంతగడ్డపై ఆధిపత్యాన్ని చెలాయిస్తూ రికార్డు స్థాయిలో 18వ సిరీస్ అందుకుంది.

స్వదేశంలో తిరుగులేని రికార్డు ఉన్న టీమిండియా మళ్లీ పంజా విసిరిసింది. రెండో టెస్టులో ఓపెనర్ యశస్వీ జైస్వాల్ (72, 51) సుడిగాలి ఇన్నింగ్స్‌కు.. స్పిన్ ద్వయం అశ్విన్(3/50), జడేజా(3/34) మ్యాజిక్ తోడవ్వగా టీమిండియా స్వల్ప లక్ష్యాన్ని ఆడుతూ పాడుతూ ఛేదించి సిరీస్ పట్టేసింది. రోహిత్ శర్మ బృందం కాన్పూర్‌లో అసాధ్యాన్ని సాధ్యం చేయడంతో.. స్వదేశం లో వరుసగా 18వ సిరీస్ టీమిండియా ఖాతాలో చేరింది. విశేషం ఏంటంటే.. టెస్టుల్లో మరే జట్టు సొంతగడ్డపై ఇన్ని సిరీస్‌లు గెలవలేదు.



## దిగ్గజ ఆల్‌రౌండర్‌కు ప్రత్యేక బహుమతి

కాన్పూర్‌లో టీ20 తరహా విధ్వంసంతో బంగ్లాదేశ్‌ను వణికించిన భారత జట్టు చిరస్మరణీయ విజయం నమోదు చేసింది. రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ తుఫాన్‌లా విరుచుకుపడ్డ విరాట్ కోహ్లీ మ్యాచ్ ముగియగానే ప్రత్యర్థి ఆటగాళ్లను కలిశాడు. ఓటమి బాధలో ఉన్న బంగ్లాదేశ్ మాజీ కెప్టెన్ షకీబుల్ హసన్‌ను ఓదార్చాడు. భారత్‌పై చివరి టెస్టు ఆడేసిన అతడికి విరాట్ ప్రత్యేక బహుమతి అందించాడు. కాన్పూర్ టెస్టు సమయంలోనే టీ20లకు.. టెస్టులకు సైతం వీడ్కోలు ప్రకటించిన షకీబ్‌కు కోహ్లీ తన సంతకంతో కూడిన బ్యాట్‌ను బహూకరించాడు. దిగ్గజ ఆటగాడి నుంచి.. కెరీర్‌లో చివరి టెస్టు వేళ మర్చిపోలేని బహుమతి దక్కడంతో షకీబ్ సంబురపడిపోయాడు. స్వదేశంలో దక్షిణాఫ్రికాతో టెస్టు సిరీస్ అనంతరం షకీబ్ సుదీర్ఘ ఫార్మాట్ నుంచి కూడా వైదొలిగే అవకాశముంది.



# టీమిండియా జైత్రయాత్ర



**బంగ్లాపై రెండో టెస్టులో విక్టరీ..**

- సిరీస్‌ను క్లీన్ స్వీప్ చేసిన రోహిత్ సేన
- ప్రపంచ రికార్డు నెలకొల్పిన రోహిత్ సేన

*వర్షం అంతరాయం కారణంగా దాదాపు రెండు రోజుల ఆట రద్దైన కాన్పూర్ టెస్టులో భారత్ చారిత్రాత్మకమైన విజయాన్ని సాధించింది. బంగ్లాదేశ్‌పై 7 వికెట్ల తేడాతో ఘన విజయాన్ని సొంతం చేసుకుంది. రెండవ ఇన్నింగ్స్‌లో 95 పరుగుల లక్ష్యాన్ని భారత్ కేవలం 3 వికెట్లు కోల్పోయి ఛేదించింది. లక్ష్య ఛేదనలో ఓపెనర్ యశస్వి జైస్వాల్ అర్ధ సెంచరీతో చెలరేగాడు. దీంతో టెస్ట్ సిరీస్ 2-0 తేడాతో కైవసం చేసుకుంది.*

**కాన్పూర్:** టెస్టు సిరీస్‌ను రోహిత్ సేన క్లీన్ స్వీప్ చేసింది. బంగ్లాదేశ్‌తో జరిగిన రెండో టెస్టులో సూపర్ విక్టరీ కొట్టింది ఇండియా. రెండో ఇన్నింగ్స్‌లో 95 పరుగుల లక్ష్యాన్ని టీమిండియా మూడు వికెట్లు కోల్పోయి అందుకున్నది. దీంతో భారత్ 7 వికెట్ల తేడాతో విజయం నమోదు చేసింది. ఓపెనర్ జైస్వాల్ తన పవర్ హిట్టింగ్‌తో ఆకట్టుకున్నాడు. అన్ని ఫార్మాట్లకు తగ్గ క్రికెట్ స్ట్రోక్స్‌తో చెలరేగిపోతున్నాడు. రెండో ఇన్నింగ్స్‌లో జైస్వాల్ హాఫ్ సెంచరీ నమోదు చేశాడు. 51 రన్స్ చేసి ఔటయ్యాడు. కోహ్లీ 29 రన్స్ చేసి నాటౌట్‌గా నిలిచాడు.

అంతకుముందు మంగళవారర ఉదయం బంగ్లాదేశ్ రెండో ఇన్నింగ్స్‌లో 146 రన్స్‌కు ఆలౌటైంది. భారత బౌలర్లలో బుమ్రా, అశ్విన్, జడేజాలు చెరి మూడేసి వికెట్లు తీసుకున్నారు. జడేజా మూడు ఓవర్లలో మూడు వికెట్లు తీసి.. భారత గెలుపునకు బాటలు వేశాడు. అయిదో రోజు 26 పరుగుల వద్ద రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన బంగ్లాదేశ్.. కేవలం 146 రన్స్‌కే ఆలౌటైంది. దీంతో ఇండియాకు స్వల్ప టార్గెట్ దక్కింది.

ఈ మ్యాచ్‌లో టీమిండియా చాలా డేరింగ్ గేమ్ ఆడింది. వాస్తవానికి వర్షం వల్ల రెండు రోజుల ఆట రద్దు అయ్యింది. అయితే తొలి ఇన్నింగ్స్‌లో టీమిండియా చాలా వేగంగా స్కోర్ చేసింది. నాలుగో రోజు ఫటా ఫటా రన్స్ రాబట్టింది. బంగ్లా తొలి ఇన్నింగ్స్ కన్నా ఎక్కువ రన్స్ స్కోర్ చేసి డిక్లేర్ చేసింది. ఇక అయిదో రోజు అంతే వేగంగా బంగ్లా బ్యాటర్లను ఔట్ చేసి విజయానికి మార్గం సులువు చేసుకున్నది. భారత బౌలర్లు, బ్యాటర్లు.. రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ రాణించారు.

ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్ రేసులో ముందున్న భారత జట్టు విధ్వంసక ఆటతో అగ్రస్థానాన్ని కాపాడకుంది. సొంతగడ్డపై రికార్డు సిరీస్‌లను కొల్లగొట్టిన జట్టుగా చరిత్రపుటల్లోకి ఎక్కింది. 2013 నుంచి 2024.. ఈ 11 ఏండ్ల కాలంలో భారత్ స్వదేశంలో జరిగిన టెస్టు సిరీస్‌లలో 18 పర్యాయాలు ప్రత్యర్థులను మట్టికరిపించింది. ఇక వరల్డ్ నంబర్ 1 జట్లలో ఒకటైన ఆస్ట్రేలియా వల్ల కూడా కాని రికార్డు భారత్ సొంతమైంది.

కంగారూ టీమ్ 1994 నుంచి 2000 మధ్య వరుసగా 10 టెస్టు సిరీస్‌లు సాధించింది. అదే ఆసీస్ 2004 - 08 మధ్య కూడా పదో సిరీస్ కైవసం చేసుకుంది. ఒకప్పుడు ప్రమాదకర జట్టు అయిన వెస్టిండీస్ 1976-1986 కాలంలో వరుసగా 8 టెస్టు సిరీస్‌లతో రికార్డు సృష్టించింది. న్యూజిలాండ్ జట్టు కూడా 2017-20లో సొంతగడ్డపై వరుసగా ఎనిమిది టెస్టు సిరీస్ విజయాలతో ప్రత్యర్థులకు దడ పుట్టించింది.

### నాలుగో జట్టుగా రికార్డు

కాన్పూర్ టెస్టులో పలు రికార్డులు బద్ధలు కొట్టిన భారత జట్టు 180వ విజయం నమోదు చేసింది. చెపాక్ టెస్టులో భారీ విజయంతో దక్షిణాఫ్రికా(179 టెస్టు) రికార్డు సమం చేసింది. ఇప్పుడు కాన్పూర్ విక్టరీతో రోహిత్ సేన 180వ విజయాన్ని సొంతం చేసుకుంది. ఈ జాబితాలో ఆస్ట్రేలియా 414 విజయాలతో అగ్రస్థానంలో ఉంది. క్రికెట్‌కు పుట్టినిల్లు అయిన ఇంగ్లండ్(397), వెస్టిండీస్(183)లు రెండు, మూడు స్థానాల్లో కొనసాగుతున్నాయి.

# నిరీక్షణ ఫలించేనా?

- రెండు రోజుల్లో క్రికెట్ మహా జాతర..
- అందని ద్రాక్షపై అమ్మాయిల గురి..!



వరల్డ్ కప్ అంటే చాలు అభిమానులు పండుగ చేసుకుంటారు. విశ్వ వేదికపై అభిమాన ఆటగాళ్ల విన్యాసాలను, సొంత జట్టు అద్భుత విజయాలను తిలకించి మురిసిపోతారు. ఇప్పుడు దసరాకు ముందే క్రికెట్ మహా జాతర మొదలవ్వనుంది. మరో రెండు రోజుల్లో మహిళల టీ20 వరల్డ్ కప్ ఆరంభం కానుంది. ఈ మెగా టోర్నీలో తొలి ట్రోఫీ నిరీక్షణకు తెరదించాలని భారత మహిళల జట్టు ఎంతో ఉత్సాహంగా సిద్ధమవుతోంది. ఎనిమిది సీజన్లుగా అందని ద్రాక్షలా ఊరిస్తున్న ట్రోఫీని పట్టేయాలని హర్మన్‌ప్రీత్ కౌర్ సేన పట్టుదలతో ఉంది. రెండేండ్ల క్రితం.. 2020లో భారత జట్టును ఫైనల్ చేర్చిన ఆమె ఇప్పుడు కప్‌తోనే తిరిగి స్వదేశం రావాలని కంకణం కట్టుకుంది.

ఐసీసీ టీ20, వన్డే వరల్డ్ కప్.. భారత మహిళల జట్టు ప్రతిసారి గట్టెక్కని పరీక్ష ఇది. గత ఎనిమి సీజనల్లో 2020 మినహా టీమిండియా ప్రదర్శన అంత గొప్పగా ఏమీ లేదు. హర్మన్‌ప్రీత్ కౌర్ సారథ్యంలో 2020లో ఫైనల్ చేరిన భారత జట్టు ఆస్ట్రేలియాకు తలొంచింది. బ్యాటింగ్, బౌలింగ్ రెండిటా విఫలమైన అమ్మాయిల బృందం 85 పరుగుల తేడాతో ఓడి రన్నరప్‌తో సరిపెట్టుకుంది. ఆ తర్వాతి ఎడిషన్‌లో సెమీస్ ముందే టీమిండియా పోరాటం ముగిసింది.

అయితే.. రెండు నెలల క్రితం పొట్టి ప్రపంచ కప్‌తో దేశాన్ని సంబురాల్లో ముంచెత్తిన పురుషుల జట్టును స్ఫూర్తిగా తీసుకొని చరిత్ర సృష్టించాలని హర్మన్‌ప్రీత్ బృందం భావిస్తోంది. అక్టోబర్ 4న న్యూజిలాండ్‌తో జరిగే మ్యాచ్‌తో టీమిండియా వరల్డ్ కప్ వేటను మొదలెట్టనుంది.

### ఫామ్‌లో ఓపెనర్లు

ఇక మహిళల ప్రీమియర్ లీగ్‌లో వరల్డ్ క్లాస్ బౌలర్లను ఉతికేసిన ఓపెనర్ షఫాలీ వర్మ, స్మృతి మంధాన లు సూపర్ ఫామ్‌లో ఉన్నారు. మిడిలార్డర్‌లో ఇన్నింగ్స్‌ను నడిపించే బాధ్యతను జెమీమా రోడ్రిగ్స్, కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్, రీచా ఘోష్, పూజా వస్త్రాకర్లు సమర్ధంగా పోషిస్తున్నారు. పేసర్లు రేణుకా సింగ్, అరుంధతీ రెడ్డి.. స్పిన్నర్లు శ్రేయాంక పాటిల్, రాధా యాదవ్, ఆశా శోభనలు సైతం వికెట్ల వేటతో చెలరేగుతున్నారు. అయితే.. వరల్డ్ కప్ ముందు కొండంత ఆత్మవిశ్వాసం కూడగట్టుకోవాలనుకున్న భారత జట్టుకు శ్రీలంక షాకిచ్చింది. ఆసియా కప్‌లో రికార్డు ట్రోఫీలు కొల్లగొట్టిన టీమిండియాకు చెక్ పెడుతూ తొలిసారి చాంపియన్‌గా అవతరించింది. లేదంటే.. వరుసగా 9వ టైటిల్‌తో భారత్ ఉత్సాహంగా వరల్డ్ కప్ యాత్రను మొదలెట్టేది.

గ్రూప్'ఏ'లో ఉన్న భారత్‌కు కఠిన ప్రత్యర్థులు ఎదురుకానున్నారు. తొలి ట్రోఫీ కోసం చకోర పక్షిలా నిరీక్షిస్తున్న టీమిండియాకు డిఫెండింగ్ చాంపియన్ ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, పాకిస్థాన్, శ్రీలంకలు గట్టి పోటీనిచ్చే అవకాశం ఉంది. లీగ్ దశలో హర్మన్‌ప్రీత్ సేన అన్ని మ్యాచ్‌లు గెలిస్తే సెమీస్ చేరడం ఖాయం. ఎందుకంటే.. ఈ రెండేండ్లలో భారత జట్టు ఆట ఎంతో మెరుగు పడింది. ఈ ఏడాది ఆరంభంలో సొంత గడ్డపై హర్మన్‌ప్రీత్ సేన ఆస్ట్రేలియా, ఇంగ్లండ్‌లను చిత్తుగా ఓడించింది. అదే ఉత్సాహంలో దక్షిణాఫ్రికాను కూడా చిత్తు చేసింది.

## దూకుడే మంత్రగా దూసుకొస్తున్న కుర్రాళ్లు..



'కొత్త నీరు వచ్చినప్పుడు పాత నీరు ప్రభ తగ్గిపోతోంది'.. ఈ నానుడి అన్నిరంగాలతో పాటు క్రికెట్‌కు కూడా వర్తిస్తుందండోయ్.. ప్రపంచ క్రికెట్‌లో దిగ్గజాల రికార్డులను బద్ధలు కొడుతూ ఫ్యాబ్- 4గా చరిత్రకెక్కిన ఆ నలుగురు మనందరికీ సుపరిచితమే. విరాట్ కోహ్లీ, జో రూట్, స్టీవ్ స్మిత్, కేన్ విలియమ్సన్. దాదాపు 10 ఏండ్ల కిందట వాళ్ల కెరీర్ ఎలా మొదలైందో.. ఇప్పుడు కోహ్లీ, రూట్, కేన్ మామ, స్మిత్‌లు ఏ స్థాయిలో ఉన్నారో తెలిసిందే. అచ్చుగుద్దినట్టు ఈతరంలోనూ ఓ నలుగురి ప్రయాణం అలానే సాగుతోంది. భవిష్యత్ తారలుగా ప్రశంసలు అందుకుంటూ సంచలన ఇన్నింగ్స్‌లతో.. పరుగుల ప్రవాహంతో.. రికార్డుల వెల్లువతో శరవేగంగా దూసుకొస్తున్నారు. నయా ఫ్యాబ్- 4గా పాగా వేసేందుకు సిద్దంగా ఉన్నారు. ఇంతకు వాళ్లెవరో ఊహించారా..? ఈ రెండేండ్ల కాలలో రికార్డుల పర్వం లిఖిస్తున్న ఆ నలుగురు ఇంకెవరు.. యశస్వీ జైస్వాల్, కమిందు మెండిస్, హ్యారీ బ్రూక్, రచిన్ రవీంద్రలు. సంప్రదాయ షాట్లతో కోహ్లీ, రూట్, స్మిత్, విలియమ్సన్‌లు పాపులర్ అవ్వగా.. ఈ యంగ్ గన్స్ మాత్రం దూకుడే మంత్రగా హీరోలు అవుతున్నారు.

# నోరు అదుపులో పెట్టకపోతే తగిన బుద్ధి చెప్తాం

- శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నేతల దిష్టిబొమ్మల దగ్ధం
- కెసిఆర్, కేటీఆర్, హరీష్ రావుల దిష్టిబొమ్మలు దగ్ధం
- ఫోటోను చెప్పుతో కొడుతూ దిష్టిబొమ్మను దగ్ధం చేసిన మహిళా కాంగ్రెస్ నేతలు





కూకట్ పల్లి, అక్టోబర్ 01(జనంసాక్షి):
రాష్ట్ర దేవాదాశాఖ మంత్రి కొండా సురేఖ పై బిఆర్ఎస్ నేతలు సోషల్ మీడియాలో చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ మంగళవారం కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీలోని టెంపుల్ బస్ స్టాప్ లో శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కెసిఆర్ కేటీఆర్ హరీష్ రావుల దిష్టి బొమ్మలు దగ్ధం చేశారు. ఈ సందర్భంగా శేరి సతీష్ రెడ్డి మహిళ నాయకురాలు మాట్లాడుతూ తెలంగాణ బీసీ ఆడబిడ్డ కొండా సురేఖ కు రఘునందన్ రావు బీజేపీ ఎంపీ మెదక్ మెడలో దండ వేశాడని కళ్యాణ్ లక్ష్మి డబ్బులు ఇచ్చారా అని ఎగతాళి చేసి అవమానించిన కేటీఆర్, హరీష్ రావు దిష్టిబొమ్మల దహన సంస్కారం చేసినట్లు తెలిపారు. తెలంగాణ ప్రజలు ఎన్నికల్లో చిత్తుగా ఓడించిన బీఆర్ఎస్ నాయకులకు బుద్ధి రాలేదని బుద్ధి రాలేదని,వారికి రాజకీయ సంతాపం ప్రకటించినట్లు తెలిపారు.

తెలంగాణ బడుగు బలహీనవర్గాల మహిళను అవమానిస్తే ఊరుకునే ప్రసక్తే లేదని అందుకే మహిళలు బీఆర్ఎస్ నేతలను చెప్పుతో కొట్టే పరిస్థితి వచ్చిందన్నారు. కెసిఆర్,హరీష్ రావు కేటీఆర్ లు బడుగు బలహీన వర్గాల ప్రజల ఆగ్రహానికి గురి కావద్దని హెచ్చరించారు. మహిళల గురించి బలుపు మాటలు మాట్లాడి ఓడిపోయిన సిగ్గు శరం లేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కార్యక్రమంలో.. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఫణింద్ర,రేష్మ 114 డివిజన్ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్, మేకల మైకెల్, లక్ష్మీనారాయణ, నల్లికాంత్, రాజ ముదిరాజ్, శ్రీకాంత్ గుప్తా, శ్రీధర్ చారి, సోను, సతీష్, మహిళా డివిజన్ నాయకురాలు సంధ్య, పొన్నం రజిత, జోజమ్మ, మారు, యమునా, సుందరి, విజయలక్ష్మి, మమత, రమ్య, మరి మహిళా నాయకురాలు పెద్ద ఎత్తున తదితరులు పాల్గొన్నారు.

# ఏ రాష్ట్రంలో బీజేపీ రైతు రుణాలు మాఫీ చేసింది?

- కాంగ్రెస్ అమలు చేస్తున్న సబ్సిడీలను ఎక్కడ ఇచ్చింది?
- దొంగ దీక్షలను అన్నదాతలు నమ్మరు : కెఎల్ఆర్



**మహేశ్వరం, అక్టోబర్ 1 (జనం సాక్షి) :** కాంగ్రెస్ పార్టీ ఇచ్చే ఆరు గ్యారెంటీల్లో ఒక సంక్షేమ పథకమైనా... బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రంలో అమలు చేసిందా అని మాజీ ఎమ్మెల్యే, మహేశ్వరం నియోజకవర్గం ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ప్రశ్నించారు. ఏకకాలంలో రూ. 2లక్షల రుణాలు మాఫీ చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికి దక్కిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందన్న అక్కసుతో దొంగ దీక్షలకు బీజేపీ నేతలు దిగితే.. హైడ్రా పేరుతో డ్రామారావు హైడ్రామా చేస్తున్నారని కేఎల్ఆర్ మండిపడ్డారు.

ఇచ్చిన ప్రతీ హామీని అమలు చేసే బాధ్యత కాంగ్రెస్ దేనన్నారు. గత ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పినా రెండు పార్టీలకు సిగ్గు రాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు కిచ్చెన్న.సీఎం రేవంత్ రెడ్డి ప్రజాపాలన చేస్తుంటే గజినీ అయితే... ప్రభుత్వ సంస్థలను తెగనమ్ముతూ కార్పొరేట్ పాలన చేస్తున్న మోడీ ఏమవుతారో చెప్పాలని కేంద్రమంత్రులు, రాష్ట్ర నాయకత్వాన్ని లక్ష్మారెడ్డి ప్రశ్నించారు. స్థానిక సంస్థల ఎన్నికల మెప్పుకోసమే బీజేపీ, బీఆర్ఎస్ కలిసి నాటకం ఆడుతున్నాయన్నారు కేఎల్ఆర్.

### పార్టీ కష్ట కాలంలో పనిచేసిన
## పాత కార్యకర్తలకి పదవులిచ్చే ప్రయత్నం!

**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహా దారు ఆర్కర్ వేణుగోపాల్ రావు**



**మహేశ్వరం, అక్టోబర్ 1 (జనం సాక్షి) :** పార్టీలో చాలా కాలం నుండి పనిచేస్తూ పార్టీని అంటిపెట్టుకొని కష్టకాలంలో పార్టీకి అండగా నిలుస్తున్న సీనియర్ కార్యకర్తలకు వివిధ నామినేట్ పదవుల్లో నియామకం చేసేందుకు ప్రభుత్వం ఆలోచిస్తుందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు అర్కర్ వేణుగోపాలరావు అన్నారు. ఇటీవల నగరంలోని బ్రాహ్మణ సంఘాల నాయకులు తెలంగాణ వైదిక బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు బ్రహ్మశ్రీ మురుకుంట రాజేశ్వర శర్మ, ప్రధాన కార్యదర్శి రుద్రవీణ బాలసుబ్రమణ్యం, వక్కలంక శ్రీనివాస రావు, పాపయ్యా శర్మ, ఉప్పాల అనిల్ శర్మ , షణ్ముఖ శ్రీనివాస్, బ్రహ్మఋషి, వెంకటేష్, వేణుగోపాలరావును కలిసిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ బ్రాహ్మణ సంఘ నాయకులు బ్రాహ్మణ సంక్షేమ సంఘ సమాఖ్య ప్రాంతీయ కార్యదర్శి వక్కలంక శ్రీనివాసరావు మా ప్రతినిధితో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ పార్టీ అభివృద్ధికి కృషిచేసిన వారికి మాత్రమే తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్, తెలంగాణ బ్రాహ్మణ కార్పొరేషన్ల లలో పదవులు ఇచ్చేందుకు ప్రభుత్వం ఆలోచించాలని అర్కర్ వేణుగోపాల్ ను కోరినట్లు తెలిపారు .అందుకు వేణుగోపాలరావు తన స్పందన తెలియజేస్తూ ఈ విషయం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకువెళ్లి కేవలం కాంగ్రెస్ పార్టీలో పని చేసిన వారికి మాత్రమే పదవులు వచ్చే విధంగా ముఖ్యమంత్రిని, మంత్రిని, ఒప్పించే ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చినట్లు వక్కలంక శ్రీనివాసరావు తెలిపారు.

# కార్మికులే డ్రైవర్లు...

**ఇచ్చేది కార్మికుడి వేతనం.. చేయించేది డ్రైవర్ పనులు**




**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 1 (జనం సాక్షి) :** వేములవాడ మున్సిపల్‌లో కార్మికులే డ్రైవర్లుగా విధులు నిర్వహిస్తున్నారు. గత కొన్ని సంవత్సరాల క్రితం మున్సిపల్ పరిధిలో ఇంటింటికి చెత్తను తరలించేందుకు ఆటో ట్రాలీలను కొనుగోలు చేయగా వాటికి 15 మంది డ్రైవర్లను నియామకం చేశారు. దీనిలో ముగ్గురి ధ్రువీకరణ పత్రాలు సక్రమంగా లేవని తొలగించడంతో 12 మంది డ్రైవర్లు మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు. మున్సిపల్ పరిధిలో 27 మంది ఆటోలకు, ట్రాక్టర్లకు డ్రైవర్లు ఉండాల్సి ఉండగా 13 మంది డ్రైవర్ పోస్ట్ లో నియామకమైన వారు ఉండగా మిగతా 14 మంది కార్మికులే డ్రైవర్లుగా విధులు నిర్వహిస్తున్నారు. మున్సిపల్ కార్మికులుగా పనిచేస్తున్న కొంతమంది కార్మికులకు డ్రైవింగ్ లైసెన్స్ ఉండడం వల్ల వారికి ఆటోలను, ట్రాక్టర్లను అప్పగించి వారి ద్వారా చెత్త సేకరణ చేస్తున్నారు.

### డ్రైవర్ల జీతాలు రూ 20,500
**కార్మికుల జీతాలు రూ 14,800**

మున్సిపల్ లో కార్మికులుగా ఉన్న కొంతమందిని ఆటో డ్రైవర్లుగా చేపిస్తున్న అధికారులు వారి శ్రమ దోపిడిని దోచుకుంటున్నారు. వారికి కార్మికుడి వేతనమే అందజేస్తూ డ్రైవర్ పనులు చేపిస్తున్నారు. మున్సిపల్‌లో ఆటో డ్రైవర్‌గా ఔట్సోర్సింగ్ ద్వారా నియామకం అయిన వారికి రూ 20,500 చెల్లిస్తుండగా కార్మికులకు మాత్రం ఆటో డ్రైవర్‌గా పని చేపిస్తూ వారికి రూ 14,800 చెల్లించడం మతలబేంటో అర్థం కావడం లేదు.

### డ్రైవర్లను నియామకం చేయాలి

వేములవాడ మున్సిపల్ పరిధిలో అవుట్సోర్సింగ్ ద్వారా ఆటోలు, ట్రాక్టర్లు ద్వారా చెత్త సేకరణ నిర్వహిస్తున్న క్రమంలో సానిటేషన్ కార్మికులుగా వచ్చిన వారిలో 27 మంది కార్యాలయ పనులలో విధులు నిర్వహిస్తున్నారు. వీరిలో 14 మంది ఆటో డ్రైవర్లుగా విధులు నిర్వహించడం వల్ల పారిశుద్ధ కార్మికులు పలు ఇబ్బందులు పడుతున్నారు. పాలకవర్గం,అధికారులు చొరవ చూపి ఆటో డ్రైవర్లను నియామకం చేసుకుంటే పారిశుద్ధం మెరుగవుతుందని ప్రజలు వాపోతున్నారు.

# పారమిత విద్యాసంస్థల్లో ముందస్తు బతుకమ్మ సంబరాలు

- పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇ.ప్రసాదరావు





**కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 01 (జనంసాక్షి) :** కరీంనగర్ లోని పారమిత విద్యాసంస్థల్లో ముందస్తు బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థినులు సంప్రదాయక దుస్తులు ధరించి, సృజనాత్మక నైపుణ్యంతో వివిధ రకాల పూలతో పోటా పోటీగా బతుకమ్మలను పేర్చి అలంకరించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లులకు బతుకమ్మలను పేర్చే విధానం, బతుకమ్మ పాటల పోటీలను నిర్వహించి బహుమతులను అందజేశారు. అనంతరం వివిధ తరగతుల విద్యార్థినులు వారి తల్లులు, ఉపాధ్యాయినులు, కోలటాలతో, నృత్యాలతో పాటలతో పలువురిని అలరించారు. ఈ సందర్భంగా పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇ. ప్రసాదరావు విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, పాఠశాల తల్లిదండ్రులకు ముందస్తు బతుకమ్మ , దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, వినోదరావు, రాకేశ్, ప్రాచీ, వియుయం ప్రసాద్, రమణ, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు బాలాజీ, ప్రశాంత్, కవితాప్రసాద్, ప్రోగ్రాం హెడ్ గోపీకృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సద్దుల బతుకమ్మకు, దసరా ఉత్సవాలకు విస్తృత ఏర్పాట్లు

- రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖామంత్రి కొండ సురేఖ
- అధికారులతో ఏర్పాట్ల పై సమీక్షించిన మంత్రి



**వరంగల్ బ్యూరో, అక్టోబర్ 01 (జనం సాక్షి) :** బతుకమ్మ, దసరా పండుగ ఉత్సవాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా విస్తృత ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖామాత్యులు శ్రీమతి కొండ సురేఖ అధికారులను ఆదేశించారు.మంగళవారం కరిమాబాద్ దసరా ఉత్సవ కమిటీ ఆధ్వర్యం లో జిల్లాకలెక్టర్ డాక్టర్ సత్య శారదా అధ్యక్షతన జిల్లా యంత్రాంగం, జిడబ్ల్యు ఎంసీ సంయుక్త ఆధ్వర్యంలో రంగలీల మైదానం (ఉర్సు గుట్ట) కరీమాబాద్ ప్రాంతం లో సద్దుల బతుకమ్మ, దసరా పర్వదినం సందర్భం గా నిర్వహించిన సమావేశానికి మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథిగా హాజరై నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి నగర పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝా జిల్లా కలెక్టర్ డా సత్య శారద బల్దియా కమీషనర్ డా.అశ్విని తానాజీ వాకడే లతో కలసి సమీక్షించి సమర్ధ నిర్వహణకు సంబంధిత శాఖల అధికారులకు దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..తెలంగాణ ఆడపడుచులు ఎంతో భక్తి శ్రద్ధలతో తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించే విధంగా బతుకమ్మ జరుపుకుంటామని వారి సౌకర్యార్థం అవసరమగు ఏర్పాట్లు చేయాలన్నారు. బతుకమ్మ జరుపుకునే అన్ని ప్రాంతాల వద్ద మైదానం చదును, రహదారిపై గుంతలు పూడ్చాలని, డస్టింగ్, లైటింగ్, మంచినీటి సౌకర్యం తదితర మౌలిక సదుపాయాలతో పాటు చెరువులలో గుర్రెపు డెక్క తొలగించాలని,ఆయా పనులు వేగవంతంగా చేపట్టి బుధవారం నాటికి పూర్తి చేయాలన్నారు. బతుకమ్మ ఆట స్థలాల వద్ద ప్రతిరోజు శుభ్రం చేయాలని మునిసిపల్ అధికారులను సూచించారు.దసరా పర్వదినం సందర్భంగా రంగలిలా మైదానంలో అంగరంగ వైభవంగా జరుపుకొనే వేడుకలకు దసరా కమిటీ కోరిన విధంగా అన్ని సౌకర్యాలు కల్పించాలని అన్నారు. తగినంత లైటింగ్ పారిశుద్ధ్యం మంచినీటి సౌకర్యం , సీటింగ్ ట్రాఫిక్ నియంత్రణ, మహిళ పురుషుల పోలీసులతో పటిష్ట పోలీసు బందోబస్తు, సిసి కెమెరాల ఏర్పాటు, నిరంతరాయ విద్యుత్ సరఫరా, నగరం నలుమూలల నుండి ప్రజలు వచ్చేలా టిఎస్ఆర్టిసి ద్వారా బస్సుల ఏర్పాటు, పార్కింగ్ , వైద్య ఆరోగ్యశాఖ ద్వారా వైద్య అంబులెన్సు , అగ్నిమాపక యంత్రం ఏర్పాటు, ఆయా చెరువుల వద్ద గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలన్నారు. తెలంగాణ సంప్రదాయం, సాంస్కృతి ప్రతిబింబించే విధంగా సాంస్కృతిక కార్యక్రమలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రధాన అంతర్గత రహదారులలో గుంతలను పూడ్చాలన్నారు. ఏలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో అంకిత భావంతో ఏర్పాట్లు చేయాలని మంత్రి కోరారు.నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ అనుభవజ్ఞులైన అన్ని విభాగాల అధికారుల సహకారంతో పండుగల ఏర్పాట్లను విజయవంతం చేయాలని బల్దియా కమిషనర్ ఆయా విభాగాలతో ఇప్పటికే సమావేశాలు ఏర్పాటు చేసి విజయవంతం చేయడానికి తగు సూచనలు చేయడం జరిగిందని లైటింగ్ డస్టింగ్ బల్దియా వ్యాప్తంగా ఉన్న అన్ని చెరువుల్లో గుర్రపు డేక్క తొలగింపు గతంలో మాదిరిగా ఆలయాలకు లైటింగ్ ఏర్పాట్లు ఏర్పాట్లు చేయడం తో పాటు సద్దుల బతుకమ్మ పండుగ వరకు గుర్రపు డెక్క సకాలంలో తొలగింపుతో పాటు ప్రణాళిక ప్రకారం అన్ని ఏర్పాట్లు పూర్తి చేయుటకు జీ డబ్ల్యు ఎం సి ముందుకు వెళుతునన్నదని, మంత్రివర్యుల సూచన మేరకు బల్దియా తరపున చేపట్టవలసిన కార్యక్రమాలను సమీక్షించుకొని ఏమైనా అసంపూర్తి గా మిగిలియున్న పనులు ఉంటే కమీషనర్ పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటారని బల్దియా తరఫున అదనపు ఏర్పాట్లు చేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని నగర పరిధిలోని చెరువుల వద్ద చేయాల్సిన ఏర్పాట్ల గురించి కమిషనర్ క్షేత్రస్థాయిలో పర్యటించి వేగవంతం గా పూర్తి చేయుటకు అధికారులకు సూచనలు చేశారని ఈ సందర్భం గా మేయర్ తెలిపారు.జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ సద్దుల బతుకమ్మ దసరా నిర్వహించుకొనుటకు శాఖల అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. బల్దియా సంబంధిత శాఖల అధికారులతో ఆయా పనులు త్వరితంగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు.నగర పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ వేడుకలు ప్రశాంతంగా నిర్వహించుటకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు భారీ వాహనాలు ప్రధాన రహదారిపై రాకుండా మళ్లించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు మరుపల్ల రవి, పల్లం పద్మ రవి, డిసిపి సలీమా, అదనపు కలెక్టర్ సంధ్యా రాణి అదనపు కమిషనర్ రాజేందర్ రెడ్డి పోలీస్, ఇరిగేషన్ ఎన్పీడీసీఎల్, ఫైర్, మెడికల్ అండ్ హెల్త్, తదితర శాఖల అధికారులు, దసరా ఉత్సవ కమిటీ సభ్యులు సంజయ్, గుండు పూర్ణచందర్, మధుసూదన్ రాం మూర్తి సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# పండగ పూట పస్తులేనా..?

- ధరణి ఆపరేటర్ల వేతన వెతలు
- ఏడు నెలలుగా జీతాల కోసం ఎదురు చూపులు

**బెల్లంపల్లి, అక్టోబర్ 1, (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ముఖ్య పండగ అయిన దసరాకు సైతం పస్తులేనా అని తహసీల్దార్ కార్యాలయాల ధరణి ఆపరేటర్లు ప్రశ్నింస్తున్నారు. ఏడు నెలలుగా జీతాలు రాక ఎదురు చూపులే మిగిలాయని వేదన చెందుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 671 మంది తహసీల్దార్ కార్యాలయాల్లో విధులు నిర్వహిస్తున్నారు. ఏడు నెలలుగా జీతాలు రాకపోతే ఎలా బతకాలని వారు ప్రశ్నిస్తున్నారు. ఒక నెల జీతం ఆలస్యంగా వస్తేనే ఇబ్బందులు పడే అధికారులు తమకు జీతాలు రాక అర్ద సంవత్సరం దాటినా పట్టించు కోవడం లేదని వారు అంటున్నారు. వాస్తవానికి తహసీల్దార్ కార్యాలయాల్లో పనిచేసే ధరణి కంప్యూటర్ ఆపరేటర్లకు ప్రభుత్వం నెలకు 29 వేల రూపాయలు చెల్లిస్తుండగా థర్డ్ పార్టీ ఏజెన్సీ మాత్రం కేవలం 13 వేల రూపాయలు మాత్రమే ఇచ్చి శ్రమ దోపిడీకి పాల్పడుతుందని అన్నారు. అదికూడా రెండు, మూడు నెలలకోసారి కాకుండా ఏడెనిమిడి నెలలకోసారి చెల్లిస్తే ఎలా బతకాలి అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర పెద్ద పండగ బతుకమ్మ పండగకు ఇంట్లో భార్య పిల్లలకు కనీసం కొత్త బట్టలు కొనుక్కోలేని పరిస్థితులు ఉన్నాయని వారి బాధను వెళ్ళగక్కుతున్నారు. రాష్ట్రఖజానాకు ప్రతిరోజూ భూమి రిజిస్ట్రేషన్ల ద్వారా పెద్ద మొత్తంలో ఆదాయం తీసుకు వచ్చే తమను ప్రభుత్వం గుర్తించాలని వారు కోరుతున్నారు. వచ్చే అరకొర జీతంతో ఎలాగోల జీవితాల్ని నెట్టుకొస్తుంటే ఇలా ఏడెనిమిడి నెలలుగా జీతాలు రాకపోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నామని వారు అంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమ వేతనాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

### జీతాలు రాక తిప్పలు అయితాంది



జీతాలు రాక ఏడు నెలలు అవుతుంది. ఇన్ని నెలలు కిందామీదా పడి కుటుంబాన్ని నెట్టుకొచ్చాము. ఇప్పుడు బతుకమ్మ, దసరా పండుగ వచ్చింది. మాకు కొత్త బట్టలు లేకున్నా సరే పిల్లలకు అయినా బట్టలు తీసుకుందాం అనుకుంటే చేతిలో చిల్లి గవ్వ కూడా కూడా లేదు. అధికారులు స్పందించి మా వేతనాలు సకాలంలో వచ్చేలా చర్యలు తీసుకోవాలి.

– పురుషోత్తం, ధరణి ఆపరేట్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు

### ప్రతినెలా జీతాలు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలి



తహసీల్దార్ కార్యాలయాల్లో పనిచేసే ధరణి ఆపరేటర్లకు ప్రతినెలా జీతాలు ఇచ్చేలా ప్రభుత్వం, అధికారులు చర్యలు తీసుకోవాలి. ఏడెనిమిడి నెలలుగా జీతాలు రాకపోతే అప్పులపాలు అయ్యి వచ్చే జీతాలు వడ్డీలకు కూడా సరిపోతలేవు. ప్రభుత్వం ధరణి ఆపరేటర్లను ఆదుకోవాలి.

– కుమార్, ధరణి ఆపరేటర్ల సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు

# కాంగ్రెస్ ప్రభుత్వ మెడలు వంచి తీరుతాం

- 2 లక్షల రుణమాఫీ చేయిస్తాం
- రైతులకు న్యాయం జరిగే వరకు పోరాడుతాం
- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**పెద్దవంగర, అక్టోబర్ 01(జనంసాక్షి) :** కాంగ్రెస్ ప్రభుత్వ మెడలు వంచి తీరుతాం 2 లక్షల రుణమాఫీ చేయిస్తాం రైతులకు న్యాయం జరిగే వరకు పోరాడుతాం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయం లో ముఖ్య కార్యకర్తల సమావేశం ఈ నెల 4 వ తారీఖున పాలకుర్తి నియోజకవర్గం తొర్రూర్ మండల కేంద్రంలో రైతు రుణమాఫీ సంపూర్ణంగా చేయాలని చేపట్టనున్న ధర్నా కార్యక్రమం ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించిన. ఈ సందర్భంగా ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలు.100 రోజుల్లో ఆరు గ్యారంటిలు అని అధికారం లోకి వచ్చి, 6 పథకాలు అమలు చేయడంలో అట్టర్ ప్లాప్ (విఫలం) అయిన తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రైతు రుణమాఫీ 2 లక్షలు పూర్తి కాలేదు దీనిపై ప్రతి ఒక్క రైతు స్పందించి పాలకుర్తి నియోజకవర్గం తొర్రూరు మండల కేంద్రంలో చేపట్టిన ఈ ధర్నా కార్యక్రమానికి స్వచ్ఛందంగా రావాలని పిలుపునిచ్చారు. (రైతుబంధు) రైతు భరోసా ఎకరాకు రూ.15000 రైతు కూలీల కు 12000 రాలేదు రైతులు పండించిన పంటకు క్వింటాలుకు రూ.500 బోనస్ (అదనంగా) రాలేదన్నారు. ఎన్నికల సమయంలో అధికారం కోసం దాదాపుగా 420 వరకు అసాధ్యమైన 420 హామీలు యిచ్చి నెరవేర్చడంలో విఫలంఅయిన తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అన్నారు.ఈ కార్యక్రమంలో ఈదురు ఐలయ్య,రామచంద్రయ్య శర్మ, శ్రీరామ్ సంజయ్, సుధీర్, పటేల్ నాయక్, జ్ఞానేశ్వర చారి, వెంకట్రామయ్య, చింతల భాస్కర్, రాసాల సమ్మయ్య, సుభాష్, వెంకన్న, రవి స్వామి రాము, సతీష్, గోపాల్ రెడ్డి, ప్రవీణ్, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డీఎస్సీ 2024 అభ్యర్థుల వెరిఫికేషన్ ఏర్పాట్లు పూర్తి



**నిర్మల్ బ్యూరో, అక్టోబర్01 (జనంసాక్షి) :** జిల్లాలో జరుగుతున్న డీఎస్సీ-2024 అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలనకు సెయింట్ థామస్ ఉన్నత పాఠశాలలో అన్ని ఏర్పాట్లు చేశామని, పరిశీలన బృందాలకు శిక్షణ ఇచ్చామని జిల్లా విద్యాశాఖ అధికారి ఏ. రవీందర్ రెడ్డి తెలిపారు. సెయింట్ థామస్ ఉన్నత పాఠశాలలో జరుగు జిల్లాలో గల డీఎస్సీ 2024 లోని 342 ఖాళీలకు భర్తీ చేయు అభ్యర్థుల ధృవపత్రాల పరిశీలనకు పూర్తి ఏర్పాట్లు చేశారు. పరిశీలన కోసం ఏర్పాటు చేయబడ్డ 12 బృందాల పరిశీలన బృందాల సభ్యులకు, అభ్యర్థుల ధృవపత్రాల పరిశీలన విధానం, విద్యార్హతల పరిశీలన విధి విధానాలు, వివిధ అర్హత ధృవపత్రాలు పరిశీలన చేయడంలో గల వివిధ అంశాల గురించి పరిశీలన బృంద సభ్యులకు ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా అభ్యర్థుల అర్హతల ఒరిజినల్ ధృవ పత్రాలను సరైన విధంగా విధివిధానాలకు అనుగుణంగా, ఎటువంటి తప్పులకు ఆస్కారం ఇవ్వకుండా, వచ్చిన అభ్యర్థులను యొక్క ధ్రువపత్రాలను క్షుణ్ణంగా, నిశితంగా పరిశీలన చేయాలని సభ్యులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఏసీజీ పద్మ , సెక్టోరల్ అధికారులు రాజేశ్వర్, ప్రవీణ్ కుమార్, లింబాద్రి, నర్సయ్యలు, సూపరింటెండెంట్ లు రమణ, సురేందర్లు, మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు మరియు విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.



# మాజీ ఉపరాష్ట్రపతిని కలిసిన సీనియర్ జర్నలిస్టు నిమ్మరాజు

**గుంటూరు, అక్టోబర్ 1 (జనంసాక్షి) :** ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో ప్రముఖ తత్వవేత్త ఆచార్య శ్రీ కొత్త సచ్చిదానందమూర్తి శత జయంతి వేడుకలు సోమ, మంగళవారం ఎంతో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలను ప్రారంభించిన మాజీ ఉపరాష్ట్రపతి శ్రీ ముప్పవరపు వెంకయ్య నాయుడు ను సీనియర్ జర్నలిస్ట్ నిమ్మరాజు చలపతిరావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఎంతో ఘన చరిత్ర కలిగిన ఈ విశ్వవిద్యాలయం ప్రారంభం నుంచి అనేకానేక వార్తా కథనాలు రాయడం తన అదృష్టం గా చెప్పారు. ఇక్కడ పనిచేసిన పలువురు గురుదేవులు, అలాగే చదివిన విద్యార్థులతో నేటికీ సన్నిహిత సంబంధాలు ఉన్నాయని నిమ్మరాజు తెలిపారు. పర్యావరణ విభాగంలో గురుదేవునిగా పనిచేస్తున్న తన మిత్రుడు డాక్టర్ శశిధర్‌ను నాయుడుకు పరిచయం చేశారు. 1988లో నాటి రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ దగ్గుబాటి వెంకటేశ్వరరావు ఆచార్య నాగార్జున యూనివర్సిటీని సందర్శించారు వీరి పర్యటనలో నాటి విసి శ్రీ జివి జగన్నాథరాజు, ఐఏఎస్ అధికారి శ్రీ సతీష్ చంద్ర, సీనియర్ జర్నలిస్ట్ చలపతిరావు (ఆంధ్రపత్రిక) పాల్గొన్నారు.

## గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే

# భూసేకరణపై అపోహలొద్దు

- రైతులకు మెరుగైన పరిహారానికి కృషి
- భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**చిట్యాల, అక్టోబర్ 1 (జనంసాక్షి) :** గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే భూసేకరణపై రైతులు ఎలాంటి అపోహలు చెందొద్దని, మెరుగైన పరిహారం అందించే విధంగా కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే నిర్మాణానికి భూసేకరణపై చిట్యాల, టేకుమట్ల,మొగుళ్ళపల్లి మండలాలకు చెందిన రైతులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశాభివృద్ధికి రహదారులు చాలా అవసరమని గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే ద్వారా జిల్లా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. 3 మండలాల పరిధిలోని 13 గ్రామాలలోని రైతులు భూములను కోల్పోతున్నారని, భూసేకరణ విషయంలో రైతుల యొక్క సలహాలు , సూచనలు తెలుసుకోవడానికి సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.ప్రాజెక్ట్ ల కోసం భూ సేకరణ చేయడం జరుగుతుందని భూ సేకరణ చట్టం ప్రకారం రైతుల అబీష్టం మేరకు జరుగుతుందని అన్నారు. జిల్లాలో 130.5 ఎకరాలు 35 కిలో మీటర్ల మేర గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే వస్తుందని, రోడ్డు నిర్మాణం కోసం 45 మీటర్ల వెడల్పు మాత్రమే సేకరిస్తున్నామని అన్నారు. గతంలో భూపాలపల్లి జిల్లాలో సింగరేణి ఓపెన్ కాస్ట్ ల కోసం భూసేకరణ చేయడం జరిగిందనీ, ఏ ఒక్క రైతుకు కూడా అన్యాయం జరగలేదని ఆయన గుర్తు చేశారు. రైతుల డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తప్పకుండా న్యాయం చేస్తామని కలెక్టరు తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్డీవో మంగీలాల్, నేషనల్ హైవే ఈ ఈ మనోహర్, మూడు మండలాల తహసిల్దార్లు, రైతులు, కసిరెడ్డి రత్నాకర్ రెడ్డి, చెక్క నరసయ్య, అమరేందర్ రెడ్డి, కాసగాని సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు

- నెహ్రూ పార్క్ సెయింట్ మెరీస్ పాఠశాలలో 36.2 అడుగుల బతుకమ్మ

**జనగామ ప్రతినిధి, అక్టోబర్ 01(జనంసాక్షి) :** జనగామ జిల్లా కేంద్రంలోని స్థానిక నెహ్రూ పార్క్ సెయింట్ మెరీస్ పాఠశాలలో ముందస్తు బతకమ్మ సంబరాలలో భాగంగా ప్రపంచంలోకెల్లా అతి పెద్ద బతుకమ్మ ను తయారు చేసి ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డులో చోటు సంపాదించుకుంది. 36.2 అడుగుల బతుకమ్మ తయారు చేసే క్రమంలో భాగంగా పాఠశాల యాజమాన్యం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, 30 మంది ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, 700 మంది విద్యార్థులు పాల్గొని 24 గంటల లోపు తయారు చేశారు. దీనికి గాను వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ వారు వారి తరుపున నరేందర్ గౌడ్ సుభాషిని వ్యక్తులు విచ్చేసి ఇంతకు ముందు ఉన్నటువంటి 31 అడుగులు బతుకమ్మ రికార్డ్ ను బ్రేక్ చేసి అంతకన్నా పెద్ద ఎత్తు బతుకమ్మను తయారు చేసినందుకు గాను వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ సర్టిఫికెట్ ఇచ్చి పాఠశాల ప్రధానోపాధ్యాయులు బసాని శ్రీదర్ ని సన్మానించారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370